Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలూరు ELURU

| సంపుటి:01 | సంచిక:262 | శనివారం | అక్టోబరు 11, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.01 | Issue No.262 | Saturday | 11,October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\- |


published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## కొరినా మచాడోకు నోబెల్ శాంతి బహుమతి



స్టాక్‌హోం : 2025 సంవత్సరానికిగాను నోబెల్ శాంతి బహుమతిని వెనెజులాకు చెందిన మారియా కొరినా మచాడోను వరించింది. గత నాలుగు రోజులుగా నోబెల్ కమిటీ వరుసగా విభిన్న రంగాల్లో శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతులను ప్రదానం చేస్తోంది. శాంతి బహుమతిని వెనిజులాకి చెందిన మారియా కొరినా మచాడోకు ప్రకటించినట్లు నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం తెలిపింది. గతేడాది, నోబెల్ శాంతి బహుమతిని జపాన్ సంస్థ నిహాన్ హిడాంక్యో సంస్థకు ప్రదానం చేశారు. హిరోషిమా, నాగసాకిల్లో అణుబాంబు దాడి నుండి బయటపడిన వారంతా ఈ సంస్థ కింద అణు ప్రయోగాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టారు. ఈ ఉద్యమాన్ని హిబాకుషా అని కూడా పిలుస్తారు.

## ఫక్కున నవ్వుతోంది ప్రజానీకం...




ఆనాడే ప్రజాభూమి చెప్పింది... డీసీపీ బోస్ వి..బోలెడు ఉన్నాయని... వసంత్ .మురళీ గౌడ్ బదిలీతో సరిపోయిందా... డీసీపీ బోస్ పాత్రేమి లేదంటారా చీఫ్ సిటీ ప్లానర్ చాలా.. చాలా చక్కని చేసి నట్లేనా... అయినా ఆ డివిజన్

వాటికివే ప్లాన్స్ వస్తుంటాయి గా... పై పై అంతస్తులు పై పైకి లేస్తాయి... చిన్న చిన్న రంధ్రాలు వేస్తారు... ఆ నియోజకవర్గ నిర్మాణాల తీరే సఫరెటుగా... అక్కడి కార్పొరేటర్ లకు ఏపాపం తెలియదంట... కాసుల బేరం అయితే ఓకే... లేదంటే.. కంప్లయింట్స్...! మురళి గౌడెమో మూట ఉందా లేదా మాత్రమే చూసే వాడట..?

డీసీపీ బోస్ కు అక్రమ నిర్మాణాలంటేనే తెలియనట్లు.? ఆ ఏసీబీ అధికారితో లాలూచీ కోసం.. వీరి అవినీతి బైట పడుతుందని అతని అవినీతి కి అండగా ఉంటుంటే... అవినీతి నిరోధక శాఖే అవినీతి చేసుకోవచ్చా... ఎవరైనా అవినీతి చేస్తే ఆర్భాటమేలా... ఇంతకీ అవినీతి పరులే వరిక్కడ...

(రామమోహన్ రెడ్డి)

"లంచం ఇవ్వనిదే రాదని" అనేది ఒక సాధారణ సూక్తి, ఇది లంచం ఇవ్వకుండా ఒక పని జరగదని, నిష్పాక్షికత లేదని సూచిస్తుంది. లంచం అనేది అవినీతిలో ఒక భాగం, దీనిలో డబ్బు లేదా ఇతర విలువైన వస్తువులను అధికారంలో ఉన్న వ్యక్తికి లంచంగా ఇచ్చి, వారి నుండి అక్రమ ప్రయోజనం పొందుతారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ చట్టరీత్యా నేరాలే"ఇక్కడ అదే జరిగిందనే చర్చ విస్తృతంగా నడుస్తోంది.

అందరూ ఉపవాసం ఉంటే చేసిన పిండి వంటకాలు ఎలా మాయమై పోయాయో అన్న చందనా బెజవాడ కార్పోరేషన్ పరిధిలో కొన్ని సంఘటనలు చూస్తుంటే అచ్చర్య పడాలో లేక సిగ్గుతో తల దించుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వెలుస్తున్న అక్రమ కట్టడాల వెనుక ఉన్న లోపభూయిష్టమైన అనుమతుల మంజూరు చూస్తే అధికారుల అవినీతి ఉందో లేదో అట్లే అర్థమవుతుంది. ఎలా ఈ నిర్మాణాలు నిర్మిత మవుతున్నా యోవీటి వెనుక ఏ నీతి ఉందని చెప్పుకొనే అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతయినా ఉంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధి లో వెలుస్తున్న అక్రమ కట్టడాలు

మిగతా 2లో



## వయనాడ్ బాధితుల కోసం నిధులు విడుదల చేయాలి


న్యూఢిల్లీ : వయనాడ్ విపత్తు బాధితుల పునరావాసం కోసం ఒకేసారి మొత్తంగా నిధులను విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు, అభివృద్ధిని బలోపేతం చేసేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమ ఆకాంక్షల సాకారం కోసం కేంద్రం జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీని కోరినట్లు తెలిపారు. కేంద్రంలోని పాలక ప్రభుత్వం, కేరళ మధ్య ఉన్న రాజకీయ విభేదాలను పక్కన పెట్టేందుకు యత్నించామని అన్నారు.

మిగతా 2లో

## ఏపీలో 'టెక్స్ టైల్స్'కు ఉజ్వల భవిష్యత్తు

లోపలి పేజీలో





## పోర్టులు... ఎయిర్ పోర్టులతో సర్వతోముఖాభివృద్ధి

-ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు
-పశు పోషణతో పాడి రైతులకు ఆర్థికాభివృద్ధి

2లో

-విశ్వసముద్ర గ్రూప్ కు చెందిన వివిధ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు





## ఆర్ఎస్ఎస్-బిజెపిలవి ఫ్యూడల్ మనస్తత్వాలు : ఖర్గే

న్యూఢిల్లీ : తాజాగా కుల వేధింపుల వల్ల హర్యానా దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనని తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య పాల్పడ్డారు. ఇటీవలి కాలంలో దళితులపై జరిగిన దాడుల ఘటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ప్రధాని మోడీ హయాంలో దళితులు, ఆదివాసీలపై నేరాలు పెరిగిపోతున్నాయని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. సిజెఐపై చెప్పును విసరబోయిన ఘటన కానీ, రారుబరేలీలో దొంగ అనుకుని దళిత వ్యక్తిని కొట్టి చంపిన ఘటన కానీ, తాజాగా దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ ఆత్మహత్య కానీ పరిశీలిస్తే ఆర్ఎస్ఎస్ బిజెపిల ప్రమాదకరమైన ఫ్యూడల్ మనస్తత్వాన్ని తెలియజేస్తున్నాయి అని శుక్రవారం ఎక్స్ పోస్టులో ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతా 2లో



## మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

2లో

- సమష్టి భాగస్వామ్యంతో ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులేద్దాం
- టెలీ మానస్ ద్వారా అత్యంత నాణ్యమైన మానసిక ఆరోగ్య సేవలు
- దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో సేవలు అందిస్తున్న రాష్ట్రం
- మానసిక సమస్యలను సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందించడం ముఖ్యం
- మానసిక ఆరోగ్య రంగంలో ఇండ్లాస్ సేవలు ప్రశంసనీయం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్



-రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!
-విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం
-గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం

## ముంబయి తరహాలో విశాఖ అభివృద్ధి

2లో

ముంబయి తరహాలో విశాఖపట్నం అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ... గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖ నగరం ఐటీ హబ్‌గా మారు తోందన్నారు. పెట్టుబడులకు ఆమోదంతోపాటు సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేబినెట్ సమావేశంలో ఏ సంస్థకు ఆమోదం తెలుపుతున్నామో సంబంధిత శాఖ మంత్రి సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నప్పుడు వాటి ఫలాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ఈ మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలపై చర్చ అనంతరం వివిధ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు.

-అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు
-పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం
-ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ



## వైద్య రంగాన్ని దెబ్బతీస్తున్నారు

### మాజీ మంత్రి విడుదల రజనీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలోవైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారని వైద్యఆరోగ్య శాఖ మాజీ మంత్రి విడదల రజనీ అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఒకవైపు ఆస్పత్రుల ను ప్రైవేటీకరిస్తున్నారని, మరోవైపు ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని తెలి పారు. దీంతో తాము చికిత్సలు చేయలేమంటూ ప్రభుత్వానికిలేఖ రాశారని తెలిపారు. గతంలోనూ ఇలాగే చెబితే డబ్బులు ఇస్తామంటూనే ఇవ్వలేదని విమర్శిం చారు. దీంతో తాము వైద్యం చేయలేమంటూ చేతులెత్తేశారని తెలిపారు.

రాష్ట్రంలో ఎక్కడికక్కడ విషజ్వరాలు పెరుగుతున్నాయని, తీవ్రమైన వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రజల ప్రాణహానీ జరుగుతోందని అన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదని పేర్కొన్నారు. ఆరో గ్య సమస్యలతో ఎవరైనా మరణిస్తే అవి ప్రభు త్వ మరణాలుగానే పరిగణించాలని అన్నారు.



## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హౌదాపై పిటిషన్లు.. కేంద్రానికి నాలుగు వారాలు గడువు ఇచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హౌదాను పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర హౌదాను పునరుద్ధరించాలని దాఖలైన పిటిషన్లపై స్పందన చెప్పాలని కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. శుక్రవారం సిజెఐ జస్టిస్ బీఆర్ గవారు నేత త్వంలోని ధర్మాసనం పిటిషన్లను విచారించింది.

మిగతా 2లో

ప్రజాభూమి

శనివారం ,అక్టోబరు 11, 2025



# సంపాదకీయం

## రుషికొండ ప్యాలెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారిందా?

గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.409 కోట్లతో



విశాఖలో రుషికొండ ప్యాలెస్ ను నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న ఈ ప్యాలెస్ మెయింటినెన్స్ ప్రభుత్వానికి గుదిబండగా మారిందని అంటున్నారు. ఈ మేరకు ఈ ప్యాలెస్ వినియోగంపై సచివాలయంలో భేటీ అయిన మంత్రివర్గ ఉపసంఘం కీలక విషయాలు వెల్లడించింది. అవును... రుషికొండ ప్యాలెస్ వినియోగంపై మంత్రివర్గ ఉపసంఘం ఈ రోజు సచివాలయంలో భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, డీబీవీ స్వామి, కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.... రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించాలి అనే అంశంపై ఈ మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఈ నేపథ్యంలో.. రుషికొండను ప్రజాప్రయోజనకర వినియోగానికి సిఫార్సులు చేసింది!అయితే ప్రస్తుతం ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్న రుషికొండ ప్యాలెస్ వల్ల ప్రభుత్వానికి నెలకు రూ.25 లక్షల వరకు ఖర్చవుతుంది! ఇందులో భాగంగా... విద్యుత్ ఛార్జీలు, మెయింటెనెన్స్ ఖర్చులు ప్రభుత్వం భరించాల్సి వస్తోందని మంత్రివర్గ ఉప సంఘం చర్చించింది. ఈ సందర్భంగా... ఈ అంశంపై ప్రతిపాదనలు, సలహాలను మంత్రులు పరిశీలించారు. ఈ క్రమంలో... ఆతిథ్యరంగానికి హోటల్ నిర్వహణ వంటి సలహాలపై చర్చించారు. దీనిపై ప్రజాభిప్రాయాలు కోరుతూ ప్రకటన ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసే అంశంపై కసరత్తు చేశారు. ఈ నేపథ్యంలో.. త్వరలో ఈ రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రభుత్వానికి సబ్ కమిటీ నివేదిక సమర్పించనుంది.కాగా... గతంలో పర్యాటక శాఖకు సుమారు రూ.7 కోట్లు ఆదాయం వచ్చే చోట ఇప్పుడు ప్రభుత్వం ఎదురు చెల్లించాల్సి వస్తున్న పరిస్థితి. దీంతో.. ఈ సమస్యను ఎలా అధిగమించాలనే విషయంపై ప్రధానంగా సబ్ కమిటీ చర్చించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఈ భవనాలను ఇప్పటికే స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, సైన్స్ మ్యూజియం, మానసిక చికిత్సాలయంగా మార్చడం వంటి పలు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మరి.. వందల కోట్ల ప్రజాధనం వినియోగించిన ఈ ప్రాజెక్టును ఎలా సద్వినియోగం చేసి, పర్యాటక రంగంలో విశాఖపట్నానికి మరింత ఖ్యాతిని పెంచవచ్చన్నేది ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.



## ఆర్ఎస్ఎస్-బిజెపిలవి ఫ్యూడల్ మనస్తత్వాలు : ఖర్గే

మొదటిపేజీ తరువాయి

కాగా, నరేంద్ర మోడీ పాలనలో 2013 నుంచి 2023 వరకు ఆదివాసీలు, దళితులపై నేరాల శాతం పెరిగింది. దళితులపై 46 శాతం, ఆదివాసీలపై 91 శాతం నేరాలు పెరిగినట్లు ఎన్సిఆర్బి (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) నివేదిక తెలియజేసింది అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాజాగా కులవివక్ష వల్ల ఐపిఎస్ అధికారి, వేధింపులతో రారుబరేలీలో హరిఓం వాల్మీకి, సిజెఐపై చెప్పుతో చేయబోయిన దాడి, గురువారం బిజెపి అధికారంలో ఉన్న రాజస్థాన్ సవాయి మాధోపూర్ జిల్లాలో వృద్ధ దళిత మహిళ కమలాదేవి రారుగర్ తన కాళ్లకు ఉన్న వెండి చీలమండల్ని తీసుకోవడానికి ఆమెను దారుణంగా కొట్టినది గానీ ఇటీవల జరిగిన ఈ వరుస సంఘటనలన్నీ పరిశీలిస్తే కేవలం వేర్వేరు సంఘటనలు కాదు.. అవి ఆర్ఎస్ఎస్- బిజెపి ఫ్యూడల్ మనస్తత్వం యొక్క ప్రమాదాన్ని తెలియజేస్తున్నాయి. ఈ సంఘటనలు భారత రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం అనే ప్రాథమిక సూత్రాలపై దాడిని ప్రతిబింబిస్తాయి. దళితులు, వెనుకబడిన తరగతులు, ఆదివాసీలు, అణగారిన వర్గాలను బెదిరించడం, అణచివేయడం వంటి రాజకీయాలు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. రాజ్యాంగం ద్వారానే భారతదేశం పరిపాలించబడుతుంది. తీవ్రవాద భావాజాలం యొక్క ఆదేశాల ద్వారా కాదు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, బలహీన వర్గాలు ఆర్ఎస్ఎస్ బిజెపిల భావజాలంతో దాడులకు గురవుతున్నారు. వారెంతో నలిగిపోతున్నారు. మీరు (బిజెపి నేతలు) మీ సొంత కళ్లజోడు పెట్టుకుని.. అసలు సమస్యల్ని చూడలేకపోతున్నారు అని ఖర్గే ఎక్స్ పోస్టులో ఆర్ఎస్ఎస్ బిజెపిలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## జమ్మూ కశ్మీర్కు రాష్ట్ర హౌదాపై పిటిషన్లు..

మొదటిపేజీ తరువాయి

విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక కార్యకర్త అహ్మద్ మాలిక్తో పాటు పలువురు జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. 2023 డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హౌదాను పునరుద్ధరించాలని పిటిషనర్లు కోరారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## ఫక్కున నవ్వుతోంది ప్రజానీకం...

మొదటిపేజీ తరువాయి

వెనుక ఉన్న అంతర్యమేమిటో అక్కడ ప్రాతినిధ్యం వహించే ఇంచార్జ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్స్ కు, టిఫిఓ,ఏసీపీ డీసీపీ డీసీపీ బోస్ ఆపై ఉన్న సిటీ ప్లానర్ సమాధానం చెప్పక తప్పని పరిస్థితి.ఒక చిన్న వ్యాపారి ప్లాట్ నెంబర్ 30లో నిర్మిస్తున్న షేడ్ కు ముందు అండగా ఉండి ఆ తరువాత వెలుగు చూసిన ఆవినీతి పై ఆఘమేగాల మీద తమ సచ్చీలత మిరూపించుకునేందుకు షేడ్ రేకులు తొలగించి ఆ నిర్మాణదారుని నిలువునా ముంచి ఆ యజమాని గుండెల్లో బాధ రేపిన పైన చెప్పిన సోకాల్డ్ పెద్ద మనుషులంతా అదే డివిజన్ పోలేరమ్మ గుడి దగ్గర నిర్మితమైన డోర్ నెంబర్ 76-11-8 ప్రక్కన ఉండే బిల్డింగ్ ను ఎందుకు వదిలేసారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అదే నియోజకవర్గ పరిధిలో . అనేక బిల్డింగ్ లను ఎందుకు పట్టించు కోవడం లేదని ఇక్కడే ప్రధాన సమస్య. ఇన్ని నిర్మాణాలు యథేచ్ఛగా నిర్మిత మవుతుంటే ఈ నీతి గల పెద్ద మనుషులు ఎంతో నిజాయితీగా ఉన్నామని ఉత్తుత్తి పలుకు లు పలుకుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు ఎందుకు రాకూడదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అయితే ఇక్కడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోబ్ చేపట్టే నిర్మాణ దారుడు అవినీతి నిరోధక శాఖ లో పని చేస్తున్నట్లు అందుకే ఆ అక్రమ నిర్మాణం జోలికి వెళ్తే ఈ సో కాల్డ్ మనుషుల ఆవినీతికి అడ్డుపడే అవకాశం ఉందన్న భావనతో ఇచ్చిన కాడికి పుచ్చుకుని సర్దుబాటు చేసుకొని సైలెంట్ గా ఏమి తెలియనట్లు ఎవరికి వారు ఉన్నట్లు తెలుస్తోంది ఇప్పటికే ఏసీబీ అధికారుల దాడి నుంచి బైట పడి ఆఫీస్ పని వేళల్లో కాకుండా ఆరుగంటల పైబడి ఆఫీస్ కు వచ్చి అమ్యామ్యా చేస్తూ ఉన్నట్లు ఇప్పటికే డీసీపీ బోస్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ అక్రమ నిర్మాణాలను చూస్తుంటే అవన్నీ నిజమేనా అని అనాలా లేదా అన్నది అర్థం కావడం లేదు. అందుకే కాబోలు టిఫిఓ మురళీ గౌడ్,ఇంచార్జ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వసంత్ ల బదిలీ చేసి మమా అనిపించి ఇక మిగిలిన వారు చాలా నిక్కచ్చిగా పనిచేస్తుట్లు అటు ఉన్నతాధికారులను ఇటు కూటమి ఎమ్మెల్యేను ఆ నియోజకవర్గ ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే బహిరంగ చర్చకు దారితీస్తుంది ఇప్పటికయిన ఉన్నతాధికారులు ఈ నియోజకవర్గ పరిధిలో జరుగు తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతారో లేదో చూడాలి.

## పోర్టులు... ఎయిర్ పోర్టులతో సర్వతోముఖాభివృద్ధి

ప్రజాభూమిప్రతినిధి,నెల్లూరు:

పోర్టులు, ఎయిర్ పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం సీఎం ప్రారంభిం చారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడు తూ..”నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజె క్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం.” అని ముఖ్యమంత్రి చెప్పారు.ఆర్థికాభివృద్ధికి తోడ్ప డాలి... పర్యావరణం బాగుండాలి “ఏ ప్రాజెక్టు లు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతో పాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతోంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. పవర్ ఆఫ్ బుల్ అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం.” అని ముఖ్యమంత్రి వివరించారు.భవిష్యత్తులో భారీ పెట్టుబడులు“విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు.2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది” అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హజరయ్యారు.

## వయనాడ్ బాధితుల కోసం నిధులు విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రయత్నాన్ని సానుకూల, ఆరోగ్యకరమైన, ఆశాజనకమైన మరియు నిశ్చయాత్మక చర్యగా అభివర్ణించారు. జాతీయ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నిరంతరం నిర్మాణాత్మక ప్రమేయం కలిగి ఉంటాయని అన్నారు. ఎత్తుపల్లాలు ఉండవచ్చని కానీ ఇరు ప్రభుత్వాల మధ్య సంబంధాలు బహిరంగంగా మరియు బలంగా ఉంటాయని అన్నారు. ఒకపార్టీని మరో పార్టీ దూరంగా ఉంచే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. కేరళ ప్రభుత్వం కేంద్రంతో తమ అవసరాలను వెల్లడిస్తూనే ఉంటుందని, రాష్ట్రం ఎప్పుడూ ఆశను కోల్పోదని అన్నారు.వయనాడ్ విపత్తు బాధితుల పునరావాసం కోసం ఒకేసారి మొత్తంగా ఎన్డిఆర్ఎఫ్ నుండి రూ.2,221.03 కోట్లు కేటాయించాలన్న కేరళ డిమాండ్ను పునరుద్ఘాటించారు. గ్రాంట్ను తిరిగి చెల్లించదగిన రుణంగా కాకుండా ఒకేసారి అందించే సాయంగా పరిగణించాలని మోడీని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర రుణపరిమితిని తగ్గించాలనే కేంద్రం నిర్ణయం మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధుల సమీకరణ అవకాశాన్ని గణనీయంగా తగ్గించిందని అన్నారు. కేరళ రుణ పరిమితిని రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జిఎస్డిపి)లో 0.5శాతంగా నిర్ణయించాలని మోడీని కోరినట్లు తెలిపారు. కోజికోడ్లోని కినలూర్లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలనే కేరళ డిమాండ్ను పినరయి విజయన్ పునరుద్ఘాటించారు.

## ముంబయి తరహాలో విశాఖ అభివృద్ధి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థా నంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతి పా దనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణ యం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యో గాల కల్ప నకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తు న్నారు.

విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరా న్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్గా మార్చ డమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

అమరావతి నిర్మాణ పనులకు వేగం

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమ తులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ ద్వారా కేటాయించాలని నిర్ణయిం చారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబం ధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించా రు.ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభిం చేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్య తను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

## మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రివర్యులు.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్లు మేర నష్టం వాటిల్లుతోందన్నారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యల బారినపడుతున్నారని.. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యాంటీనటల్ యాంగ్జైటీ డిజార్డర్కు 14-24 శాతం మంది గురవుతున్నట్లు తెలిపారు. మానసిక రుగ్మతలు, ఒత్తిళ్ల వల్ల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయన్నారు. సమాజానికి వెలకట్టలేని వైద్యసేవలందిస్తున్న మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్తుల కొరత వుందని, ఆ కొరత తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని.. ఇండ్లాస్ హాస్పిటల్లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమై నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

టెలీ మానస్తో మానసిక ఆరోగ్య సేవలు:

ఏ రాష్ట్రంలో లేని విధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతి జిల్లాలోనూ మెంటల్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. దేశ వ్యాప్తంగా 27 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఇస్తే మన రాష్ట్రానికి ఒక కేంద్రం వచ్చిందని, విశాఖపట్నంలోని ప్రభుత్వ మానసిక వైద్యశాల సెంటర్ ఆఫ్ ఎక్స్లెన్స్గా అప్గ్రేడ్ అయిందన్నారు. మానసిక ఆరోగ్య రంగంలో నిపుణుల కొరత తీర్చేందుకు కోర్సులు, ప్రవేశాలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సకాలంలో మానసిక రుగ్మతలను గుర్తించి.. సరైన చికిత్స అందించడం ముఖ్యమని, ఈ దిశగా సమష్టి కృషి, భాగస్వామ్యం అవసరమని, మానసిక వైద్య రంగంలో డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని, ఆయన అనుభవాన్ని, సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్యాంధ్ర కీలకమని, ప్రజలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడే యోగాపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం యోగాంధ్ర మాసో త్సవాలు నిర్వహించిందని తెలిపారు.*సదస్సుకు అధ్యక్షత వహించిన డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఇండ్లాస్ డైరెక్టర్ డా. విశాల్.. ప్రజల్లో మానసిక సమస్యలు పెరుగుతుం డటానికి కారణాలు, వాటిని ఎదుర్కొంటూ ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తాము ఈ రంగంలో ప్రామాణిక వైద్య సేవలు అందించే దిశగా ముందడుగు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రా ర్ డా. వి.రాధికారెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరిరావు, లండన్కు చెందిన ప్రముఖ ఈఎన్టీ సర్జన్ డా. కృష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు డా. ఇండ్ల స్వప్న, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, ఐఎంఏ - విజయవాడ అధ్యక్షులు డా. హనుమయ్య, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎడిటర్ అండ్ పబ్లిషర్ డాక్టర్ వెంకట వేణు కాకుమాను కు ప్రింట్ మీడియా జర్నలిజం నుండి నేషనల్ ఎచీవర్స్ అవార్డ్2025కు ఎంపిక




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి/విశాఖపట్నం : బెంగళూరులో అక్టోబర్ 13 వ తారీకున గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ వారు నిర్వహించే నేషనల్ ఎచీవర్స్ అవార్డ్స్ 25 కు ప్రముఖ ఎడిటర్ అండ్ పబ్లిషర్, ఆర్టిఏ యాక్టివిస్ట్, మరియు విభిన్న సామాజిక సేవా సంస్థల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకట వేణు కాకుమానుకు ప్రింట్ మీడియా విభాగం నుండి జాతీయస్థాయిలో బెస్ట్ ఎచీవర్ అవార్డు2025ను ప్రింట్ మీడియా జర్నలిజం నుండి ఎంపిక చేశారు. ఈ అవార్డును అక్టోబర్ 13 వ తారీకు బెంగుళూరులో రవీంద్ర కళాక్షేత్ర టౌన్ హాల్ నందు అందుకోనున్నారు. ఈ నేషనల్ ఎచీవర్స్ అవార్డు 20 25 ప్రకటించిన సందర్భంగా డాక్టర్ కాకుమాను వెంకట వేణు మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులకు, మరియు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డును నా సోదరా సహోదరుల పాత్రికేయ మిత్రులకు అంకితం చేస్తూ రాబోయే కాలంలో మీడియా రంగంలో తనపై ఉన్న/ ఉంచిన నమ్మకాన్ని వమ్ముకానివ్వకుండా జర్నలిజం వ్యవస్థలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న వివిధ హోదాలలో ఉన్న జర్నలిస్టుల యొక్క సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు."జాతీయ సాధకుల అవార్డు2025"కు ఎంపిక చేసిన గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ బెంగళూరు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీలో 'టెక్స్ టైల్స్'కు ఉజ్వల భవిష్యత్తు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. టెక్స్ టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహమందిస్తోందన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు మంత్రి సవితను శుక్రవారం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులు కలిశారు. హిందూపురంలోని ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు డాక్టర్ చక్రవర్తి, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను తక్షణమే అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురావడంతో ఆ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఏర్పాడిందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున టెక్స్ టైల్స్ పార్క్ లో నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం అమెల్ సి ఆల్ట్ కన్సార్టియం ప్రతినిధులను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు.

## కొవ్వలి హై స్కూల్లో ఎస్ జి ఎఫ్ బాస్కెట్ బాల్ జిల్లా ఎంపికలు



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి: ఎస్ జి ఎఫ్ బాస్కెట్ బాల్ జిల్లా ఎంపికలు స్థానిక జడ్పీహెచ్ఎస్ కొవ్వలి హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ పోటీలకు 14 బాలురు మరియు 17 బాలురు మరియు 14 గర్ల్స్ టీములు సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, ఎంపికలకు హెచ్ ఎం ఎస్. ఎల్. ఎన్. వి. జి. శర్మ, ఎస్ ఎం సి చైర్మన్ బి.గణేష్ కుమార్, కె.రామకృష్ణ , పాల్గొన్నారు పాఠశాల పిడి లు గవ్వ శ్రీనివాసరావు ,జి. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు, వివిధ పాఠశాల నుంచి వచ్చిన పీడీలు హాజరయ్యారు. సీనియర్ బాస్కెట్బాల్ క్రీడాకారులు కస్తూరిబా మునిసిపల్ గర్ల్స్ హై స్కూల్ పిడి కె. మురళీకృష్ణ కి మరియు సెంట్ తెరిసా గర్ల్స్ హై స్కూల్ పిడి శ్రీమతి వై. మురళి కృష్ణమ్మ కి సన్మానం చేశారు.

## పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి

పోలవరం ప్రాజెక్టును శుక్రవారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సందర్శించి, జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టు పనుల అమలుపై సంబంధిత అధికారుల నుండి వివరణాత్మక సమాచారం సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మీయ స్వప్నం. ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనది. ప్రాజెక్టు పనులు వేగంగా మరియు నాణ్యతతో సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తోంది. ప్రజలకు త్వరలోనే ప్రాజెక్టు లాభాలు అందేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు.ప్రాజెక్టు పనుల నాణ్యత, వేగం, సాంకేతిక అంశాలపై ఎమ్మెల్యే సూచనలు చేశారు. అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్శన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడమనగు రవికుమార్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఆయుష్ శాఖ కు కేంద్రం రూ. 166 కోట్లు విడుదల

### దర్మవరం, కాకినాడలలో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు

### ఆయుష్ డిపార్ట్మెంట్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీట

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన ఆయుష్ శాఖ ను పటిష్ట పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు..శుక్రవారం స్థానిక డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయుష్ శాఖకు చెందిన పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్స్ స్టైఫండ్స్ పెంచినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఆత్మీయ సత్కారం చేశారు.. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశానికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయుష్ శాఖను ఆదర్శంగా ఉంచేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం స్టైఫండ్ ను పెంచిందన్నారు. 2025-26 సంవత్సరానికి రాష్ట్ర ఆయుష్ శాఖ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం రూ. 166 కోట్లు మంజూరు చేసిందన్నారు.. దర్మవరం, కాకినాడలో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు మంజూరు చేశామన్నారు..

గత ప్రభుత్వం ఆయుష్ శాఖను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కేంద్రానికి పంపించాల్సిన నివేదికలను పంపక పోవడం వల్ల మూడు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఆయుష్ శాఖకు కేటాయింపు జరగలేదన్నారు. ఎంతో ప్రాచీనమైన మన భారతీయ ఆయుష్, యునాని తదితర వైద్య విధానాలను సంరక్షించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. భావితరాలకు దీని విశిష్టతను తెలియపరిచే విధంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.. ఆయుష్ ప్రాధాన్యతను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుర్తించి దీనికి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్ లో భాగమైన యోగా, ప్రాణా యామం వంటి వాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించారన్నారు..

రాష్ట్రంలో కొత్తగా ఆయుష్ శాఖకు చెందిన ఐదు ఆస్పత్రులను, మూడు కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.. ఆయుష్ వ్యవస్థని మరింత పటిష్టపరిచే విధంగా బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొత్తం కలిపి 500 పోస్టుల నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. విజయవాడ ఆయుర్వేద కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆయుర్వేద కళాశాలలు విశాఖపట్నం, కాకినాడ లలో మంజూరు చేయడం జరిగిందన్నారు.. ఆయుష్ శాఖ డైరెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీ విద్యార్థుల స్టైఫండ్ ను పెంచి రికార్డు సృష్టించారన్నారు. గతంతో పోల్చుకుంటే ఆయుష్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. వైద్య విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాకాన్ని అందిపుచ్చుకుని మందడుగు వేయాలన్నారు.

కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ పి. సాయి సుధాకర్, డాక్టర్ నోరి రామ శాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ కె. నిర్మలా జ్యోతి బాయ్, ఆయుర్వేద కళాశాల కు చెందిన పీజీ, హౌస్ సర్జన్స్ పాల్గొన్నారు..

## పొరపాట్లకు తావు లేకుండా ధాన్యం సేకరణ

### గోనే సంచులు, రవాణా వాహనాలు, హమాలీలు కొరత ఉండకూడదు..

### ధాన్యం సేకరణపై అవగాహన శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జిల్లాలో ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో బందరు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు (విఏఏ), సాంకేతిక సహాయకులకు (టిఏ) ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ధాన్యం సేకరణపై అవగాహన శిక్షణ సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుకు పూర్తి మద్దతు ధర అందించడంలో అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా పని చేయాలన్నారు. గత సంవత్సర ధాన్యం సేకరణలోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీల కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక కలిగి ఉండాలన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించి తమ పంటకు పూర్తి మద్దతు ధర పొందే విధంగా ఆయా అంశాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉదయం వేళల్లో మంచు ఆరక మునుపు, అదేవిధంగా రాత్రి వేళల్లో వరి కోత యంత్రాలతో కోత కోయకుండా చూడడం ద్వారా తేమ శాతాన్ని తగ్గించవచ్చని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఆర్ ఎస్ కె ల నుంచి మిల్లులకు చేరే ధాన్యంలో తేమ శాతంలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని చెబుతూ, రెండు చోట్ల ఒకే కంపెనీకి చెందిన తేమశాతం కొలిచే యంత్రాలు ఉండాలని సూచించారు. తేమ శాతాన్ని నిర్ధారించడంలో సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ధాన్యం సేకరణ సమయంలో రైతులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. వారికున్న సమస్యలను ఓపిగ్గా ఆలకించి పరిష్కరించాలని, వారికి పూర్తి మద్దతు ధర అందించడంలో సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, సహకార శాఖ జిల్లా అధికారి కే చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాల్ ఇన్ మాల్తో గ్రామీణ హస్తకళాకారులకు చేయూత

- స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం
- నగర ప్రజలు హస్తకళాకారులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలి
- నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎం బెహ్రా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలనే లక్ష్యంతో ప్రైవేటు షాపింగ్ మాల్స్లోనూ స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) ఎంఎం బెహ్రా అన్నారు.

నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పీవీపీ మాల్లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను శుక్రవారం నాబార్డ్ నాబార్డ్ డీజీఎం ఎంఎం బెహ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు కళాత్మక సంపదను భావితరాలకు అందజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చేనేత వస్త్రాలు, జ్యూట్ బ్యాగులు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ముత్యాల దండలు వంటి ప్రదర్శన, అమ్మకాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకోవడంతో మంచి సత్ఫలితాలనిచ్చాయన్నారు. ప్రస్తుతం ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన జనవరి 9 వరకు ఉంటుందని.. మన రాష్ట్రంతో పాటు ఒడిశా, ఛత్తీస్గఢ్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి కూడా కళాకారులు తమ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతారన్నారు. పీవీపీ మాల్లో ఏర్పాటుచేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను తిలకించి స్వయం సహాయక బృందాల మహిళల ఆర్థిక పురోగతికి చేస్తున్న ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఎం బెహ్రా కోరారు.నేస్తం సంస్థ సీఈవో వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో విశాఖపట్నం, విజయవాడ పట్టణాలలో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, ఒక్కో ప్రదర్శన 90 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. హస్తకళాకారులు, చేతివృత్తిదారులకు 15 రోజులపాటు ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలకు గ్రామీణ హస్తకళారూపాలను తయారీ ధరలకే అందించాలనే లక్ష్యంతో పాటు కళాకారులకు మరింత ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ కల్లేష్, నేస్తం స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గ్రామీణ హస్తకళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

### నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే

### నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ శు క్రవారం నుండి నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-2 కార్యాలయం కలరా హాస్పిటల్, నందు సర్కిల్-2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 17 మంది పైన కేసులపై విచారణ జరిపి వారికి 7980/- రూపాయలు జరిమానా విధించారు.మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ 2 ప్రభుదాస్, ఏ ఎం ఓ హెచ్ 2 డాక్టర్ బాబు శ్రీనివాస్, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్ , శివరామ ప్రసాద్, సర్కిల్ -2 సంబంధించిన సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## 12న రాజయ్యపేటకు రామచంద్రయాదవ్

- రామచంద్రయాదవ్ పర్యటనకు హైకోర్టు అనుమతి
- మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులతో సమావేశం కానున్న రామచంద్రయాదవ్
- మాట ఇచ్చిన వారం రోజుల్లోనే హైకోర్టు అనుమతితో రాజయ్యపేటకు రామచంద్రయాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ పర్యటనకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం రామచంద్రయాదవ్ ఈనెల 12న రాజయ్యపేటలో పర్యటించబోతున్నారు. ఈనెల 5న రాజయ్యపేట పర్యటనకు వెళుతున్న రామచంద్రయాదవ్ ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన రాజమండ్రిలో బస చేసిన హొటల్ వద్దకు పోలీసులు చేరుకొని నానా హంగామా చేశారు. హొటల్ గదిలో నుంచి బయటికి రానీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని గౌరవించి రాజయ్యపేట పర్యటనను వాయిదా వేసుకున్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టు అనుమతితో రాజయ్యపేటకు వస్తానని అదే రోజు ప్రకటించారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లో హైకోర్టు అనుమతితో రాజయ్యపేటలో పర్యటించబోతున్నారు. రామచంద్రయాదవ్ రాక కోసం మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. 12న ఆయన రాజయ్య పేటకు చేరుకొని బాధితులతో సమావేశమవుతారు. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన పాల్గొంటారు. రామచంద్రయాదవ్ పర్యటనకు బిసివై పార్టీ శ్రేణులు ఏర్పాట్లను షురూ చేశారు.

## తిరుపతి లో ధన్వంతరి జయంతి

### సంజీవని స్వరం పేరిట ధన్వంతరి జయంతి వేడుకలు

### ధన్వంతరి వారసులు.. నాయీ బ్రాహ్మణులు...పివిఎన్ మాధవ్

### నాయీ బ్రాహ్మణుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ వెల్లడి

### నాయీ బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం బిజెపి ధ్యేయం




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నాయీ బ్రాహ్మణుల గౌరవం, గుర్తింపు తీసుకు ని రావడమే బిజెపి ధ్యేయం గా ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ స్పష్టం చేశారు.బిజెపి రాష్ట్ర కార్యాలయం లో నాయీ బ్రాహ్మణుల సంఘాల తో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో మాధవ్ నాయీ బ్రాహ్మణుల కు హామీల వర్షం కురిపించారు.ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగొల గోపి శ్రీ నివాస్ అధ్యక్షత వహించారు.సమావేశంలో 26జిల్లాలకు చెందిన నాయీ బ్రాహ్మణుల జేఏసీ నేతలు అనేక సమస్యల్ని ప్రస్తావించారు యుగం ప్రారంభం లోనే నాయీ బ్రాహ్మణుల తమ వృత్తులను సేవగా భావించి పని చేసారని. భారతీయ ధర్మం లో నాయీ బ్రాహ్మణులు వృత్తి కీలకం.దేవాలయాల్లో తమ వృత్తి పోస్ట్ లు భర్తీ చేయాలని కోరారు.అయితే నేడు నాయీ బ్రాహ్మణులు వివక్షకు గురవుతున్న పట్టించుకోవడం లేదు.అదే విధంగా కార్పోరేటీకరణ కారణంగా వృత్తులను కోల్పోతున్నామని సంఘాలు పేర్కొన్నాయి.తమకు సంఘం లో రక్షణ కోల్పోతున్నామ న్నారు.నాదస్వరం ఉద్యోగాల ను అవుట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేయడం వల్ల చాలీచాలని జీతం తో గడపాల్సి వస్తుంది.నాయీ బ్రాహ్మణులు ప్రధానంగా క్షౌర శాలలు, నాదస్వరం, డోలు వాయిద్యం, సంప్రదాయ వైద్య వృత్తిలో ఉన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయీ బ్రాహ్మణుల కు మంచి స్థానం ఇచ్చారని బీహార్ ముఖ్యమంత్రి గా పని చేసిన కర్పూరీ ఠాకూర్ గార్కి భారత రత్న ఇచ్చారని నాయీ బ్రాహ్మణులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ దేవాలయాలు లో నాదస్వరం డోలు పోస్ట్ లు భర్తీ కి కూటమి ప్రభుత్వం గా ప్రయత్నం చేస్తామన్నారు.నాయీ బ్రాహ్మణుల కు రాజ్యాధికారం తో పాటు గౌరవం తీసుకుని వస్తామన్నారు.నాయీ బ్రాహ్మణుల వల్లనే భారతీయ సాంప్రదాయ భవిష్యత్తు తరాలకు అందించటానికి వీలు కలుగుతుంది అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అణగారిన వర్గాల కు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారుఈ కార్యక్రమంలో బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, నాయీ బ్రాహ్మణుల కార్పోరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, బిజెపి చీఫ్ స్పోక్స్ పర్సన్ వల్లూరు జయప్రకాష్,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం,బిఎస్ఆర్ పట్నాయక్, మురళీ నాయుడు, రామకృష్ణ,నంద బాబ్జీ, తాటి కొండ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం , 11 అక్టోబర్, 2025


## రమ్యకు ఘన స్వాగతం పలికిన ఉంద్రాజవరం గ్రామస్తులు

### దేశ సరిహద్దు భద్రతా దళం సభ్యురాలుగా కంటుబోతు రమ్య ఎంపిక




దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

ఎంతో కఠోర దీక్షతో, దేశం మీద తనకున్న భక్తితో శిక్షణ పూర్తి చేసి దేశ సరిహద్దు భద్రతా దళం సభ్యురాలుగా ఎంపికైన కంటుబోతు రమ్యకు ఉంద్రాజవరం గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. దెందులూరు మండలం ఉంద్రాజవరం గ్రామానికి చెందిన కంటుబోతు నాగు ,పద్మల కుమార్తె కంటుబోతు రమ్య డిగ్రీలోని బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసింది. దేశం మీద ఉన్న భక్తితో బోర్డర్లో చేరి ఎప్పటికైనా సెక్యూరిటీ ఫోర్సులో చేరాలని తన కలను నిరంతర సాధన చేస్తూ 2022వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకుంది. రన్నింగ్ తో పాటు వ్రాత పరీక్షల్లోనూ పలు పరీక్షలు రాసి పరీక్షల్లో విజయం సాధించింది. 2023వ సంవత్సరంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు ఎంపికై 2024వ సంవత్సరం నుండి 2025 వరకు సంవత్సరం పాటు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో శిక్షణ పూర్తి చేసుకున్న రమ్య తన సొంత గ్రామమైన పోతునూరు శివారు ఉంద్రాజవరం గ్రామానికి శుక్రవారం రావడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులు ఆమెను చూసి ఆత్మీయంగా పలకరించి ఆనంద భాష్పాలు విడిచారు. గ్రామస్తులు రమ్య ధైర్య సాహసాలను కొనియాడారు. స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాములకు బిక్ష ఏర్పాటు పూర్వజన్మ సుకృతం



ప్రజాభూమి, కామవరపుకోట

మాలధారణ చేసిన స్వాములకు బిక్షలను ఏర్పాటు చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని 1994-95,10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు అన్నారు. శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో కామవరపుకోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో తొమ్మిదేళ్ల నుండి మాల ధారణ చేసిన స్వాములకు భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న సంగతి విదితమే. దీనిలో భాగంగా 8వ రోజు 1994-95, 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు తెలిపారు. 30 ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు కలసి, తాము జరుపుతున్న బిక్షలకు సహకారం అందించడం మరువలేనిది అన్నారు. భిక్షా కార్యక్రమం తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. పూర్వ విద్యార్థులందరూ 94-95 బ్యాచ్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఈ సందర్భంగా 94-95 విద్యార్థులు స్వాముల వద్దన కార్యక్రమంలో పాల్గొని దీవెనలందుకున్నారు. ఈ కార్యక్రమంలో కడిపి పాపారావు, వాకచర్ల ప్రసాద్, బుచ్చిబాబు, నల్లమో%ం%యణ, మోహన్ రావు, పాలా రామ్మోహనరావు, సురేష్ కుమార్, మల్లిబాబు, కనకదుర్గ, ముళ్ళపూడి నిర్మల,గుడిమెట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలి.

### పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వరరావు.




ప్రజాభూమి పెదపాడు ప్రతినిధి

విద్యార్థులు చదువుతో పాటుగా ఆటపాటల్లోనూ ప్రాధాన్యత కనపరచాలని పెదపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు పి వెంకటేశ్వరరావు అన్నారు.శుక్రవారం పాఠశాలలో జరిగిన క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 8 , 9 తేదీల్లో మండలంలోని వట్లూరు హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి స్పోర్ట్స్, గేమ్స్ క్రీడలకు ఎంపికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పెదపాడు జడ్పీ హైస్కూల్ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపిక అవడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జరిగే క్రీడా పోటీల్లో విద్యార్థులు మరింత రాణించాలని ఆకాంక్షించారు. పెదపాడు మండల స్థాయి స్పోర్ట్స్ కన్వీనర్ జె మల్లేశ్వరి మాట్లాడుతూ స్పోర్ట్స్ సంబంధించి 100,200, 600 మీటర్ల పరుగు పందెంలో, లాంగ్ జంప్ లో, డిస్క్ త్రో, షాట్ పుట్ తదితర గేములు లోను, కబాడీ ,కోకో ,వాలీబాల్ ఆటల్లో పాఠశాల విద్యార్థులు 30 మంది ప్రతిభ కనబరిచినందుకుగాను మండల స్థాయి నుంచి డివిజనల్ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. క్రీడల్లో ఎంపికైన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ కె విజయ్, ఉపాధ్యాయులు దుర్గ, ఎస్ శ్రీనివాస్, ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలకు గుంతల మయంగా మారిన గొమ్ముగూడెం రోడ్డు

ప్రజా భూమి కుక్కునూరు




కుక్కునూరు మండల పరిధిలోగల పోలవరం ముంపు ప్రాంతమైన గొ మ్ముగూడెం గ్రామ రహదారి గోదావరి వరదల కు అధ్వాన్నంగా తయారై గుంతల మయంగా మారింది పోలవరం పేరుతో పూర్తిగా ఈ రోడ్డుని మర్చిపోయిన అధికారులు కాస్త మా రోడ్డు గుంతలనైన పూడ్చండి మహాప్రభ అంటూ ఆ గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు ఈ మారుమూల ప్రాంతాల్ని పూర్తిగా పట్టించుకోకపోవడంతో వీరి పరిస్థితి అధ్వానంగా తయారయింది పోలవరం పేరుతో పూర్తిగా మర్చిపోయారు ఈ రోడ్డుపై వాహనదారులు వాహనాలు నడపలేక పలు ఇబ్బందులు పడుతున్నారు నిత్యం అవసరాలకు మండల కేంద్రానికి రావాలంటే ఈ గ్రామస్తులందరూ ఈ రోడ్డుపైనే రావలసి ఉంటుంది కనీసం పంచాయతీ వారు సైతం ఈ గుంతలను పూడ్చకపోవడంతో ఈ రోడ్డు అధ్వానంగా తయారయింది ఈ గ్రామం నుండి ఆరోగ్య పరిస్థితి బాగోలేదంటే ఈ రహదారిపై రావాలంటే వారి బాధ వర్ణనాతీతమే వాహనాల సైతం ఈ రోడ్డు వైపు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని వెంటనే గుంతలమయంగా మారిన గొమ్ముగూడెం రోడ్డును వెంటనే గుంతల పూడ్చి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించిన ఏలూరు జిల్లా రవాణా శాఖ

### జిల్లాకు టార్గెట్ 5.10 కోట్లు - 5.80 కోట్లు వసూళ్లు.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



వాహన తనిఖీల విభాగంలో నూరు శాతం లక్ష్యాన్ని ఏలూరు జిల్లా రవాణా శాఖ అధికారులు అధిగమించామని పరవాడ శాఖ అధికారి షేక్ కరీం అన్నారు.ఈ సందర్భంగా అధికారులు నిర్ణయించిన లక్ష్యాలను, చేరుకున్న వివరాలను వెల్లడించారు.వాహన తనిఖీల మీద నెలకు 85 లక్షల రూపాయల చొప్పున ఏప్రియల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు మాసాలకు 5.10 కోట్ల రూపాయలను ఏలూరు జిల్లాకు లక్ష్యముగా నిర్ణయించగా, 5.80 కోట్ల రూపాయలను సాధించినట్లు కమిషనరు షేక్ కరీమ్ తెలిపారు. 8,821 కేసులు నమోదు చేయడం ద్వారా 114 శాతం లక్ష్యాన్ని సాదించగలిగామన్నారు. ఇందులో ఫిట్నెస్ లేనందుకు 1,018 కేసులు నమోదు చేయడం ద్వారా రూ. 24,83,000/పర్మిట్ లేని లేనందుకు 374 కేసులు నమోదు చేయడం ద్వారా రూ. 36,36,300/-, పన్ను చెల్లించనందుకు 2,273 కేసులు నమోదు చేయడం ద్వారా రూ. 18,76,600/-, డ్రైవింగ్ లైసెన్స్ లేనందుకు గాను 1,349 కేసులు నమోదు చేయడం ద్వారా రూ. 33,10,200/-, హెల్మెట్ ధరించనందుకు గాను 1,319 కేసులు నమోదు చేయడం ద్వారా 10,90,000/-, వాహన ఇన్సూరెన్స్ లేనందుకు గాను 1,357 కేసులు నమోదు చేయడం ద్వారా 27,48,000/-అపరాధ రుసుము విధించి, నూటికి నూరు శాతమే కాకుండా అదనంగా 14 శాతం లక్ష్యాన్ని అధిగమించినట్లు కరీమ్ తెలిపారు.

## సూపర్ జీఎస్టీ.సూపర్ సేవింగ్స్లో ఉత్తమ కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయి అవార్డుల కోసం సిఫారసు..

### అధికారులతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలికాన్ఫరెన్స్.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లాలో నిర్వహించిన ఉత్తమ కార్యాక్రమాలను రాష్ట్రస్థాయి అవార్డు కోసం సిఫారసు చేయడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలలో అత్యుత్తమ కార్యక్రమానికి సంబందించిన వివరాలు, ఫొటోలతో సహా వెంటనే పంపాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ , ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమాలపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించి జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు కలిగే లబ్దిని అవగాహనా కార్యక్రమాలు ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖలతో ట్రాక్టర్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై జీఎస్టీ తగ్గింపు పై పెద్దఎత్తున రైతులకు అవగాహన కార్యక్రమాలు, ట్రాక్టర్లతో ర్యాలీ లు, జీఎస్టీ ఫలాలు గురించి ఇంటింటికీ వెళ్లి కరపత్రాల ద్వారా ప్రచారం, పాఠశాల, కళాశాల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, పోటీలు, షాపింగ్ మేళాలు, ఎగ్జిబిషన్ -కం-సేల్, ఎంఎస్ఎంఈ లతో పరిశ్రమలకు లభించే లబ్ధిపై అవగాహన, వైద్య ఆరోగ్య శాఖచే ఆసుపత్రులు, ఫార్మసీ ప్రతినిధులతో కార్యక్రమాలు, వంటి ఎన్నో కార్యక్రమాలను గ్రామ,మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో నిర్వహించడంజరిగిందన్నారు. సంబంధిత శాఖల అధికారులు తాము నిర్వహించిన కార్యక్రమాలలో అత్యుత్తమ కార్యాక్రమాన్ని సంబందించిన వివరాలు ఫోటోలను రాష్ట్రస్థాయి అవార్డుల కోసం నామినేట్ చేయడం జరుగు తుందన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో ఏర్పాటుచేసే ఫోటో ఎగ్జిబిషన్ లో మన జిల్లాలోచేపట్టిన కార్యక్రమాలకు చోటు లభించవచ్చున్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో ఎంపిక ఐన గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, డ్రైనేజి, వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఇంకా రూపొందించాల్సిన గ్రామ అభివృద్ధి ప్రణాళికలను వెంటనే రూపొందించి సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### దెందులూరునియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పిడి విజయరాజు



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

జీఎస్టీ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని దెందులూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ రాజు అన్నారు శుక్రవారం ఏలూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో జిఎస్టి పై అవగాహన సమావేశం ఎలక్ట్రానిక్ గూడ్స్ సేల్స్ కార్యక్రమం జరిగింది. సమావేశంలో దెందులూరు ఎంపీడీవో ఎం భీమరాజు, పెదవేగి పిడిఓ రవికుమార్, పెదపాడు ఎంపీఓ ఇందిరాగాంధీ, ఏలూరు రూరల్ ఎంపీడీవో సత్యనారాయణ, వెలుగు దెందులూరు ఏపిఎం సురేష్ ,ఏలూరు ఏపిఎం వేణుగోపాల్ అధికారులు ఉన్నారు.

## రెజ్లింగ్ పోటీలకు దెందులూరు విద్యార్థి ఎంపిక




దెందులూరుప్రజా భూమి ప్రతినిధి:

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు దెందులూరు విద్యార్థి ఎంపికయ్యాడు. దెందులూరు మండలం దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కర్ణాటక రత్నభూషణం ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరిగిన క్రీడా పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి 35 కేజీల విభాగంలో రెజ్లింగ్ పోటీల్లో రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా దెందులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం వడ్ల పట్ల విజయకుమార్ తో పాటు పలువురు విద్యార్థి భూషణం ను అభినందించారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటమే కూటమి లక్ష్యం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి పెదపాడు (పెదవేగి )ప్రతినిధి



బాధితులకు ఆపదలో ఆపన్న హస్తం వంటి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో పెదవేగి మండలం పెదవేగి గ్రామానికి చెందిన ఏనుగు శ్యామల కి మంజూరు అయిన రూ.1,23,305/- (సీఎంఆర్ఎఫ్) చెక్కును దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుక్రవారం ఉదయం పెదవేగిలోని బాధితురాలు ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా చెక్కును అందుకున్న లబ్ధిదారు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పెదవేగి సొసైటీ చైర్మన్ , క్లస్టర్ ఇంచార్జ్ తాతా సత్యనారాయణ సహా పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

## డొంకలతో నిండిపోయి ప్రమాదకరంగా ఏజెన్సీ ప్రధాన రహదారులు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఏజెన్సీలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు డొంకలుగా తయారవడంతో ఆ రహదారుల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం, దొర మామిడి వెళ్లే ప్రధాన రహదారి మలుపులు వద్ద డొంకలు బాగా పెరిగిపోయి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడని పరిస్థితి ఏర్పడి ప్రమాదకరంగా తయారయ్యాయి. రోడ్డుకి ఇరువైపులా డొంక బాగా పెరిగిపోవడంతో ఇది ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదాలు ఎక్కువయ్యాయని వాహన దారులు మొరపెట్టుకుంటున్నారు. గతంలో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మలుపు రోడ్డు వద్ద డొంకను తొలగించి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడే విధంగా చూడాలని ప్రమాదాలు నివారణ చేయాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాలరాజు



ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి జనసేన నాయకుడు నెట్టెం అనిల్ సోదరి వివాహ రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.అశ్వారావుపేట లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి గడ్డం మనగు రవికుమార్ కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు బుచ్చిరాజు, కూటమి నాయకులు పేరాబత్తుల డేవిడ్ రాజ్, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు ప్రోటీన్ పౌడర్ డబ్బాలు పంపిణీ



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

మండలంలోని నందాపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20 మంది గర్భిణీలకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రోటీన్ పౌడర్ డబ్బాలు పంపిణీ చేశారు.జంగారెడ్డిగూడెం, రోటరీ క్లబ్ అధ్యక్షుడు పెనుమర్తి సురేష్ బాబు నిర్వహణలో రోటరీ సభ్యులు, చరిత హాస్పిటల్ అధినేత డాక్టర్ వందనపు ప్రేమ్ చంద్ ఆర్థిక సహాయంతో 20 మంది గర్భిణీలకు ప్రోటీన్ పౌడర్ డబ్బాలు అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు పెనుమర్తి సురేష్ బాబు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం రోటరీ సీనియర్ సభ్యులు మరియు బుట్టాయగూడెం మండలం ఆరోగ్య శాఖ అధికారి వెలివెల పెద్దిరాజు సమక్షంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా పోలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొండే పాటి రామకృష్ణ, కుబేర చిట్స్ డైరెక్టర్ పలన వెంకట సుబ్బారావు , కొమ్ముకూరి నాగేశ్వర రావు , పిహెచ్ఎన్. శాంతకుమారి, ఎంఎల్ పి హెచ్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు సీతమ్మ, నరసమ్మ, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు బిక్షా కార్యక్రమం



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

టిడిపి యువ నేత బాయి రాంప్రసాద్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు, భక్తులకు భక్తిశ్రద్ధలతో భిక్షా కార్య క్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం స్వామి వారికి బాయి రాంప్రసాద్, ప్రమీల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించారు.

## తాగునీటి నాణ్యత పై శ్రద్ధ వహించాలి



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ప్రతి ఒక్కరు తాగునీటి నాణ్యత పై శ్రద్ధ వహించాలని ఎవిడెన్స్ యాక్షన్ జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ అన్నారు. మండలంలోని రెడ్డి గ ణ ప వ ం ం సచివాలయంలో శుక్రవారం ఈరోజు ఎవిడెన్స్ యాక్షన్ జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ మాట్లాడుతూ తాగునీటి సంరక్షణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ మాట్లాడుతూ క్లోరినేషన్ చేసిన తాగునీటితో వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. తాగునీరు కలుషితం కావడంతో వాంతులు విరోచనాలు వంటి రకరకాల వ్యాధులకు గురవుతారని అన్నారు. సచివాలయం కార్యదర్శి చైతన్య మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది ఐక్యంగా గ్రామాల్లోని ప్రజలకు తాగునీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యశాఖ సలహాని పాటించి వ్యాధుల రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, మాజీ ఎంపిటిసి సభ్యుడు అందుగుల ప్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలకు పోలీస్ వారి సహకారం

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:



విద్యాసంస్థలన్నింటికీ పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని దెందులూరు ఎస్సై రాచమల్లు శివాజీ అన్నారు. శుక్రవారం జోగన్న పాలెం మౌలానాఅబుల్ కలాం ఆజాద్ ఉన్నత పాఠశాలలో ఫౌండర్ కరస్పాండెంట్ వసీ ఉల్లా అధ్యక్షతన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన సమావేశం జరిగింది. సమావేశంలో ఎస్ ఐ శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు అందరి సహాయ సహకారాలతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అందుకుగాను ఇష్టపడి ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. అనంతరం డైరెక్టర్లు మహమ్మద్ ఒసామా కరస్పాండెంట్ వసీవుల్లా ఎస్సైను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం...
### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని తన కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి శుక్రవారం వినతులు స్వీకరించారు. ఈ వినతులపై తక్షణం స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన గదుల వీరబాబు తన తండ్రి అప్పారావు ప్రమాదవశాస్తూ చనిపోయాడని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంలో ఏదో ఒక రోజు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పీలా మహేష్, పెనుమర్తి భాస్కరరావు కార్యక్రమంలో కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## రైతు నెత్తిపై గుదిబండలా మారిన గోదావరి వరదలు..
### అటు అధికారులు కానీ ఇటు ప్రజాప్రతినిధులు గాని రైతు మొర వినరా...

ప్రజాభూమి కూనవరం



మండలంలో గత జూన్ నెల నుండి సెప్టెంబర్ నెల వరకు గోదావరి వరదలు వస్తూనే ఉన్నాయి అలాగే గోదావరి వరదలు తగ్గుముఖం పట్టాయి కదా అని అక్టోబర్ నెలలో వరి పంటలు మిర్చి పంటలు సాగు చేస్తున్న రైతును దేవుడు కరుణించలేదు ఏమో మరల గోదావరి కన్నెర్ర చేసి వంటలని ముప్పుకు గురిచేసింది రైతు కంట నీరు తప్ప ఏమీ లేదు ఇదేమి దేవుడా అనుకునే స్థితికి రైతు వచ్చేసాడు సరే ఏ అధికారైన ఏ ప్రజా ప్రతినిధి అయిన వచ్చి మా పంటని చూసి మా పంట నష్టపరిహారం కానీ లేదా ఇన్ ఫుట్ సబ్సిడీ దొరా గింజలు గాని అందిస్తారని ఎదురు చూసి ఏమీ చేయలేని స్థితిలో మరణమే మంచిది అనుకున్న రైతు గాథ అధికారులు స్పందించి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ ప్రాంతాలలో ఏ పంటలు అయితే ముంపుకు గురి అయ్యాయో తెలుసుకొని ప్రత్యామ్నాయంగా ఏ పంటలు వేయాలో లేదా వాటికి ఏ మందు పిచికారి చేయాలో వాటి నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియచేయాలని మండల రైతులు కోరుకుంటున్నారు..

## పాదగయాక్షేత్రాన్ని సందర్శించిన హరేకృష్ణ టెంపుల్, అక్షయ పాత్ర చైర్మెన్ శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కేశ్వర స్వామి దేవస్థానం పాతగయ క్షేత్రాన్నిదర్శించిన హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్, హైదరాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అక్షయ పాత్ర చైర్మెన్ శ్రీమాన్ సత్య గౌర చంద్ర దాస, పిఠాపురం పాదగయా క్షేత్రాన్ని సందర్శించారు.ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారికి సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని శ్రీ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో పండితులు వింజమూరి సుబ్బన్న, అల్లంరాజు చంద్రమౌళి, ఆలయ సూపరింటెండెంట్ బి. వీరభద్రరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కె. దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం లో భాగంగా శిక్షణ బాలికలకు వ్యాసరచన ఆటల పోటీలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం, మండలాల పరిధిలో కిషోర్ వికాసం, జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ స్కూల్స్ నందు ప్రాజెక్ట్ అధికారిని టి డి ఆర్ పద్మావతి ఆధ్వర్యంలో ఆటలు,మరియు వ్యాసరచనపోటీలు నిర్వహించారు..కిషోర్ బాలికలకు రెండు రోజులు పాటు నిర్వహించిన ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారినిసచివాలయానికి ఇద్దరు చొప్పున ఎంపిక చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, యన్ కన్నబాబు, జి నాగరాజు, టి వెంకటేశ్వరరావు, ఏ శామ్యూల్, సెక్టార్ సూపర్వైజర్ సూర్య కుమారి,ఐసిడిఎస్ టీచర్ యస్ ఎల్ వి నాగమణి, పి అనంత,ఎస్ అమ్మాజీ,పి చంద్రావతి, కె బుజ్జమ్మ, కె జ్యోతి, స్కూల్ టీచర్స్, మహిళా సంరక్షణ కార్యదర్శి పాల్గొన్నారు.



## నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట...
### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
#### సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై ఎగ్జిబిషన్ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలతో సామాన్య ప్రజలకు మేలు కలుగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కమర్షియల్ టాక్స్ కేవీ లక్ష్మీ ప్రసన్న అసిస్టెంట్ కమిషనర్ నిర్వహించిన కార్యక్రమంలో విజయ ఎంటర్ప్రైజెస్, శరవణ మొబైల్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరే ప్రయోజనాలనుఏ వస్తువుపై ఎంత రేటు జీఎస్టీ తగ్గిందో అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాలు వస్తువుల, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయమని నెహ్రూ పేర్కొన్నారు. జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. జీఎస్టీ 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నియోజకవర్గ వ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, వెలుగు సిడిపిఓ పూర్ణిమ, ఎంపీడీవో చంద్రశేఖర్, జగ్గంపేట సెక్రెటరీ శివ, జీఎస్టీ ఆఫీసర్ రాజా, ఏఈఓ టీవీ శివరామరావు, ఏపీవో రమణ కుమార్, విజయ ఎంటర్ప్రైజెస్ శ్రీను, బత్తిన మోహన్ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని బాణాసంచా తయారీ, విక్రయాదారులపై కఠిన చర్యలు..
### -రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, కార్మిక శాఖల అధికారుల బృందంతో బాణాసంచా తయారీ, విక్రయ కేంద్రాల్లో ముమ్మర తనిఖీలు..
### బాణాసంచా తయారీదారుల సమావేశంలో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్..

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ



దీపావళి సందర్భంగా ప్రభుత్వ నిబంధనలను పాటించని బాణాసంచా తయారీ, విక్రయాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ హెచ్చరించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కలిసి అగ్నిమాపక శాఖ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, బాణాసంచా తయారీదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంలో కాకినాడ జిల్లాలో ఎటువంటి ప్రమాద సంఘటనలు, విస్ఫోటనలు జరగకుండా బాణాసంచా తయారీ, విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు నూరు శాతం అమలు చేయాలన్నారు. కాకినాడ జిల్లాలో 29 బాణాసంచా తయారీ కేంద్రాలు, 11 స్టోరేజ్ కేంద్రాలు ఉన్నాయని ఆయన తెలిపారు. బాణాసంచా తయారీదారులు తప్పనిసరిగా అన్ని రకాల భద్రతా చర్యలు పాటించాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం నుంచి రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, కార్మిక శాఖల అధికారుల బృందం బాణాసంచా తయారీ, విక్రయ కేంద్రాలు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తయారీ కేంద్రాల్లో పని చేసే కార్మికులకు తప్పనిసరిగా ప్రమాద భీమా నమోదు చేయించాలన్నారు. బాణాసంచా తయారీలో ఉల్లి బాంబులు తయారీ, అమ్మకం నిషేధించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్ మాట్లాడుతూ రాయవరం మండలం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన విస్ఫోటంలో ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఒక వ్యక్తి ప్రాణాలు దేనితోనూ మనం కొలవలేమని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. బాణాసంచా తయారీ కేంద్రాల వద్ద నూరు శాతం ఫైర్ సేఫ్టీ కచ్చితంగా పాటించాలన్నారు. బాణాసంచా తయారీ కేంద్రంలో పనిచేసే కార్మికులకు ఫైర్ సేఫ్టీ పై తప్పనిసరిగా అవగాహన కల్పించాలన్నారు. బాణాసంచా తయారీ, స్టోరేజ్ పాయింట్లను అధికారుల బృందం క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతి ఇవ్వాలన్నారు. ఈ నెల 20న జరుపుకునే దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో ఎటువంటి సంఘటనలకు చోటు చేసుకోకుండా వివిధ శాఖల అధికారులు అప్రమత్త వ్యవహరించాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్.రాజేష్, సహాయక జిల్లా అగ్నిమాపక అధికారి వి. సుబ్బారావు, డీఎస్పీ సత్యనారాయణ, అన్ని మండలాల తహశీల్దార్లు, బాణాసంచా తయారీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదునూరి తండ్రిని పలకరించిన పిల్లి

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



ధర్మవరం మురళిరాజు నివాసంలో మురళిరాజు తండ్రి రామరాజు ని పలకరించిన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ,పిల్లి సూర్యప్రకాష్ ముదునూరి మురళీకృష్ణ రాజు తండ్రి రామరాజు ని పలకరించి ఆరోగ్యం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకుని తొందరగా కోలుకోవాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారుఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు రామచంద్రపురం నియోజవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్,ముదునూరి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి ఎం. చిన్నారావు
### కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం ఘన నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం మానవతా దృక్పథంతో సేవ చేయడమే లక్ష్యంగా ఎంసిఆర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని రవాణా శాఖ విశ్రాంత ఉద్యోగి మిద్దెం చిన్నారావు మీడియాకు తెలిపారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం నిర్మించిన షెల్టర్ వద్ద ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించి చిన్నారావు సతీమణి మిద్దెం లక్ష్మి,కుమార్తె వీర వెంకటలక్ష్మి,అల్లుడు విద్యా సాగర్,కుటుంబ సభ్యులు పద్మ,అభి,కుట్టి,అప్పికొండ వీరబాబు తదితరులు వృద్ధులకు,వికలాంగులకు,బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారావు మీడియాతో మాట్లాడుతూ వృత్తి రీత్యా కాకినాడలో స్థిరపడిన తాను పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామానికి ఏదొక సేవ చేయాలనే తపనతో ప్రత్తిపాడుకి మకాం మార్చి నిరాశ్రయులకి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.తన కుమారుడు వీర వెంకటరమణ జ్ఞాపకార్థం ముమ్మందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని చిన్నారావు మీడియాకి తెలిపారు.

## దేవి సెంటర్ లలిత భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదానం.
### లలిత భువనేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట.



జగ్గంపేట దేవి సెంటర్లోని లలిత భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రుల సందర్భంగాభారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆలయ కమిటీ చైర్మన్ నాళం సూరిబాబు, తాంద్రోతు వెంకట రమణ,ఇమ్మెళ్ల రాంబాబు, వైబోగుల కొండబాబు యాదవ్,విజయ ఎంటర్ప్రైజెస్ శ్రీను, ఇమ్మెళ్ల ల్ల రాజు పాల్గొన్నారు.

## నీటి కుళాయి తో రహదారి బురదమయం...
### పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం శూన్యం..



కూనవరం ప్రజా భూమి

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో బిసి బాలికల వసతి గృహానికి వెళ్లే రహదారిలో ఒక ఇంటి కొళాయి నీళ్లు వృధాగా పోతూ రహదారి మొత్తం బురదమయంగా మారింది దీనిపై అనేకమార్లు పంచాయితీ అధికారులకు పంచాయతీ సిబ్బందికి తెలియచేసిన ఫలితం శూన్యం అలాగే ఆ రహదారి వెంట అనేక సమస్యలు ఉన్నాయి ఆ వీధి వెంట చిన్న పిల్లలు హాస్టల్ కి వెళుతూ ఉంటారు వర్షం వస్తే ఆ వీధి మొత్తం బురదమయం ఆ వీధి కి గ్రావెల్ వెయ్యాలని పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టినట్టు వదిలేశారు ఆ బురదలోనే పిల్లలు హాస్టల్ కి వెళుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి ఆ విదిని కి గ్రావెల్ (మట్టిని) పోసి గుంతల పూడ్చాలని అలాగే వృధాగా పోతున్న నీటి కొళాయిని సరిచేయాలని ఆ వీధి ప్రజలు కోరుకుంటున్నారు

హాసన్ బాధ సర్పంచ్ ఆద్వర్యంలో గాలికుంటి వ్యాది టీకాలు.

## కిడ్నీ బాధితునికి వైసిపి నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం



అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి,

అమలాపురం రూరల్ మండలం బండారులంక శ్రీరామ్ నగర్ కు చెందిన చేట్ల నాగేశ్వరరావు కుమారుడు రామ్మోహన్ రావు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు రామ్మోహన్ రావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.10 వేలు చెక్ ను రామ్మోహన్ రావు అతని తల్లి కి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రామ్మోహన్ రావు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ వైసిపి నాయకులు పందిరి సుబ్బరాజు,శ్రీను, నేరేడుమిల్లి శ్రీను,నేలపూడి సుగంధ కుమార్,దంగేటి సుబ్బు,గంటా లక్ష్మీ ప్రసాద్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టర్ ను ఆవిష్కరించి ఉద్యమానికి నాంది పలికిన చిర్ల జగ్గిరెడ్డి



అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి..

ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి నాంది రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు 45 రోజుల పాటు సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభ మైంది.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గరెడ్డి ఆధ్వర్యంలో, అమలా పురం అసెంబ్లీ నియోజ కవర్గ కార్యాలయంలో కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ సమక్షంలో "పోస్టర్ ఆవిష్కరణ" చేసి ఈ ఉద్యమానికి నాంది పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు , శ్రీ బొమ్మి ఇజ్రాయెల్, శ్రీ కుడుపూడి సూర్యనారాయణరావు ,జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్,రాజోలు కోఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు , రామచంద్రపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ , ముమ్మి డివరం కోఆర్డినేటర్ పొన్నాడ సతీష్ , పి.గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీ మాజీ ఎంపీ చింతఅనురాధ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర కార్యదర్శులు, నియోజ కవర్గ పరిశీలకులు, పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పలు విభాగాల అధ్యక్షులు, పాల్గొన్నారు

## నీళ్లు లేక అల్లాడుతున్న బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థునిలకు
### ఎస్ ఎఫ్ టి ఎన్ సంస్థ ద్వారా... రెండు లక్షల రూపాయలతో ఆరో ప్లాంట్ నిర్మాణం

ప్రజాభూమి కూనవరవం

మండల పరిధిలోని నర్సింగ్‌పేట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ హైస్కూల్ బాలికలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరదల సమయంలో నీటి సరఫరా ఆగిపోవడం, తరచూ జరిగే విద్యుత్ అంతరాయాల వల్ల బోరు పనిచేయకపోవడం వలన విద్యార్థినుల కు కష్టమైంది,పాఠశాల హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారి అభ్యర్థన మేరకు సమారిటన్స్ ఫర్ ద నేషన్ (ఎస్ ఎఫ్ టి ఎన్) సంస్థ,వీ కేర్ సంస్థ, ప్రాజెక్ట్ సుజల" కింద రూ.2 లక్షల వ్యయంతో రెండు నీటి హెడ్ ట్యాంకులు మరియు ఒక హ్యాండ్ బోరువెల్ ఏర్పాటు చేసింది,నేడు ఈ సదుపాయాలను పాఠశాల ప్రాంగణంలో ఎస్ ఎఫ్ టి ఎన్ వ్యవస్థాపకులు రామ్‌కుమార్, వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు మేనేజ్‌మెంట్ విద్యార్థినులు కలిసి ఘనంగా ప్రారంభించారు.



## నారాయణ పాఠశాలకు షోకాజ్ నోటీస్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని నారాయణ పాఠశాలకు శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఇటీవల నారాయణ పాఠశాల యాజమాన్యం స్కాలర్ షిప్ పేరిట ఎంట్రన్స్ పరీక్ష పెట్టారని, పిల్లలను ప్రచారానికి ఇంటికి పంపిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించి పూర్తి వివరాలతో సంజాయిషీ ఇవ్వాలని యాజమాన్యానికి గంగప్ప నోటీసు అందజేశారు. మూడు రోజుల లోపు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఎలాంటి ఎంట్రన్స్ లు పెట్టకూడదని, విద్యార్థులను ప్రచారానికి పంపి కూడదని, ఫీజు వసూలు విషయంలో కూడా విద్యార్థులకు ఒత్తిడి పెట్టకూడదని తెలిపారు.

## పీహెచ్సీలో గర్భవతులకు పౌష్టికాహారం అందజేసిన చైర్మన్



ప్రజా భూమి,లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 86 మంది గర్భవతులకు వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పౌష్టికాహారాన్ని అందజేశారు. పీహెచ్సీ వైద్యాధికారి వెంకట చిరంజీవి గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు,సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, తమ తల్లి రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన జీవితకాలం మాతృమూర్తులకు పౌష్టికాహారాన్ని అందజేస్తామన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సమాజ సేవా కార్యక్రమాలను, పాఠశాలల అభివృద్ధిని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందించడంలో ఉన్న ఆనందం మరెక్కడా లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సీతా మహాలక్ష్మి, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రమణ్యం, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు సమాన హక్కులు కల్పించాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజంలో బాలురుతో పాటు బాలికలకు సమాన హక్కులు కల్పించాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా " బేటీ బచావో, బేటీ పడావో" కార్యక్రమాన్ని హిందూపురం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ మాట్లాడుతూ, బాలికల రక్షణ, విద్య, సమాన హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే "బేటీ బచావో - బేటీ పడావో" నినాదంతో ప్రతి బాలురతో పాటు బాలికలకు సమాన హక్కులు కల్పించాలన్నారు. యువతలను రక్షించడం, ఆదుకోవడం, విద్యను అందించడంతోపాటు, బాల్య వివాహాలను నివారించడం, గృహహింస, మానసిక వేధింపులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా విద్యుత్తు ఆదా చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెప్మా సీఈవో గంగులయ్య తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి-2 ప్రసన్న లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అనిత, సరస్వతి, మహిళ సంరక్షణ కార్యదర్శి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

ప్రజాభూమి, ధర్మవరం





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైఎస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం కు చెందిన గోరకటి పురుషోత్తంరెడ్డి, గడ్డం కుల్లాయప్ప, పెద్దిరెడ్డి శ్రీనివాసులు లును నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శులను శుక్రవారం వైఎస్ ఆర్సిపి సత్యసాయి జిల్లా సెక్రెటరీ బుచ్చిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెలిమి రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి దుశ్యాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి, చెలిమి రామయ్య మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా పురుషోత్తం రెడ్డి, కుల్లాయప్ప, శ్రీనివాసులును ఎన్నుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో కూటమి ప్రభుత్వంపై పోరాడాలన్నారు. ప్రజలకు అండగా ఉండి వారి సమస్యల కోసం కృషి చేయాలని కోరారు.

# మానసిక వికలాంగుల్లో ధైర్యం నింపాలి

**- ప్రభుత్వ సదుపాయాలతో ఆరోగ్యవంతులుగా మారాలి**

**- సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకటేశ్వర్లు నాయక్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మానసిక వికలాంగుల్లో ధైర్యం నింపి సమాజంలో బతకగలిగే స్థాయికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి డి వెంకటేశ్వర్లు నాయక్, ప్రభుత్వాసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, మానసిక వైద్య నిపుణులు రాజగోపాల్, జీవన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఏటా అక్టోబర్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు ప్రపంచ మానసిక వికలాంగ దినోత్సవ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతియేటా ఓ నినాదంతో వారోత్సవాలను నిర్వహిస్తుండగా ఈ ఏడాది మానవత అత్యవసర పరిస్థితుల్లో మానసిక వైద్యం అన్న నినాదంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. మానసిక వికలాంగుల ఆరోగ్య పరిస్థితులను చక్కబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో విభిన్న పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భయం, చిన్నపాటి విషయానికే మానసిక ఆందోళనకు గురి కావడం, గుండె దడ వంటి లక్షణాలు ఎన్నో విపరీత పరిణామాలకు దారి తీస్తాయన్నారు. ముఖ్యంగా మద్యం, పొగాకు తదితర వాటికి బానిసలు అయిన వారికి తొలుత కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, తర్వాత మందుల వాడకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక మానసిక వికలాంగులకు సంబంధించి ప్రత్యేక సదుపాయాలు కూడా ఉన్నాయన్నారు. దీనికి తోడు చట్టంలో కూడా మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హక్కులు కూడా ఉన్నాయని, వాటి పట్ల అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ మానసిక వికలాంగులందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా సమాజంలో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, న్యాయవాదులు శ్రీనివాసరెడ్డి, సంతోషి కుమారి, నవేరా, పవిత్ర, అజయ్, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలి

**-అభ్యర్థుల చెంతకు 17 ప్రముఖ కంపెనీలు-జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

యువత లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చని సూచించారు. శుక్రవారం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను కలెక్టర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరు శ్రీనివాసరావు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హిందూపురం నియోజక వర్గంలో స్కిల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గలలో స్కిల్ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, అక్కడికి వెళ్లి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విషయంలో కూడా యువతీ, యువకులు అంకితభావంతో ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని సూచించారు. ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. పనిచేసే కంపెనీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా సత్య సాయి జిల్లాలో రాబోయే రోజులలో కియా లాంటి పరిశ్రమలు రాబోతున్నాయని, వాటికీ అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అలాగే యువతీ, యువకులకు సోలార్ రంగంలో శిక్షణలు ఏర్పాటు చేస్తామని కూడా తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురం శాసన సభ్యుల ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తామని, మరిన్ని పరిశ్రమలు రావడానికి హిందూపురం శాసన సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన 15 బహుళ జాతి కంపెనీలు హాజరై విద్యార్హత మేరకు విద్యార్థులను ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, కళాశాల కరెస్పాండంట్ బైసాని రాం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలి

**-వికలాంగుల పెన్షన్ రీ అసెస్ మెంట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ నోటీసులు**

**-జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వాసుపత్రికి వచ్చే వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సూచించారు. శుక్రవారం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతుల సదరం క్యాంపును, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలుత సదరన్ క్యాంపును నిశితంగా పరిశీలించారు. వికలాంగుల పెన్షన్ రీ అసెస్ మెంట్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ నోటీసులు జారీ చేశారా, వారందరూ సదరం క్యాంపుకు వచ్చారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా అక్కడి పేషెంట్లు తో ముఖాముఖి మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతుల కోసం నిర్వహిస్తున్న సదరం క్యాంప్ ను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతున్నారా, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా లేదా, ఆస్పత్రిలో అందిస్తున్న ఆహారం నాణ్యత బాగుందా, ఎలాంటి మెనూ ఇస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని కూడా ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలోని ఓపిని పరిశీలించి రోజుకి ఎంతమంది రోగులు వస్తారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి వార్డులను కలియతిరిగి వార్డులు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. మరుగుదొడ్లను కూడా పరిశీలించారు. మరుగుదొడ్ల ను సైతం పరిశీలించిన కలెక్టర్ నీరు సక్రమంగా వస్తోందా, ఫ్లష్ అవుతోందా లేదా అని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వార్డులు, చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండాలని మరింత మెరుగైన పారిశుధ్య కార్యక్రమాలను అమలు చేయాలని, పరిసర ప్రాంతాల్లో తప్పక మొక్కలు నాటి సంరక్షించాలని డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ మధుసూదన్, ఆర్.ఎ. ఓ డాక్టర్ లక్ష్మీ రామ్ నాయక్, స్థానిక ఎమ్మెల్యే పిఏ వీరయ్య, వైద్యులు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు సమాన హక్కులు కల్పించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజంలో బాలురుతో పాటు బాలికలకు సమాన హక్కులు కల్పించాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా " బేటి బచావో, బేటీ పడావో" కార్యక్రమాన్ని హిందూపురం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ మాట్లాడుతూ, బాలికల రక్షణ, విద్య, సమాన హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే "బేటీ బచావో %-% బేటీ పడావో" నినాదంతో ప్రతి బాలురతో పాటు బాలికలకు సమాన హక్కులు కల్పించాలన్నారు. యువతలను రక్షించడం, ఆదుకోవడం, విద్యను అందించడంతోపాటు, బాల్య వివాహాలను నివారించడం, గృహహింస, మానసిక వేధింపులు,



గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా విద్యుత్తు ఆదా చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెప్మా సీఈవో గంగులయ్య తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి-2 ప్రసన్న లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ అనిత, సరస్వతి, మహిళ సంరక్షణ కార్యదర్శి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణ మనందరి బాధ్యత

**-తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.**

ప్రజా భూమి, లేపాక్షి:



నేటి ఆధునిక సమాజంలో బాలికల సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహమూర్తి పేర్కొన్నారు. స్థానిక కేజీబీవీలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మీ మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలో స్త్రీ ప్రజ నాటి నాటికి తగ్గుతోందన్నారు. స్త్రీ ప్రజను గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడే చిదిమేస్తున్నారు. ఏ సమాజంలో స్త్రీ ప్రజ అభివృద్ధి చెందుతుందో ఆ సమాజం సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. ఎంపీడీవో నరసింహమూర్తి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పుట్టిన ప్రతి బాలిక ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలపై చిన్నచూపు చూడరాదన్నారు. ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ, బాలికలను ఉన్నత స్థాయి వరకు చదివించాలన్నారు. బాలికల చదువుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతను ఇస్తున్నాయన్నారు. టిడిపి కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు బాలికలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. చిన్ననాటి నుండి బాలికల ప్రవర్తన పై దృష్టి సారించాలన్నారు. ఆధునిక సమాజంలో బాలురతో పాటు బాలికలు కూడా ఉన్నత స్థాయి చదువులు చదువుకొని ఉన్నత ఉద్యోగం చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. బాలికల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయడం హర్షదాయకమన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, ఎంఈఓ కుల్లాయప్ప, కేజీబీవీ ప్రత్యేక అధికారి నీలిమ, సి హెచ్ ఓ సీతాలక్ష్మి, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం , మండల స్థాయి అధికారులు, కేజీబీవీ విద్యార్థినులు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, తదితరులున్నారు.

## న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని బిఎస్పీ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ పై దాడి చేసిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గవాయ్ పై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం పార్టీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో న్యాయమూర్తి పై దాడికి ప్రయత్నం అత్యంత హేయమైన చర్య అన్నారు. మతం మత్తు కారణంగా మనిషిలో మానవత్వం నశించి క్రూరత్వం పెరిగిపోతుందన్నారు. సనాతన మత్తు ఎంతలా పెరిగింది అంటే రాజ్యాంగ విలువలని, న్యాయాన్ని కాంక్షించే న్యాయవాది విచక్షణ కోల్పోయి ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం, ప్రధాన న్యాయమూర్తి ఇలాంటి చర్యలు నన్ను ప్రభావితం చేయలేవు, మీ వాదనలు వినిపించండి అని కోర్టు హాల్ లో లాయర్ల తో చెప్పడం అనేది ప్రజాస్వామ్య, న్యాయం పై ఆయనకు ఉన్న విశ్వాసం అన్నారు. బిఎస్పీ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలితంగా ఒక దళిత కులానికి చెందిన వ్యక్తి ప్రధాన న్యాయమూర్తి అయితే మనువాదం సహించలేకపోతోందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో జరిగే దాడిలో ఈ దేశ ప్రధాన న్యాయమూర్తి బాధితుడు అయితే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి ఇలాంటి దాడికి పాల్పడే సనాతులకు చట్టం ప్రకారం శిక్ష పడేలా చేసి, మతం కాదు రాజ్యాంగం అంతిమ ఫలితం అందరికి తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. న్యాయ వ్యవస్థకి , రాజ్యాంగ స్ఫూర్తికి దేశం మొత్తం అండగా నిలబడాల్సిన తరుణం ఇది అంటూ బిఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు సుబ్బరాయప్ప, కొండప్ప, శివకుమార్, కుమార్, మౌలాలీ, బాబు, నారాయణప్ప, ప్రేమ నాథ్ నారాయణప్ప, సురేష్, నారాయణ స్వామి, హుస్సేన్ ఖాన్, కొండప్ప, నాగరాజు, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి మరువ వద్ద మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గంగపూజ నిర్వహణ

**ధర్మవరం చెరువు నిండడం శుభ సూచకం**

**చెరువులు, కాలువలు నిండితే రైతుల ఆశలు నెరవేరుతాయి**

**జలవనరులను కాపాడితేనే భవిష్యత్ సురక్షితం**

**చెరువులు నిండితే భూగర్భ జలాలు పెరుగుతాయి**

**ప్రతి చెరువు మన జీవనాధారంగా భావించాలి హరీష్ బాబు**

ప్రజాభూమి, ధర్మవరం



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ధర్మవరం చెరువు నిండిపోవడంతో పట్టణ ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువు మొదటి మరువ పారడం ప్రారంభమైన నేపథ్యంలో, శుక్రవారం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు చెరువు మరువ వద్ద గంగపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ధర్మవరం చెరువు నిండిపోవడం మా పట్టణానికి అభివృద్ధి సంకేతం. ప్రకృతి కరుణతో పాటు, చెరువు పునరుద్ధరణకు సత్యకుమార్ యాదవ్ చేపట్టిన ప్రయత్నాలు ఫలించినాయి. చెరువుల పునరుద్ధరణ, జల వనరుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందన్నారు. ధర్మవరం ప్రాంత ప్రజలకు ఇది ఆనందదాయకమైన క్షణమని చెరువులు, కాలువలు నిండిపోవడం వ్యవసాయం, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ సమతుల్యతకు తోడ్పడుతుంది. చెరువును కాపాడటంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

# సిద్ధపటం చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేద్దాం

### మండల విద్యాశాఖ అధికారిని ఏ. అరుణ



ప్రజాభూమి ఒంటిమిట్ట:
సిద్ధపటంలో చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఏ. అరుణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సైన్స్ ఉత్సవాల ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకత, పరిశోధనా దృష్టిని పెంపొందించడమే లక్ష్యమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ సమీర్ బాష మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం 8, 9, 10 తరగతుల విద్యార్థుల సైన్స్ నైపుణ్యాలను వెలికితీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించబడుతున్నాయి. ఇది విద్యార్థులకు ఒక ఉత్తేజకరమైన వేదికగా నిలుస్తుంది," అని అన్నారు చెకుముకి రాష్ట్ర కో కన్వీనర్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ఈ సంబరాలు నాలుగు దశల్లో జరుగుతాయని వివరించారు. వాటి తేదీలు ఇలా ఉన్నాయి:పాఠశాల స్థాయి: అక్టోబర్ 18 మండల స్థాయి: నవంబర్ 1జిల్లా స్థాయి: నవంబర్ 23 రాష్ట్ర స్థాయి: డిసెంబర్ 12, 13, 14 ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని విద్యార్థులను ఈ పరీక్షల కోసం సన్నద్ధం చేయాలని" విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, జేవీవి సభ్యులు షేక్ మౌలాలి, శ్రీనివాసులు, ఎమ్మార్సీ సిబ్బంది గౌతమి, హేమ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీఎస్టీ పై వ్యాపారులకు అవగాహన

### అవగాహన కల్పించిన అసిస్టెంట్ కమిషనర్



ప్రజాభూమి, పులివెందుల
నూతన జీఎస్టీ 2.0 సిస్టమ్ అమలులో భాగంగా 3వ వారంలో ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ పులివెందుల లోని మునిసిపల్ కార్యాలయం కాంప్లెక్స్ లో వాణిజ్యపన్నుల శాఖ అసిస్టెంట్ కమీషనర్ జ్ఞానానంద రెడ్డి, మునిసిపల్ కమీషనర్ రాముడు ఆధ్వర్యంలో పోస్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ శనివారం వరకు నిర్వహించడం జరుగు తుంద న్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో పులివెందుల పరిధిలోని అన్ని ఎలక్ట్రా నిక్స్ వ్యాపారులు పాల్గొని తమ ఉత్పత్తులను (టీవీ, ఏసి, ఎల్ఈడి మానిటర్లు మొదలైనవి) ప్రదర్శించారు. జీఎస్టీ 2.0 అమలు పట్ల వ్యాపా రులకు అవగాహన కల్పించడం, టెక్నాలజీ ఆధారిత పన్ను వ్యవస్థను సులభతరం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అన్ని వ్యాపార వేత్తలు , పౌరులు ఈ కార్యక్రమానికి హాజరై లబ్ధి పొందాలని వాణిజ్య పన్నుల శాఖ తరఫున విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు రాజశేఖర్ రెడ్డి ,పుష్పలీల, స్వరాజ్యలక్ష్మి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల అర్బన్ ఎస్సైగా శుభాన్ బాధ్యత

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా శుక్రవారం శుభాన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారు ల ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యక్రమాలు, జూదం, మట్కా ,తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, పోలీస్ స్టేషన్ కు వచ్చేటువంటి ఫిర్యాదులు సత్వరమే పరిష్కార మార్గం చూపుతూ అన్నారు. ప్రజలకు అందుబాటు లో ఉండి వారి సమస్యల పట్ల అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి రూ.1.50 లక్షల ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల
ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి జన్మదినాన్ని పురస్కరించు కొని పులివెందుల మండలం మోటు నూతల పల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి ఆమె చేతుల మీదుగా రూ. 1,50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది పులివెందుల స్టేషన్ సమీపంలో రెడ్డిబోయిన గంగాధర్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. గంగాధర్‌కు ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఆయన మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఆ కుటుంబానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. తన మాటకు కట్టుబడి, ఆయన సతీమణి ఉమాదేవి పుట్టినరోజు సందర్భం గా మృతుని ముగ్గురు ఆడపిల్లల పేర్లకు ఒక్కొక్క రికి రూ. 50,000 చొప్పున మొత్తంరూ. 1,50,000 లను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భం గా మృతుని భార్య, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, మా కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్సీ కి, వారి కుటుంబానికి రుణపడి ఉంటాం అన్నారు. మా సొంత బంధువులే పట్టించుకోని సమయంలో మమ్మల్ని గుర్తించి, ముందుకు వచ్చి ఆర్థికంగా నిలబెట్టారుఅంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఉమాదేవి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో దేవుణ్ణి కోరుకుంటున్నామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కొమ్మ శివశంకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యురాలి నిర్లక్ష్యం.. నిండు ప్రాణం బలి

### పెద్ద మనుషుల పంచాయతీ.. ప్రాణం ఖరీదు 3 లక్షలు ?

ప్రజాభూమి, పులివెందుల
ఒకప్పుడు వైద్యుల తీరు వైద్యో నారాయణో హరి, ఇప్పుడు కొందరు వైద్యుల తీరు స్వర్గస్థ ప్రాప్తిరస్తు అనే చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజల వాదన. ఎందుకంటే ఈమధ్య కాలంలో పులివెందుల ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం వికటించి మృతి చెందిన సంఘటనలుకొన్ని చోటు చేసుకున్నాయి. సంఘటనలు జరిగినప్పుడు పెద్దమనుషులు





రంగ ప్రవేశం చేసి ప్రాణానికి వెలకట్టడం షరా మామూలే అయింది. ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారు లు విచారించకపోవడం దురదృష్టకరం. శుక్రవారం స్థానిక పార్నపల్లి రోడ్డు లో ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలి నిర్లక్ష్యంతో ఒక నిండు ప్రాణం బలికొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి పులివెందుల పట్టణం నగిరి గుట్టకు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి గుత్తి కళాశాల లో సంగీత మాస్టర్ గా పనిచేస్తున్నాడు ఆయనకు ప్రవల్లిక భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే కుటుంబ కలహాలతో వినయ్ కుమార్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. వాంతులు చేసుకుంటున్న వినయ్ కుమార్ ను చూసిన స్థానికులు ఒక ప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. దీంతో వైద్యురాలు వినయ్ కుమార్ కు చికిత్స తో పాటు వైద్య పరీక్షలు ని ర్వహించారు. 24 గంటలు దాటిన తర్వాత రిపోర్ట్స్ వచ్చాక పరిస్థితిని తెలియజేస్తానని వినయ్ కుమార్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మరుసటి రోజు రిపోర్ట్స్ వచ్చాక అంతా బాగుంది, ఏమి ఇబ్బంది లేదు అని చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆయన ఆయాస పడుతుండడంతో వైద్యురాలకు తెలియజేసిన నిర్లక్ష్యం వహించింది అని కుటుంబ సభ్యులు వాపోయారు. వినయ్ కుమార్ ఎక్కువగా ఆయాస పడుతుండడంతో నర్సులు ఇంజక్షన్ వేయడంతో వినయ్ కుమార్ కు మరింత ఆయాసం పెరగడంతో ఈ విషయాన్ని వైద్యురాలికి తెలియజేశారు. ఆసు పత్రికి చేరుకున్న వైద్యురాలు పరిస్థితి విషమంగా ఉందని, వారికి చెప్పడంతో వారు ముందే చెప్పకుండా ఎందుకు నిర్లక్ష్యం వహించారు అని వైద్యురాలు ను ప్రశ్నించామని వారు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం కడప తరలిస్తుండగా వినయ్ కుమార్ మృతి చెందారు. దీంతో వినయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఘర్షణ కు దిగారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఐ సీతారామి రెడ్డి, ట్రాఫిక్ సీఐ హాజీవల్లి లు సంఘట నా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆసుపత్రిలో వినయ్ కుమార్ కుటుంబ సభ్యుల రోదన ఆకాశాన్నింటింది.

ఐదు వేలు చెల్లించి మరొక ఆసుపత్రికి తీసుకెళ్లండి

పాణాపాయ స్థితిలో ఉన్న వినయ్ కుమార్ ను మరొక ఆసుపత్రికి తీసుకుపోవాలంటే ముందుగా బ్యాలెన్స్ ఉన్న 5వేలు చెల్లించాలని సిబ్బంది తెలిపారట? దాదాపు 70 వేల రూపాయలు వైద్య ఖర్చులకు అయిందని 5 వేల చెల్లించేంతవరకు తీసుకుపోవడానికి వీల్లేదని సిబ్బంది చెప్పినట్లు బాధితులు ఆరోపించారు.

పెద్దల పంచాయతీ ప్రాణం.. ఖరీదు మూడు లక్షలు?

ఒక ప్రైవేటు ఆసుపత్రి వైద్యురాలు నిర్లక్ష్యంతో ఒక వ్యక్తి మృతి చెందితే పెద్ద మనుషులు రంగ ప్రవేశం చేసి ఒక ప్రాణానికి వెలకట్టారు. వైద్యురాలుతో చర్చించి మూడు లక్షలు వినయ్ కుటుంబ సభ్యుల కు ఇచ్చే విధంగా పంచాయతీ చేసినట్లు సమాచారం.

## యువతలో జాతీయం భావజాలాన్ని పెంపొందించడంలోఆర్ఎస్ఎస్ కీలక పాత్ర

### శతజయంతి విజయదశమి ఉత్సవాలు



ప్రజాభూమి, పులివెందుల
ఆర్ఎస్ఎస్ శతజయంతి విజయదశమి ఉత్సవాలు నంద్యాలంపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముందుగా భరతమాత దుర్గమ్మ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా దేవుడి బద్రీనాథ్ శర్మ, వక్త విశ్రాంతి ఎంపీడీవో విజయ్ రాఘవరెడ్డి, మండల ప్రముఖ రాధాకృష్ణారెడ్డి, శశిభూషణ్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి మోహన్ కృష్ణారెడ్డి అమర్నాథ్ రెడ్డి భాను కోట శివయ్య స్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పయనంలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం ప్రధా న స్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడడంలో, యువ తలో జాతీయం భావజాలాన్ని పెంపొందించడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. "ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం లో ఐక్యతా భావం పెరగడం వల్లే దేశం బలపడుతుంది. ఆర్ఎస్ఎస్ భావజాలం అందరికీ స్ఫూర్తినిస్తుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువు లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై నిత్యవసర వస్తువుల ప్రదర్శన

### – స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగి, ఆర్థికాభివృద్ధి

ప్రజాభూమి, వేంపల్లె




ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై నిత్యవసర వస్తువుల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం గత జీఎస్టీ, ప్రస్తుత జీఎస్టీ 2.0 పై విధ్యార్థులకు వివరించారు. ఈ సంస్కరణల ద్వారా స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని అధ్యాపకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు వినోద్, డా. బాలకొండ గంగాధర్, మాధవరావు, రామకృష్ణ, పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

## ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వంలో రైతులు కుప్పకూలుతున్నా రని,నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నిలబెట్టడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యా యని,కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకో వడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబ డులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 16నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.


ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య



శనివారం , 11 అక్టోబర్, 2025


## స్టేట్ మార్క్ ఫుడ్ డైరెక్టర్ భారతీయ జనతా పార్టీ వంగల శశి భూషణ్

### కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ దంపతులు



ప్రజాభూమి పోరుమామిళ్ల :
స్టేట్ మార్క్ఫెడ్ డైరెక్టర్ భారతీయ జనతా పార్టీ వంగల శశిభూషణ్ రెడ్డి దంపతులను అగ్రహారం గ్రామంలో ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేల్ మార్కెటింగ్ యాడ్ చైర్పర్సన్ శ్రీమతి నారిశెట్టి సుప్రజమ్మ, నాగేంద్ర దంపతులు కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ నియోజకవర్గం బిజెపి నాయకులు అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చానా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చానారోజు రమణాచారి పోరుమామిళ్ల మండలం ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు రెడ్డి. మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి



ప్రజాభూమి పోరుమామిళ్ళ:
ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన గుడ్డ సంచులను శుక్రవారం ఫారెస్ట్ ఆఫీస్ ఆవరణంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన పుడమి తల్లడిల్లుతోందన్నారు.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. సంస్థ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆస్తులతో పాటు అందమైన ప్రకృతిని పిల్లలకు వారసత్వంగా ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సంస్థ ద్వారా విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం కలిగించేలా పర్యావరణహిత కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రమణ, బీట్ అధికారులు పచ్చినీళ్ళ కరుణాకర్, జి.భారతి, సీనియర్ అసిస్టెంట్ కె .శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది రాజేష్, సుజాత, భాష తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి జొన్న పంట తడిసి ముద్ద కావడంతో రైతుల ఆవేదన





ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల మండలంలో సూరి సిద్దిపల్లె, పెద్ద ఎరసాల, చిన్న ఎరసాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న ఎరసాల, పెద్ద ఎరసాల, టేకూరు, టేకూరు పేట, తదితర గ్రామాలలో సుమారు 500 నుండి 600 వందల ఎకరాలల్లో వేసిన మొక్కజొన్న పంట రాత్రి కురిసిన అకాల వర్షంతో కోసిన పంట తడిచి ముద్ద అవడంతో దిక్కు దోచని స్థితిలో రైతన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు గొడ్లవీడు రమణయ్య, పాలకొలను నారాయణరెడ్డి మాట్లాడుతూ రాత్రి కురిసిన అకాల వర్షానికి జొన్న పంట పూర్తిగా తడిసి ముద్దయిందని తడిచిన పంటను దళారులు కొనకపోవడంతో అయోమయంలో రైతులు పడ్డారన్నారు. అప్పుచేసి పంటలు వేశామని ఎకరాకు 40 వేల నుండి 50 వేలు వరకు పెట్టుబడి అప్పులు చేసి తెచ్చి పెట్టామన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో ఆత్మహత్యలు శరణ్యమంటున్న రైతులు

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విధ్యార్థులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీలలో చిత్తూరు జిల్లాలోని నెరబైలు జడ్పీ హైస్కూల్ లో నిర్వహించే అండర్-19 రాష్ట్రస్థాయి గోల్ షూట్ బాల్ పోటీలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న గురువంశీ, ఆరిఫ్, హరిప్రసాద్, నరసింహ, కాత్యాయనీ లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి మాధవరావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విధ్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత భావం, సృజనాత్మకత

### – కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి


ప్రజాభూమి, వేంపల్లె



తమ విధ్యార్థుల్లో క్రమశిక్షణ, అంకిత భావం, సృజనాత్మకత ప్రదర్శన కనిపించిందని స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి పిఇటి లు కృష్ణ ప్రసాద్, జ్యోతి ప్రకాష్, నియాజ్, నాగరాజు ల కృషి హర్షించదగ విషయమన్నారు. విద్యార్థులకు వీరు అందించిన ప్రోత్సాహం వల్ల మంచి ఫలితాలు సాధ్యమైందన్నారు. ఈ విజయాలు తమ పాఠశాలకు మరింత గుర్తింపు తెచ్చిందన్నారు. మరిన్ని విజయాలు సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, అంకితభావానికి నిదర్శనంగా విద్యార్థుల ప్రదర్శన నిలిచిందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రానించినప్పుడే భవిష్యత్ కి పునాది వేసినట్లేనని అభిప్రాయపడ్డారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల విజయవంతం స్ఫూర్తితో

## శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథ సప్తమి వేడుకలను విజయవంతం చేయాలి : టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్



ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:
తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం అయిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలను, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వేడుకలను విజయవంతం చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల తర్వాత సమీక్ష సమావేశం శుక్రవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఎటు చూసినా ఈసారి అనూహ్యంగా సానుకూల వాతావరణం కనిపించిందని టిటిడి ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలపై గ్యాలరీలు, క్యూలైన్లలోని భక్తులు 100 శాతం సంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హమన్నారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆహ్వానించేందుకు వెళ్లిన సమయంలో సిఎంగారు పలు సూచనలు చేశారని, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలక మండలి సభ్యులు, జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ విభాగం, టిటిడిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం, శ్రీవారి సేవకుల సేవలు, భక్తులు, మీడియా సమిష్టి సహకారంతో విజయవంతం అయ్యాయన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి చివరి రోజు వరకు పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజునే దేశ ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన, పీ4సీ - 5 ప్రారంభోత్సం తదితర కార్యక్రమాలు ఉన్నా అందరూ సమిష్టిగా పనిచేశారన్నారు. బ్రహ్మోత్సవాలలో గ్యాలరీలలోను, క్యూలైన్లలోను, గరుడ సేవ రోజు ప్రణాళికా బద్ధంగా ప్రతి ఒక్క భక్తుడికి అన్నప్రసాదాలు అందించేలా, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య పనులు చేశారని, ఆకట్టుకునేలా విద్యుత్ కాంతులు, పుష్ప అలంకరణలు, రవాణా, ట్రాఫిక్, తదితర సేవలలో అందరూ చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. వచ్చే బ్రహ్మోత్సవాలకు సిసి కెమెరాలను అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్, రియల్ టైం ఫీడ్ బ్యాక్ తీసుకుని భక్తుల ఇబ్బందులను అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు ప్రణాళికాబద్ధంగా సౌకర్యాలు కల్పించేలా మూడు నెలల ముందు నుండే మార్గదర్శిని రూపొందించామన్నారు. అనివార్య కారణాలతో రాలేకపోయినా ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు కాన్ఫరెన్స్ లతో సమీక్షించుకున్నామన్నారు. టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, అనుభవజ్ఞులైన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సూచనలతో సమిష్టిగా పనిచేశారన్నారు. బ్రహ్మోత్సవాలపై ప్రతి అంశాన్ని నమోదు చేసుకుని రాబోవు రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జేఈవో వి వీరబ్రహ్మం మాట్లాడుతూ, ప్రతి రోజూ అధికారులతో సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందరూ ఒక టీం వర్క్ గా పని చేశారన్నారు, ముఖ్యంగా మాడ వీధులతో పాటు బయట క్యూలైన్లలోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ, పాలు, బాదం పాలు అందించేందుకు సిబ్బంది చక్కగా పని చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో సమన్వయంతో తిరుచానూరు పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు ఏర్పాటు, టిటిడి, విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో పనిచేశారన్నారు. ఈ ఏడాది టెక్నాలజీ సేవలను బాగా సద్వినియోగం చేసుకున్నామన్నారు. కమాండ్ కంట్రోల్ నుండి ఎప్పటికప్పుడు సమీక్షించుకుని తిరుమల, తిరుపతిలలో పార్కింగ్ సమస్య లేకుండా, వృద్ధులకు సేవలు, చిన్న పిల్లలకు జియో ట్యాగ్ సిస్టం ఏర్పాటు, సోషల్ మీడియా, సైబర్ వింగ్ చాలా అప్రమత్తంగా పనిచేశారన్నారు. తిరుపతి జేఈవో నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా అధికారులు, సిబ్బందిని సమన్వయం చేశారన్నారు. టిటిడి సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ, టిటిడి ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించడం ఆనందం వేసిందన్నారు. ఈ ఏడాది అదనంగా 40 వేల మంది భక్తులు వచ్చినా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టిటిడి నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ మరింత జాగురూకతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి మరియు పోలీసు ఉన్నతాధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం లో మెరైన్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు అయిన డ్రగ్స్,గంజాయి, మద్యం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదంతోప్రత్యేక అవగాహన సదస్సు జరిగినది.ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని మానవుని జీవితములో మత్తుపదార్థాలు వాడకం వలన జరిగే అనర్థాలు గూర్చి క్షుణ్ణంగా వివరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కొందరు మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు, తల్లిదండ్రుల సంకల్పం,ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే దిశగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు ప్రభుత్వం ఈ మత్తు పదార్థాల వాడకంపై నిషేధించడం జరిగింది,దీనికోసం ప్రత్యేక నిఘా వ్యవస్థ ఈగల్‌ను నెలకొల్పిందన్నారు.మత్తు పదార్థాలరహిత రాష్ట్రముగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఆ దిశగా నేడు మీకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ శివ సౌమ్య, ప్రిన్సిపాల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి

### నియామక పత్రాలు అందజేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



ప్రజా భూమిప్రతినిధి రామచంద్రపురం
ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు పాఠశాలలు ఎంపిక వెబ్ ఆప్షన్ ప్రారంభమైందని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి యన్ కుమార్ తెలిపారు. డీఎస్సీలో ఎంపికైన వారికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేశారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం సి. రామాపురం దగ్గర ఉన్న మెడ్ జీ స్కూలులో 2025 మెగా డీఎస్సీలో ఎంపికైన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 450 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు సెప్టెంబర్ 03 వ తారీకు నుంచి 10వ తేదీ వరకునిర్వహించారు. శుక్రవారం చివరి రోజు ఉపాధ్యాయులకు పాఠశాలలు ఎంపిక వెబ్ ఆప్షన్ నమోదు ప్రక్రియ తిరుపతి జిల్లా విద్యాధికారి కెవియన్ కుమార్ ఏ విధంగా నమోదు చేయాలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు పాఠశాలల్లో ఎంపిక వెబ్ ఆప్షన్ లో నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందిస్తామన్నారు. ఈనెల 13వ తేదీ కేటాయించిన పాఠశాలలో జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు శుభాభినందనలు తెలుపుతున్నామన్నారు. వీరందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చక్కటి విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి ఇందిరాదేవి, రామచంద్రాపురం, చంద్రగిరి, వరమాలపేట విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో కూలేందుకు సిద్ధంగా ఉన్న పశు వైద్యశాల

### విద్యార్దులకు పొంచి ఉన్న ప్రమాదం. చోద్యం చూస్తున్న అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలం కొత్తపాలెంలోని పశు వైద్యశాల దశాబ్దకాలంగా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. 1985వ సంవత్సరంలో నిర్మించిన ఈ పశు వైద్యశాల కోట మండలంలోని కొక్కుపాడు, సిద్దవరం, పుచ్చలపల్లి, కొత్తపట్నం, జరుగుమల్లి, వంజివాక, కర్లపూడి, తదితర గ్రామాలకు ప్రధాన కేంద్రంగా ఉంది. నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో దాదాపు 12 వేల గొర్రెలు 5000 ఆవులు గేదెలు దాదాపు 20వేల వరకు కోళ్లు కుటీర పరిశ్రమగా ఆధారం చేసుకుని ప్రజలు జీవిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని మూగ జీవాలకు రోగాలు ప్రబలితే పరీక్షించి నివారణకు మందులు సలహాలిచ్చే నాథుడే కరువయ్యాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పశు వైద్యశాల గత కొద్ది సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరి ఖాళీగా దర్శనమిస్తుంది. ఈ పశు వైద్యశాల ప్రహరీ గోడకు ఆనుకొని చిన్న పిల్లలు చదివే మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఉండడం విశేషం. ప్రమాదకర స్థాయిలో ఉన్న ఈ పశు వైద్యశాల పాఠశాల పని గంటల్లో కూలితే బడిలో ఉండే పిల్లలకు ప్రమాదం పొంచి ఉన్నదని విద్యార్దులు తల్లితండ్రుల ఆందోళన చెందుతున్నారు. ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు మండల ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరుతున్నారు...

# అభివృద్ధి పనులకు నిధులకు ఎలాంటి కొరత లేదు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
నవంబర్ మాసం లోపు పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలో పలు అభివృద్ధి పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ లోపు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో తాగునీటి సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదిన నాణ్యమైన పనులు చేపట్టాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, జడ్పీ నిధుల నుండి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో అన్ని మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే పలు అభివృద్ధి పనులు, సంబంధిత హెచ్ ఓ డి లు, జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ అభివృద్ధి పనులు పరిశీలించాలని ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ, సిబ్బంది, కాంట్రాక్టర్ లతో ప్రతిరోజు అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించుకుని పనుల నాణ్యతను పరిశీలించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో జరిగే త్రాగునీటి పైపు లైన్ మరమ్మత్తు పనులు, శానిటేషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. వివిధ గ్రామాలలో త్రాగునీరు అందించడానికి పంప్ సెట్స్, పైప్ లైన్లు, విద్యుత్ సౌకర్యం, మీటరు మొదలైనవి అమర్చారా లేదా పరిశీలించాలని ఆదేశించారు. విజయపురం మండలంలోని సిరిపురం ఎస్టి కాలనీ నందు సుమారు 1.20 లక్షల రూపాయల 15 వ ఫైనాన్స్ నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నింద్ర మండలం, అత్తూరు గ్రామానికి త్రాగునీటి పైప్లైన్లు పనులు నాణ్యమైన పనులు చేపట్టాలని ఆదేశించారు. విజయపురం మండలం ఇల్లత్తూర్, కోసల నగరం, జంబాడ మొదలైన గ్రామాలకు త్రాగునీటి పైపులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పనులకు సంబంధించిన బిల్లులు ఇచ్చేటప్పుడు సంబంధిత డిఈ చెక్ లిస్ట్ తో కూడిన బిల్లులతో జడ్పీ సీఈఓ కి బిల్లులు అందజేయాలని తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం, జడ్పీ నిధుల నుంచి బిల్లులకు సంబంధించిన అంశాలపై నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనలో భాగంగా గ్రామ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పలు అంగనవాడి కేంద్ర భవన నిర్మాణాలు, మరమ్మత్తులు, త్వరితగతిన నిర్మాణం పనులు చేపట్టాలని ఆదేశించారు, ప్రతి నెల ఈ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, 15 ఆర్థిక సంఘం నిధులు ద్వారా జిల్లాలో పి ఆర్ ద్వారా చేపట్టే పనులు నవంబర్ మాసం లోపల పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రవికుమార్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ విజయ్ కుమార్, ఎస్సీ పిఆర్ చంద్రశేఖర్. వీడియో కాన్ఫరెన్సో, డిఇలు, ఏఈలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బధిరత్వాన్ని గుర్తించి చికిత్స అందించాలి

### బధిరత్వ నివారణ పై శిక్షణ - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
బధిరత్వం తో భాధ్యపడుతున వారిని గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించాలి అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ కోరారు. శుక్రవారం అంతర్జాతీయ బధిర, మూగ, దివ్యాంగుల వారోత్సవాల్లులో భాగంగా బధిరత్వ నివారణ మీద జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కమిషనర్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలతో తిరుపతి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో జాతీయ బధిరత్వ నియంత్రణా కార్యక్రమము సిబ్బంది, అంతర్జాతీయ బధిర, మూగ దివ్యాంగుల వారోత్సవాలలో భాగంగా జిల్లా అంసక్రమిత వాధుల విభాగ ఉద్యోగస్తులకు, చెవి, ముక్కు, గొంతు విభాగ ఉద్యోగులకు, సిహేచ్ఓ/ఏ ఎల్ హెచ్ పి లతో అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమము నందు బధిరత్వ కారణాలు, వాటి నివారణ మరియూ నియంత్రణకు చేపట్టవలసిన చర్చలను గురించి, వివిధ చికిత్సా పద్ధతుల గురించి శిక్షణ ఇవ్వడం జరిగినది. సైగ భాష ఆవిర్భావం, దాని ప్రాముఖ్యత, సైగ భాష ద్వారా ప్రాథమిక సంభాషణా విధానాల గురించి అవగాహన ఇవ్వడం జరిగినది. ఈ సందర్భముగా డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా బధిరత్వాన్ని గుర్తించి, స్పీచ్ థెరపీ, చెవికి శస్త్ర చికిత్స ద్వారా వినికిడి పరికరం అమర్చడం ద్వారా మూగత్వాన్ని నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి ఎం నిర్మలాదేవి, స్కూల్ అసిస్టెంట్, స్పెషల్ ఎడ్యుకేటర్, బధిరుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఒంగోల్ డాక్టర్. రవీంద్రనాథ్ ఠాగూర్, డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సొల్మన్ , ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రూప్ కుమార్, డిఎంఓ,ఇతర డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది, ఎన్.సి. డి సిబ్బంది మోనిక, ఏం యు ఎస్ . రాజు, అరుణ, పాల్గొన్నారు.

# ఆలయ ఆవరణములోఇనుప పైపులతో వేసిన పందిరి -విద్యుత్ తీగలపైకూలిన చెట్టు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంఆవరణములో శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా వేపచెట్టు ఆలయవరణంలోఉన్న ఇనుప పైపులతో వేసిన పందిరిపై చెట్టు పడడంతోపందిరి మరియు విద్యుత్ తీగలు దెబ్బతిన్నాయి.ఆ సమయంలో అక్కడ భక్తులు రద్దీ తక్కువగా ఉండడంతో భక్తులకు ఎటువంటి నష్టం జరగలేదు.తక్షణమే ఆలయ అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విరిగిన కొమ్మలను తొలగించ పనులు ప్రారంభించారు.అధికారులు చెట్టు పడిన ప్రాంతాన్ని పరిశీలించి ఇంకా ప్రమాదకరంగా ఉన్న పాత చెట్టును తొలగించే చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# ఆలయ హుండీ లెక్కింపు



ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని గుడిమల్లం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన గుడిమల్లం శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానం పరకామణి హుండీ లెక్కింపు తిరుపతి దేవాదాయ శాఖ తనిఖీ అధికారి పణిరాజ సేన మరియు ఆలయ ఈవో కే.రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిపారు. ఆలయ ఈవో రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. హుండీ ఆదాయం రెండు లక్షల 20వేల తొమ్మిది వందల రెండు రూపాయలు రాగ.. అన్నదానం హుండీ ద్వారా ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల డేబై ఐదు రూపాయలు వచ్చింది..మొత్తం రెండు లక్షల నలభై ఐదు వేల ఏడు వందల డేబై ఎడు రూపాయలు వచ్చింది అన్నారు. గతంలో ఈ ఆలయమునకు అభివృద్ధిలో తానికొండ మణి బాబుల తన వంతు సహాయ సహకారం అందించడం జరిగింది అని అన్నారు..ఈ కార్యక్రమంలొ ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, ఏర్పేడు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జయశంకర్, మహిళా పోలీస్, ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు...

# చిత్తూరు పట్టణంలో సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్- ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

### జి ఎస్ టి 2.0 ద్వారా ధరల తగ్గింపు పై వినియోగదారులకు అవగాహన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

జి ఎస్ టి 2.0 ద్వారా ధరల తగ్గింపు పై వినియోగదారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు పట్టణం జ్యోతిరావు పూలే బిసి భవన్ లో కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వర్యం ఏర్పాటు చేసిన సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్ ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నగర మేయర్ అముదతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నగర పాలక కమిషనర్ నరసింహ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య మానవుడికి మేలు కలిగేలా జి ఎస్ టి 2.0 ద్వారా పన్ను విధానంలో సంచాలనాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్ సందర్భంగా రెండు రోజుల ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎగ్జిబిషన్ లో ఎలక్ట్రానిక్ వస్తువులు, కిచెన్, మైక్రో ఇరిగేషన్, చేనేత, ఎల్ ఐ సి లాంటి ఇతర అంశాలకు సంబంధించి 44 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టి శ్లాబులను ప్రభుత్వం సవరించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనిని ప్రజలంతాసద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వాణిజ్య పన్నుల శాఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రదర్శన మరియు విక్రయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో రిలైన్స్ డిజిటల్, వింసన్స్ ఎంటర్ ప్రైసెస్, వినోద్ ఎలెక్ట్రోనిక్స్, సోనో విజన్, సత్య, ప్రెస్ స్టేజ్, పి జి యన్, కల్పనా హోమ్ నీడ్స్, హిందూస్తాన్, యల్ ఐ సి, ఎస్ బి ఐ లైఫ్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఐ సి ఐ సి బ్యాంక్, స్టార్ హెల్త్, శ్రీ రామ్ చిట్స్, యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలు, ముష్కన్, మైక్రో టెక్నాలజీ, రవి ఎంటర్ ప్రైసెస్, స్టార్ ఎంటర్ ప్రైసెస్, సాయి మిల్లెట్, ప్రియాంక కలెక్షన్స్, ఫూడ్స్ అండ్ ఇన్స్ లిమిటెడ్, లక్ష్మీ ప్రొవిజన్స్, జయా సిల్క్స్, మిల్లెట్ లడ్డూ అండ్ స్నాక్స్, వరసిద్ధి వినాయక ట్రేడర్స్, రంగా మోటార్స్, మయూర్ ఏజెన్సీస్, శ్యామ్ మోటార్స్, వేణుగోపాల్ ఆటో మొబైల్స్, సోనో విజన్, ఫ్రీజ్ పాయింట్, సాయిసంపత్ ఫ్రీజ్ పాయింట్, ఎస్.ఎస్.కంప్యూటర్స్, హెచ్‌పి కంప్యూటర్స్, రత్నం మిల్‌స్టోర్స్, గాంధి మిల్ స్టోర్స్, ఎస్‌ఎల్‌ఆర్ సైకిల్స్, టైర్ హౌస్, రవీరా సర్జికల్స్, ఎస్‌వివిఎన్ ఆప్టికల్స్, వాసు ఆప్టికల్స్, పవన్‌శేఖర్ ఆటోమొబైల్స్, స్కై సోలార్ ప్రొడక్ట్స్, మైక్రో టెక్నాలజీస్, ఇండో అమెరికన్ వాటర్ సిస్టమ్స్, స్టార్ ఇన్సూరెన్స్, లక్ష్మి హుండాయ్, జైభేరి ఆటోమొబైల్స్, బజాజ్ ఇన్సూరెన్స్ తదితర సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి, జిఎస్టి తగ్గింపు ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఈ స్టాల్స్ అన్నిటినీ కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టర్



మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టిని నాలుగు శ్లాబుల నుంచి రెండే శ్లాబులకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులు ఉపయోగించే 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18 శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీని వల్ల సామాన్య ప్రజలకు అవసరమైన ముఖ్యమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ పేరుతో నెలరోజుల పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలు నుంచి జిల్లా వరకు అన్ని స్థాయిల్లో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలకు చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తగ్గిన ధరలను వివరిస్తూ షాపుల దగ్గర కూడా బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు వద్ద కూడా ప్రత్యేక సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల సామాన్యులపై భారాలు తగ్గుతాయని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు రావడం ద్వారా, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి జాయింట్ కమిషనర్ ఎ.రవీంద్ర నాధ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జిఎస్టి పి.మహేష్ కుమార్, దీప్తి అసిస్టెంట్ కమిషనర్ బి. శ్రీనివాసులు రెడ్డి, టీమ్ మెంబర్లు ఏ.రాజగోపాల్ రెడ్డి, నాగరాజులు, నాగరాజులు, సునీల్ కుమార్, డీకే హరిప్రసాద్, ఎన్ రణవీర్, కే.భార్గవ్, పి.శోభన, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల ప్రజాసేవ.. అభివృద్ధి ప్రతీక చంద్రబాబు...

- దేశంలోనే అభివృద్ధి ఇమేజ్ కలిగిన ఏకైక నాయకుడు సీఎం
- ముఖ్యమంత్రిగా పదిహేనేళ్లు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడు
- టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపుతో నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల ప్రజాసేవా ప్రస్థానాన్ని పూర్తి చేశారని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ, తుమ్మలగుంట ఓం శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు 1995 సెప్టెంబర్ 1న తొలిసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన చంద్రబాబు నాయుడు, ఇప్పటివరకు మూడు సార్లు గెలిచి, మూడు సార్లు ఓడినా, పదిహేనేళ్లపాటు రాష్ట్రాన్ని నడిపిన అరుదైన నేతగా నిలిచారని ఆయన తెలిపారు. దక్షిణాదిలో కరుణా



నిధి, పుదుచ్చేరి రంగస్వామి తర్వాత ఇంతకాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నాయకుడు చంద్రబాబునాయుడే. ప్రస్తుత పదవీకాలం ముగిసే నాటికి వారిని కూడా అధిగమించే అవకాశం ఉంది అని తెలిపారు..

**అభివృద్ధే ఆయుధం ప్రజలే బలం**

చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం వెనుక ఉన్న కారణం ఆయన ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, పారదర్శకత, కష్టపడి పనిచేసే తీరు అని బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రజల కోసమే రాజకీయం చేయాలనే తపన ఆయనలో ఉంది. అభివృద్ధి అంటేనే ఆయనకు రాజకీయాలు. ఆ ఇమేజ్‌నే ఆయనను ప్రజల గుండెల్లో నిలబెట్టింది. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు అనే సమీకరణాన్ని ప్రజలు నమ్ముతున్నారు అని అన్నారు.

**సంకల్పంతో సాగే నాయకత్వం...**

రాజకీయాల్లో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకుని నిలబడడం సులభం కాదు. కానీ చంద్రబాబు నాయుడు దాన్ని ఒక ప్రయాణంలా స్వీకరించి ముందుకు సాగడం యువ నాయకత్వానికి స్ఫూర్తి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా మొదటి రోజున ఎంత డెడికేషన్ చూపారో, నేడు నాలుగోసారి కూడా అదే ఉత్సాహం, సమర్పణతో పనిచేస్తున్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి అనే లక్ష్యమే ఆయనకు ప్రధానమైంది అని అన్నారు.

**దైవ ఆశీస్సులు, ప్రజా ప్రేమతో ముందుకు సాగాలి**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఆయనకు శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి దివ్య ఆశీస్సులు, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి, విజయవాడ కనకదుర్గ అమ్మవారు, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృప ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం అని భాస్కర్ రెడ్డి తెలిపారు. అలాగే ముఖ్యమంత్రికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి కూడా దైవ అనుగ్రహం చేకూరాలని ఆకాంక్షించారు.

# కలత్తూరు మత్స్య కో-ఆపరేటివ్ సొసైటీ నూతన అధ్యక్షునిగా వెంగళత్తూర్ అయగవేలు ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం

తిరుపతి జిల్లా కె.వి.బి పురం మండలం, కలత్తూరు గ్రామ హరిజన మత్స్య కో-ఆపరేటివ్ సొసైటీ నూతన అధ్యక్షునిగా వెంగళత్తూర్ అయగవేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రతి ఐదు సంవత్సరాల ఓసారి మత్స్య కో-ఆపరేటివ్ సొసైటీలకు నిర్వహించు సాధారణ ఎన్నికలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మత్స్య అభివృద్ధి అధికారి బి.మధుసూదన్ ఆధ్వర్యంలో కలత్తూరు మత్స్య కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలను నిర్వహించారు.ఈ ఎన్నికలను ఎన్నికల అధికారి జే.వి.రమణ పర్యవేక్షించగా, ముఖ్యఅతిథిగా ఆయకట్టు ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ మత్స్యకార సొసైటీలో సుమారు 88 మంది సభ్యులు ఉండగా అందులో మెజార్టీ సభ్యులు పాల్గొని 9 మందితో కూడిన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అందులో వెంగళత్తూర్ అయగవేలును అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా వి.సతీష్ ,వై.రాజేష్ ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనగా నగరం.ఉదయ్ కుమార్, ఎన్. షణ్ముగం,ఆర్ముగం,ఎన్.రవి (పట్టు), అర్జునయ్య,వేలయ్య ను డైరెక్టర్స్ గా ఎన్నుకొనగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో మత్స్య అభివృద్ధి అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు అందిపుచ్చుకొని సొసైటీ సభ్యులు తమ జీవనోపాధిని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయకట్టు ప్రెసిడెంట్ మల్లికార్జున్ రెడ్డి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అయగవేలుకు మరియు కమిటీ సభ్యులకు తన ప్రత్యేక అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫిషరీస్ అసిస్టెంట్ ఎం.కుముదా మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# టపాసుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్




ప్రజాభూమి ప్రతినిధి - కోట

దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని విద్యానగర్ లో పెంచలస్వామి క్రాకర్స్ విక్రయ కేంద్రాన్ని వెంకన్నపాలెం టపాసుల విక్రయ కేంద్రాన్ని శుక్రవారం కోట తహసిల్దార్ జయ జయ రావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే మా ప్రాధాన్య అన్నారు. ప్రతి షాపు యజమాని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షాపు పరిసరాల్లో ఎటువంటి ప్రమాదకర పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యావరణ హిత పటాకులు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. షాప్ యజమాని దగ్గర లైసెన్స్ పత్రాలు, అగ్నిమాపక పరికరాలు వంటి ఉన్నాయా లేదా పరిశీలించారు. కరెంటు లేని సమయంలో అగ్ని ప్రమాదాల నివారించడానికి ఆయిల్ ఇంజన్స్ ను సిద్ధం చేసుకోవాలని దుకాణదారులను తాసిల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జయ జయ రావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, వీఆర్వో కృష్ణయ్య తదితరులు ఉన్నారు...



# జీవిత భీమా... భవితకు ధీమా

- ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన కింద చెక్ అందజేత
- భీమా పథకాల సద్వినియోగం ప్రజలకు ఆర్థిక భద్రతను కల్పిస్తుందన్న బ్యాంక్ మేనేజర్




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాలు ప్రజలకు రక్షణతో పాటు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయని పల్లం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ శివమానంది తెలిపారు. శ్రీకాళహస్తి మండలం గంగలపూడి గ్రామానికి చెందిన ధనమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వీడ్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ చిగురుపాటి కిరణ్, ఆ వివరాలను బ్యాంక్ అధికారులకు తెలియజేశారు. దాంతో నామినీ అయిన ఆమె కుమారుడు మహేష్‌కు ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన కింద రూ.2 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ భీమా పథకాలను సద్వినియోగం చేసుకుంటే అనేక ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీడ్స్ సి ఎఫ్ ఎల్ క్లస్టర్ కోఆర్డినేటర్ చెంచయ్య, శ్రీకాళహస్తి సి ఎఫ్ ఎల్ సెంటర్ కౌన్సిలర్లు కిరణ్ కుమార్, వినోద్ కుమార్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు దాడిలో నష్టపోయిన రైతులకు ఉపశమనం

### -ఎమ్మెల్యే బొజ్జల చేతుల మీదుగా నష్టపరిహారం చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట :

మండలంలోని మామండూరు గ్రామంలో ఏనుగు దాడితో పంటలకు నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రైతులకు నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు..మొత్తం 16 మంది రైతులకు రూ.2,25,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వహస్తాలతో అందజేశారు. ఏనుగులు మామండూరు పరిధిలోని మామిడి తోటలను ధ్వంసం చేయడంతో పంటలు నాశనమై రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల బాధను ప్రభుత్వం సానుభూతితో పరిగణించి తక్షణ ఉపశమన చర్యలు చేపట్టిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అటవీ శాఖతో సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..రైతులు తమ సమస్యలపై స్పందించి నష్టపరిహారం అందజేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ గా రమేష్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో వెలసిన ఉన్న శ్రీ శ్రీ కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం నూతన కార్యవర్గాన్ని ఎండోమెంట్ కమిషనర్ ప్రకటించారు. కోట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి, భారతీయ జనతా పార్టీ కోట మండలం మాజీ అధ్యక్షులు సారంగ రమేష్ బాబుతో పాటు పది మంది సభ్యులను ఎండోమెంట్ శాఖా నియమించింది. తూర్పు కనుపూర్ లోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవస్థానంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా చిల్లకూరు దశరథ రామిరెడ్డితో పాటు సారంగం రమేష్ బాబుకు కోట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు కూటమి నాయకులు, అభినందనలు తెలిపారు...

# జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు కోట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి - కోట




69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలలో భాగంగా శుక్రవారం గూడూరులోని డి.ఆర్.డబ్ల్యు కాలేజీ ఆవరణంలో నిర్వహించిన డివిజన్ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో కోట మండలం కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పాకం.సౌమ్య, వల్లం.శ్రీవిద్యలు డివిజన్ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు పాకం.సౌమ్య, వల్లం.శ్రీవిద్యలను అభినందించారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శనివారం 11, అక్టోబర్ 2025

# కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్‌గా ఖాదర్ భాషా ప్రమాణ స్వీకారం

## చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్





ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాషా, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొన్నారు. సీనియర్ కార్యకర్తగా ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి విధేయంగా ఉన్న ఖాదర్ భాషా చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల శ్రీకాళహస్తి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సాధారణ కుటుంబం నుండి ఎదిగి ఇంతటి గౌరవనీయ స్థానాన్ని పొందడం అరుదైన విషయం అన్నారు మైనారిటీలకు గుర్తింపు ఇచ్చిన బొజ్జల కుటుంబానికి ముస్లిం మైనారిటీ సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న కాలం నుంచే మా కుటుంబానికి అండగా నిలిచిన, నిజాయితీగా పనిచేసిన సీనియర్ కార్యకర్త ఖాదర్ భాషా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉంది. బ్యాంక్ అభివృద్ధికి కృషి చేసి, శ్రీకాళహస్తి ప్రజలకు లాభం చేకూరేలా పనిచేయాలి. భవిష్యత్తులో కూడా కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది అని అన్నారు.

# వయ్యాల కాంతమ్మకు నివాళులు అర్పించిన బియ్యపు ఆకర్ష్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తి ప్రముఖ సీనియర్ డాక్టర్ వయ్యాల రమణారెడ్డి తల్లి వయ్యాల కాంతమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసున్న మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి. వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో మాజీ బోర్డు సభ్యుడు మున్నా రాయల్, లక్కమనేని కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు పటాన్ ఫరీద్, మహబూబ్ బాషా, గఫూర్, ప్రకాష్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# ఎం బి యు లో స్టూడెంట్స్ కల్చరల్ ప్రోగ్రాం మోహన మంత్ర-2025..!





ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:
ఎంబీయూ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం అక్టోబర్ 10వ తేదీ నిర్వహించే విద్యార్థుల సాంస్కృతిక వేడుక మోహన్ మంత్ర కార్యక్రమాన్ని శుక్రవారం ఎం బి యు చాన్స్ లర్ ముఖ్య అతిథిగా మోహన్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రో చాన్స్‌లర్ మంచు విష్ణు మాట్లాడుతూ మోహన్ బాబు విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం స్టూడెంట్స్ కల్చరల్ ప్రోగ్రాం మోహన్ మంత్ర కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని,ఈ కార్యక్రమంలో రాష్ట్రము లోని వివిధ కళాశాలలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.కళాశాలపై నాకు ఎంత హక్కు ఉందో విద్యార్థులకు కూడా అంతే హక్కు ఉంది అన్నారు.మోహన్ మంత్ర భారతదేశంలో అత్యంత ముఖ్యమైన ఫెస్టివల్ లలోఒకటిగా గుర్తించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజు రామారావు,రిజిస్టర్ డాక్టర్ సారధితో పాటుతదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి సభ్యులుగా కరపా రెడ్డి చెంచయ్య సతీమణి కరపా రెడ్డి కవిత



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం
పెద్దలు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆశీస్సులతో నాగలాపురం మండలం పల్లి కొండేశ్వర దేవస్థానము పాలక మండలి సభ్యురాలుగా నియమితులైన కె వి బి పురం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కడప రెడ్డి చెంచయ్య సతీమణి కర్పా రెడ్డి కవిత నియమించడం జరిగింది అనంతరం ఈరోజు శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఇంకా ఉన్నతమైన పదవులు అందుకోవాలని కోరుకుంటున్నాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం కెవిబిపురం మండలం

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

## - కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
పట్టణంలోని శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వైకాపా ప్రభుత్వం అందరికీ అందుబాటులో వైద్యం అందించే దిశగా చేసిన కృషిని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ వైపు అడుగులు వేస్తుండటాన్ని ఖండించారు. ప్రజల మద్దతుతో ఈ ఉద్యమాన్ని విజయవంతం చేస్తామన్నారు. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, డాక్టర్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ శంకర్, మాజీ చైర్మన్ మధు రెడ్డి, యువజన విభాగం టౌన్ ప్రెసిడెంట్ ముని కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, రైతు విభాగం జనరల్ సెక్రటరీ వయ్యాల మనోహర్ రెడ్డి, ఫజల్, రంగయ్య, నారాయణ, శివకుమార్ యాదవ్, పులి రామచంద్ర, గఫూర్, అశ కిరణ్, ముద్దుమూడి రవి, సురేంద్ర యాదవ్, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, కుమార్, అస్లాం, మురళి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి - వ్యవసాయ అధికారి కే,షణ్ముగం



ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి కే. షణ్ముగం ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం ప్రకారం ఇక పై యూరియా, ఎరువులు పొందడానికి రైతులకు ఆధార్ కార్డు తప్పనిసరి. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పత్రాలు సమర్పించి క్యూఆర్ కోడ్ కార్డును పొందాలని సూచించారు. ఈ కార్డు ద్వారా రైతుల వివరాలు డిజిటల్‌గా నమోదవుతాయి. తద్వారా ఎరువుల సరఫరాలో పారదర్శకత ఏర్పడుతుందని చెప్పారు. స్మార్ట్ కార్డు ఉన్న వారికే ఎరువులు అందజేయబడతాయని ఎవ్వరూ చివరి నిమిషం వరకు ఆలస్యం చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు సమీపంలోని రైతు భరోసా కేంద్రం లేదా వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి స్మార్ట్ కార్డు పొందాలని సూచించారు...

# శ్రీకాళహస్తి పట్టణంలో విజిబుల్ పోలీసింగ్

## ఏరియా డామినేషన్- పట్టణ భద్రతపై దృష్టి సారించిన పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తి లో గురువారం సాయంత్రం 6 గంటల సమయం నుండి శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రధాన వీధుల్లో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ ఏరియా డామినేషన్ నిర్వహించారు. పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడం, నేర నిరోధం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సబ్ డివిజన్‌కు చెందిన సీఐలు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ముఖ్య రహదారులు, వాణిజ్య ప్రాంతాలు, బస్టాండ్ పరిసరాలు, దేవాలయ ప్రాంగణాలు మొదలైన ప్రాంతాల్లో పోలీసులు పర్యటించి ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించారు. ప్రజల భద్రత కోసం నిరంతర పహారాలు, సాయంత్రం సమయాల్లో పటిష్ట పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానాస్పద కదలికలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
- ధర్నా వద్దకు వచ్చిన ఆర్డీవో ఆరు నెలలలోపు ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి
తిరుపతి అర్బన్ మండలం పరిధిలో ఉన్న ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలోని ప్రజలకు గతంలో 2740 మందికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులుగా గుర్తించి. ఈ రాష్ట్రంలో ఈ 2740 మందికి ఎక్కడ ఇంటి స్థలాలు లేవని ప్రభుత్వమే సర్వే చేసి పట్టాలు మంజూరు చేయడం జరిగింది. పట్టాలు ఇచ్చిన తర్వాత ఒక్కరికి కూడా స్థలాలు చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలందరికీ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్లస్థలం. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయిస్తామని చెప్పి ప్రకటించారు. ప్రకటించి 18 నెలలు పూర్తయిపోతున్న ఇప్పటికీ ఇళ్ల స్థలాలు కేటాయించిన పరిస్థితి లేదని స్థానికంగా ఉన్నటువంటి ప్రజలందరికీ స్థానికంగానే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శుక్రవారం తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి ఇరువురు మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి. పాలకులు మారుతున్నారు. ప్రజల యొక్క స్థితిగతులు మాత్రం ఏమాత్రం మారడం లేదని అన్నారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలను ఊరించి ఊరించి స్థలాల ఇవ్వకుండా ఇల్లు కట్టించకుండా పేదలను మోసం చేశారని ప్రశ్నించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నైనా పేదల గురించి పట్టించుకుని పేదలకు న్యాయం చేస్తారని అనుకుంటే అధికార పార్టీ జెండాలు మోసిన వాళ్లకు, తెలుగుదేశం పార్టీకి పనిచేసిన వాళ్లకు తప్ప ఇంకెవరి గురించి పట్టించుకునే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదని ఎద్దేవ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2024 లో ఎన్నికలకు మునుపు స్థానికంగా ఉన్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని తిరుమల నగర్ పంచాయతీ పరిధిలోని తుడా క్వార్టర్స్ వద్ద ఉన్న సర్వేనెంబర్ 195/2, సర్వేనెంబర్ 195/4 లో 41 ఎకరా ప్రభుత్వ భూమిలో స్థానికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటం సందర్భంగా అప్పటి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన పులివర్తి నాని మన ప్రభుత్వం అధికారులకు వస్తుంది. రాగానే ఈ స్థలంలోనే స్థానికులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని నమ్మబలికారు. ఎన్నికల తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత 100 రోజుల విజయోత్సవ సభను మంగళం హైస్కూల్లో ఏర్పాటు చేసిన సందర్భంగా సిపిఎం బృందం వెళ్లి కలిస్తే తుడా క్వార్టర్స్ వద్ద ఉన్న భూమిలోనే స్థానిక ప్రజలకు ఎన్టీఆర్ గృహాలు కట్టి ప్రజలందరికీ ఇస్తామని దాదాపు 1000 మంది సమక్షంలో హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చి 15 నెలలు పూర్తవుతున్న స్థానికంగా ఉన్న పేదలకు ఏ ఒక్కరికి సెంటు జాగా కూడా ఇవ్వలేదని వాళ్ల పార్టీకి పనిచేసినటువంటి కార్యకర్తలకు ఆక్రమించుకోవడానికి స్థలాలు ఇచ్చారు తప్ప, స్థానికంగా నిజమైన అర్హుడికి పేదవాడికి ఒక్క ఫ్లాట్ కూడా కేటాయించలేదన్నారు. మంగళం ప్రాంతంలో అనేక ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని. కబ్జాదారులు ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకునే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఈ పోరాటం ఆగదని సిపిఎం పార్టీ పేదలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ధర్నా కార్యక్రమం వద్దకు ఆర్డిఓ గారు విచ్చేసి ఐదవ తుడా క్వార్టర్స్ దగ్గర ఇచ్చిన హామీ మేరకు అర్జీలు ఇచ్చిన వారందరివి పరిశీలన చేసి ఆరు నెలల లోపు వీలైనంత తొందరలో ఇంటి స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తానని పేదలందరి సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. ఆర్డీవో గారిచ్చిన హామీతో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, నేతలు ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎం నరేంద్ర, ఎం జయంతి, మునిరత్నం, మోదిన్, చల్లా చిన్న వెంకటయ్య, బాదుల్లా, లోకయ్య, హామీద్, వెంకటేష్, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

# తుడా పర్మిషన్ లేకుండా భవనాల నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం





ప్రజాభూమిప్రతినిధి – తిరుపతిరూరల్ (శ్రీనివాసపురం)

తిరుపతి రూరల్ మండలంలోని శ్రీనివాసపురం పంచాయతీలో ఆకాశాన్ని అంటుతున్న భవనాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తుడా (తుడా) అనుమతి లేకుండా వేగంగా జరుగుతున్న ఈ నిర్మాణాలకు పంచాయతీ ఇప్పటికే మూడుసార్లు నోటీసులు జారీ చేసిన పనులు మాత్రం ఆగలేదు అని స్థానికులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ అక్రమాలు పెరుగుతున్నాయి అని స్తానికులు ఆరోపణలు చేస్తున్నారు. ఎవరి మద్దతుతో ఇలా జరుగుతుందో విచారించాలి అని ప్రజా భద్రతా ప్రమాణాలను లెక్కచేయకుండానే కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఈ ప్రాంతం పై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియమాలు పేదలకు మాత్రమేనా..?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పెద్దల ఆశ్రయం ఉందా..? లేక అధికారుల మౌనం మద్దతా..? అన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా భద్రతా ప్రమాణాలు పక్కనబెట్టి, ప్రతి రోజూ కొత్త అంతస్తులు పైకి ఎగబాకుతున్నాయి.

**తుడా అధికారులు, పంచాయతీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.**

రోజురోజుకీ కట్టడాలు ఆకాశాన్ని అంటుతున్న దాని అడ్డుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తుంది. అస్సలు బాధ్యులు ఎవరు? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా ఏర్పడింది. తుడా, పంచాయతీ అధికారులు ఇరువురు ఒకరిపై ఒకరు చెప్పుకోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలకు బాధ్యులైన వారిపై విచారణ జరపాలి అని భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

# జీఎస్టీ 2.0 ఎగ్జిబిషన్‌కు అనూహ్య స్పందన

- తగ్గిన పన్ను రేట్లు.. వినియోగదారుల్లో ఉత్సాహం
- తిరుపతి శిల్పారామంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు 2.0లో భాగంగా తగ్గిన పన్ను రేట్లతో వస్తువుల ధరల్లో తగ్గుదల వినియోగదారుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఈ నేపథ్యంలో తిరుపతి శిల్పారామంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జీఎస్టీ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభించింది. శుక్రవారం ఎగ్జిబిషన్‌ను తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లు కలిసి ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో వంటింటి సామాన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, కార్లు, స్కూటర్లు, సోలార్ పరికరాలు తదితర విభాగాలకు చెందిన 30కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రతి స్టాల్‌లో తగ్గిన జీఎస్టీ రేట్లు, వాటి వల్ల వస్తువుల ధరల్లో వచ్చిన వ్యత్యాసం వివరించారు.

ముఖ్యంగా మహిళా వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని తగ్గిన ధరలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని రీజనల్ జీఎస్టీ ఆడిట్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయ అడిషనల్ కమిషనర్ కే. నాగేంద్ర పరిశీలించారు. వారు వ్యాపారస్తులు, మహిళా వినియోగదారులతో మాట్లాడుతూ మార్కెట్లో తగ్గిన పన్ను రేట్లు సరిగ్గా అమలు అవుతున్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ రాజు, రాష్ట్ర నాయకులు కే.వి. చౌదరి, వాసవి ఏజెన్సీ అధినేత ఏ.వి. రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు, మహిళలపై నేరాలు అవగాహనతోనే అరికట్టాలి : సిఐ గోపి




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

బాల్యవివాహాలు, మహిళలపై నేరాలు అవగాహనతోనే అరికట్టొచ్చని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ గోపి అన్నారు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో బాల్యవివాహాలు, చిన్నపిల్లలు మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. సమాజంలో మహిళల భద్రత, చిన్నారుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు సూచించారు.

# తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సందర్శన

-ఆర్.సి.ఎస్ ఇన్చార్జ్ బి.నందకిషోర్



ప్రజా భూమి ప్రతినిధి – తొట్టంబేడు

తంగెళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని పీ.ఏ.సీ.ఎస్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్.సి.ఎస్ ఇన్చార్జి బి.నంద కిషోర్, తదితరులు సందర్శించారు. తిరుపతిలో సదస్సుకు హాజరైన వీరు చివరి రోజు తంగెళ్లపాలెం పీ.ఏ.సీ.ఎస్ కు వెళ్లారు. అక్కడి వ్యాపార లావాదేవీలను, ఈకేవైసీ నమోదు, రుణ పంపిణీ, హార్డ్వేర్ కిట్లు తదితరాలను పరిశీలించారు. టెక్నాలజీ వినియోగం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగవర్దన, డి.సి.ఏ.ఓ.కె. బ్రహ్మానంద రెడ్డి, డి.ఎల్.సి.ఓ జె.సురేష్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.నాగభూషణం, సంఘ అధ్యక్షులు బి.భాస్కర్, సంఘ సీఈవో పి.చిరంజీవి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# వరల్డ్ మెంటల్ హెల్త్ డే లీగల్ సర్వీస్ అవగాహన సమావేశం




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని చెప్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఓల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ప్రతి రోజు ఉదయం తప్పని సరిగా వ్యాయామం చేయాలని సూచించారు మానసిక వ్యాధులు ఉండేవాళ్లు మనో ధైర్యంతో ఉండాలని ఈరోజు యువత తీవ్రమైన మానసిక ఒత్తిడితో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ప్రధానంగా సెల్ఫోన్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు చిన్నతనం నుండే పిల్లలు అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతయ్య, లాయర్లు, గోపికృష్ణ ఉమాశంకర్, కోటేశ్వరరావు మెహబూబ్ భాష, హెచ్ఎం భారతి విద్యార్థులు పాల్గొన్నారు...

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టీటీడీ బోర్డు సభ్యుడు దర్శన్ శుక్రవారం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు ఆయన తిరుపతిలోని అదనపు ఈవో బంగ్లాలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీ అందజేశారు.

# కుమ్మరపాలెం గ్రామం నందు గ్రామ సభ నిర్వహించిన ఎంపీడీవో నవీన్

ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం కుమ్మరపాలెం గ్రామం నందు సర్వే నంబరు 16 లో ఉన్న 27.06 ఎకరాలకు సంబంధించి గ్రామస్తుల మధ్య వస్తున్న వివాదాలను పరిష్కరించుట కొరకు కుమ్మరిపాలెం గ్రామం నందు ఈరోజు గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభ నందు తాసిల్దార్ చిట్టమూరు వారు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామస్తులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. లేని పక్షంలో గ్రామస్తులు ఇబ్బందులు పడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్గా పద్మనాభ రాజు





నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి – నాగలాపురం

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసి ఉండు శ్రీ సర్వ మంగళ సమేత శ్రీపల్లి కొండేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి సభ్యులను దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ప్రభుత్వ జీవో నందు పాలక మండలి సభ్యులుగా 11 మంది సభ్యులకు గా ను పదిమంది సభ్యుల పేర్లు ప్రకటించారు. ఓసి బ్రాహ్మణ క్యాటగిరి కి చెందిన సభ్యుని స్థానం ఖాళీగా ఉన్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. కాగా ఆలయంలో ప్రధాన అర్చకులుగా కొనసాగుతున్న కార్తికేస గురుకుల్ ను ఎక్స్ అఫీషియో సభ్యునిగా నియమించారు. డి.పద్మనాభ రాజు ధర్మకర్తల మండలి చైర్మన్గా శుక్రవారం మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 8 మంది పి.హంస, కె.శ్రీనివా సులు,బి.జయంతి, ఎస్.దేవి, కె.కవిత, కె.నెల్సన్ మండేలా, ఎ.హేమంత్ కుమార్, డి.నాగభూషణమ్మలుపాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.చివరివరకు ఆలయ చైర్మన్ పదవికి రేసులో ఉన్న కృష్ణయ్యయాదవ్‌ను సభ్యునిగా నియమించినా ప్రమాణ స్వీకారానికి గైర్ హాజరు కావడం గమనార్హం. చైర్మన్, సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యుని చేత ఆలయ ఇవో లతా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకమండలి ఆలయంలో సర్వదేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈవో ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. అర్చకులు ఆశీర్వచనాలు పలికి దీవించారు.

# సీఎంఆర్ కంపెనీలో అగ్నిప్రమాదం



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

ఏర్పేడు మండలం కేంద్రంలోని చింతలపాలెం టోల్గేట్ దగ్గర సీఎంఆర్ అల్యూమినియం కంపెనీలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదం మండల టిడిపి నాయకులు అల్యూమ్ సీఎంఆర్ కంపెనీకి చేరుకొని అగ్ని ప్రమాదం సంబంధించిన కారణాలు పోలీసు అధికారులకు తెలియజేశారు. షార్ట్ సర్క్యూట లేక హెవీ హీటింగ్ వలన సంభవించిందా అనే కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో కొందరు కార్మికులకు చిన్న చిన్న దెబ్బలు తగలడం వలన దగ్గర్లో ఉన్న హాస్పిటల్ కి తరలించడం జరిగింది ప్రాణ నష్టం ఎటువంటిదో లేదని తెలియజేశారు. అగ్ని ప్రమాదం ఏ విధంగా జరిగింది అనేది పూర్తి సమాచారం పరిశీలించి తెలియజేస్తామని తెలిపారు...



# సుప్రీంకోర్టులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి భారీ ఊరట


- ముందస్తు బెయిల్ మంజూరు
- ఏపీ ప్రభుత్వం, సిట్ అధికారులకు నోటీసులు



ప్రజాభూమిప్రతినిధి – చంద్రగిరి

ఏపీలో కూటమి ప్రభుత్వం చేపట్టిన లిక్కర్ స్కాం దర్యాప్తులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయనే ఆరోపణల మధ్య, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి సుప్రీంకోర్టు భారీ ఊరట కల్పించింది..అక్రమ లిక్కర్ కేసులో 39వ నిందితునిగా తన పేరును చేర్చిన సిట్ అధికారుల చర్యలపై ముందస్తు బెయిల్ కోసం మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ఈనెల 7న ఆయన పిటిషన్‌ను కొట్టివేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.. తనకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన వాదించారు. మోహిత్‌రెడ్డి తరఫున న్యాయవాదులు సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం, సిట్ తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్గి, సిద్ధార్థ్ లూత్రా, సిద్ధార్థ్ అగర్వాల్ లు హాజరై ఎట్టి పరిస్థితుల్లోనూ ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని వాదించారు. రెండు వైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అరెస్టు చేయవద్దని ఆదేశిస్తూ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అదేవిధంగా ఏపీ ప్రభుత్వం, సిట్ అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది..దీంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి తాత్కాలికంగా భారీ ఊరట లభించినట్లైంది.

# ముఖ్యమంత్రిని ఎమ్మెల్సీ కలిసిన బల్లి కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమిప్రతినిధి – వెంకటాచలం

వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలోని విశ్వసముద్ర బయో-ఇథనాల్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం ఇల్లు పాడు నుండి రోడ్డు మార్గాన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ స్థలానికి చేరుకొని కార్యక్రమానికి హాజరయ్యారు.

ప్రజాభూమి

తూర్పుగోదావరి 

శనివారం , 11 అక్టోబర్, 2025

## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.

ం

ప్రజాభూమి,రామచంద్రపురం.



సోలార్ విద్యుత్ ద్వారా వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, పి యం సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలన మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక చింతపల్లి సూరన్న నగర్లో పీఎం సూర్య ఘర్ పథకం కింద పొనగల దానియేలు గృహానికి ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ప్రతి ఇంటికి అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒక కిలో వాట్ అయితే రూ.30 వేలు, రెండు కిలోవాట్ల విద్యుత్ కు రూ.50 వేలు మూడో కిలోవాట్ల విద్యుత్తు కు రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నాయని చెప్పారు. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రూ.20 వేలు, ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలను అందిస్తుందని, ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడంతో కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. ఒక యూనిట్ కు రూ.2.90 పైసలు వినియోగ దారులకు విద్యుత్ శాఖ చెల్లిస్తుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయంలో సైతం సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు రామచంద్రపురంలోని పలు వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్లు డ్రైన్లు నిర్మాణం కోసం పలు వార్డుల్లో పర్యటించి ఒక నివేదిక తయారుచేసి అందిస్తామన్నారు. ఈ నివేదిక ద్వారా అభివృద్ధి పనులుకు నిధులు మంజూరు చేసేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవలా నానాజీ, కంచుమర్తి బాబురావు, యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో"ఆయుర్వేద వైద్య శిబిరం"

ప్రజా భూమి గండేపల్లి.



ఆదిత్య విశ్వవిద్యాలయం యూత్ రెడ్ క్రాస్ యూనిట్ ఆధ్వర్యంలో "ఆయుర్వేద వైద్య శిబిరం వి జ య ం వ ం త ం గా నిర్వహించబడిందని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి తెలియజేసారు. ఈ శిబిరం బోధకులు మరియు బోధనేతర సిబ్బంది కి ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడింది.ఈ ఆరోగ్య శిబిరం లో పిళ్ళయార్ ఆయుర్వేద వైద్యశాల, విజయవాడ నుండి ప్రముఖ వైద్య నిపుణులు డా. గ్రంధి సత్య ప్రశాంత్, ఎం.ఎస్ (ఆయు) ప్రధాన అతిథిగా పాల్గొని, విశ్వవిద్యాలయం సిబ్బందికి వ్యక్తిగత ఆరోగ్య సలహాలు, ఆయుర్వేద పద్ధతిలో జీవనశైలి మార్పులు, మరియు ఆరోగ్య పరిరక్షణ మార్గదర్శకాలు అందించారు.ఈ వైద్య శిబిరం లో రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, బిఎమ్ఐ (బిఎంఐ ), నాడీ పరీక్షలు వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్. డా. ఎ. రమేష్, ప్రో వైస్ చాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. కిషోర్, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ కోఆర్డినేటర్.పి. శివ కుమార్, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు తరలించే నాటికి పునరావాసం పరిహారం ఇవ్వాలి సిపిఎం ...

కూనవరం ప్రజాభూమి

పోలవరం ముంపు ప్రాంతంలో ఉన్న 18 సంవత్సరాలు సంవత్సరంలో నిండిన యువతీ యువకులకు పోలవరం పునరావాసం పరిహారం ఇవ్వాలని అట్టి సమస్యపై నేటికీ మండలం నుండి సుమారు 600 మంది యువతీ యువకులు పోలవరం ఆర్ అండ్ ఆర్ లో పిడిఎఫ్ లో పేర్లు వచ్చే విధంగా చూడాలని వారు అన్నారు , పోలవరం కట్ ఆఫ్ డేట్ 20అక్టోబర్ 22వ సంవత్సరం కారణంగా అనర్హులుగా నిర్ధారించబడి యువకులు యువతులు మానసిక శోభ అనుభవిస్తున్నారని ఈ ప్రాంతంలో కనీసం నివాసం కూడా లేని అనర్హులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో పేర్లు ఉండటం ఇతర రాష్ట్రాల వారి పేరు సైతం పోలవరం ప్యాకేజీ లో పేర్లు రావడం తాత తండ్రుల కాలంగా ఇదే ప్రాంతంలో నివాసం ఉండి ఇక్కడే పుట్టి చదివిన వారి పట్ల ప్రభుత్వాలు తీవ్ర వివక్ష చూపడం తగదని 2013 చట్ట అనుగుణంగా తరలించే నాటికి యువత యువకులకు పునరావాసం పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం పాలిస్తున్న పెద్దలు వారి పిల్లలకు అన్ని విధాలైన సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వ పెద్దలు ఈ ప్రాంతంలో పోలవరం పేరుతో సర్వస్వం త్యాగం చేస్తున్న నిర్వాసిత యువత యువకులకు తీవ్ర అన్యాయం చేయడం దారుణమని ఈరోజు స్థానిక సచివాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ లేని కారణంగా స్థానిక విఆర్ఓకి దరఖాస్తు ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కూనవరం పట్టణ సిపిఎం కార్యదర్శి కొండ ఈశ్వర్లు మాట్లాడుతూ పునరావాసం పరిహారం కల్పించే వరకు పోరాటాం కొనసాగిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తెలగని నాగరాజు గడ్డిపాటి షణ్ముఖరావు జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మండల కార్యదర్శి బాబు బొర్రయ్య తాళ్లూరు శ్రీనివాసరావు నోముల సత్యనారాయణ బత్తుల ఉదయ్. సతీష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌సీఏపీ కింద ఆర్ఎమ్‌సీ పనుల పురోగతిపై సమీక్ష

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సమావేశం

### ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహంపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం- కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం (డిస్ట్రిక్ట్ లెవెల్ ఇంప్లీమెంటేషన్ కమిటీ మీటింగ్ ) జిల్లా కలెక్టర్ ఛాంబరులో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ ( ఎన్ సీఏ పి ) కింద రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పనుల స్థితిని సమీక్షించారు.

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గత సంవత్సరం ఆమోదించిన పనులను 100 శాతం పూర్తి చేయాలని, వాటికి సంబంధించిన వినిమయ ధ్రువపత్రం ( యుటిలైజేషన్ సర్టిఫికెట్ ) తక్షణం సమర్పించాలనీ అధికారులను ఆదేశించారు. వాయు కాలుష్య స్థాయులు తగ్గినట్లు డేటా సూచిస్తున్నప్పటికీ, ఇంకా స్థిరమైన ఫలితాల కోసం సమగ్ర చర్యలు కొనసాగించాలని సూచించారు.మొత్తం 7.32 కోట్లతో చేపడుతున్న గ్రీనింగ్ కారిడార్ల అభివృద్ధి పనులు, పెద్ద మొక్కల నాటకం, అలాగే అకిరా మియావాకి మోడల్ మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వాయు నాణ్యతను మెరుగుపరిచే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇతర జిల్లాల్లో అమలు చేసిన సక్సెస్ స్టోరీల ఆధారంగా నివేదిక సమర్పించాలని, వాటి అమలుతో వాయు కాలుష్యాన్ని మరింతగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ, "ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నిర్వహణను మరింత క్రమబద్ధంగా చేపట్టాలి. 2030 నాటికి మొత్తం వాహనాల్లో కనీసం 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా లక్ష్యాన్ని సాధించాలి." అని సూచించారు. ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను సిఎన్‌జీ మోడ్‌కి కన్వర్ట్ చేసే చర్యలు వేగవంతం చేయాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్న వాహనాల గణాంకాలు ఇవ్వాలని, 8 ఏళ్ల కాలం దాటిన వాటి వివరాలు సంబంధించిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎలెక్ట్రిక్ వాహనాలు వలన జరిగే మేలు వివరాలు తెలియ చెయ్యాలని, అందుకు అనుసరించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. తదుపరి సమావేశం నాటికి ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ప్రణాళికలు, పనుల పురోగతిని వివరించారు.ఈ సమావేశంలో పిసిబి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం.వి.ఎస్. శంకర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, ఆర్ఎమ్‌సీ ఎస్ఈ పి. రీటా, ఆర్ఎమ్‌సీ డీఈ కే. లోవరాజు, కన్సల్టెంట్ ఏ. కోమలి, ఏఎంవీఐ సి.హెచ్. సంపత్ కుమార్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుయ్యేరులో సత్తెమ్మ తల్లి ఆలయ పున: ప్రతిష్టకు విశేష పూజలు

### -వందలాది సౌభాగ్య స్త్రీలచే కుంకుమ పూజలు

### -గ్రామంలో 7 నుంచి 11వరకూ పలు కార్యక్రమాలు

ప్రజాభూమి,కాజులూరు.




కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలోశ్రీచోడిశెట్టి వారి సత్తమ్మ తల్లి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గత 7 వ తేది నుండి పలు శాంతి కార్యక్రమాలు వందలాది మంది భక్తులు నడుమ వేద పండితులతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఇందులో బాగంగా శుక్రవారం ఉదయం సౌభాగ్య స్త్రీలచే సాముహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కుంకుమార్చనలో పాల్గోన్న వారు కేవలం పూజ సామగ్రి తెచ్చుకోగా అభిషేకం సామాగ్రిని ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.శుక్రవారం

ఉదయం గవ్యాంతమార్జనలు పునఃపూజలు- ధాన్యాధివాసాంగ బింభోద్వాసన-ప్రాతరౌపాతన దిగ్ధవతా బలిహరణ "సౌభాగ్య స్త్రీలనే సామూహిక కుంకుమార్చన" ప్రసాద వితరణ అలాగే సాయంత్రం బింబశుద్ధి సమస్త దేవతాహ్వానార్ధం తాలాన సంచశయ్యా దివాసం త్రికుండముల యందు అంగ ప్రత్యంగ దీక్షా- కళాహోమములు- దిగ్దేవతా బలిహరణ ప్రసాదవితరణతో ముగిసింది . శనివారం ఉదయం గవ్యాంతమార్జనలు ,పేరపూజ నవరత్న వ్యాసము, గర్తవ్యాసముతో ప్రారభమై 9-07 నిముషాలకు యంత్రం మరియు ఘటం ప్రతిష్ట జీవన్యాసములు,కుంభం పోయుట ,గోదృష్టి, మాకూష్మాందచ్ఛేదన, మహాపూర్ణాహుతి, ఆచార్యపూజ,అగ్ని ప్రదక్షిణం,దీక్షావిరమణ మహాదాశీర్వచనతో పండిత సత్కారములు అమ్మవారి ప్రదము దరపణం తదితరు కార్యక్రమాలు చేపట్టనున్నారు .ప్రతిష్ట రోజు శనివారం అమ్మ వారి కి నివేదన గా 9 లేదా,11 గాని, 21 గానీ భక్తులు బూరెలు తీసుకు రావాలని అలాగే ప్రతిష్ట అనంతరం అఖండ అన్న సంతర్పణ జరుగుతున్నట్లు యావన్మంది ఈ కార్యక్రమాలలో పాల్గొని, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు తీసుకుని, శ్రీ సత్తమ్మ తల్లి అమ్మ వారి కృపకు పాత్రులు క్షాలని సత్తమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ ఈసందర్భంగా పేర్కొంది .

## జీఎస్టీ 2.0 ద్వారా గిగ్ ఎకానమీ అండ్ ఉద్యోగ అవకాశాలు

### -అక్టోబర్ 13న అవగాహన కార్యక్రమం

### - జిల్లా జాయింట్ కలెక్టర్, జీఎస్టీ నోడల్ అధికారి వై మేఘా స్వరూప్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అక్టోబర్ 13న సోమవారం ఎంప్లాయిమెంట్ ఇంట్రెప్రెనేర్షిప్ ఈ కామర్స్, ఈ కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుజి ఎస్ టి జిల్లా నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్

శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో గిగ్ వర్కర్లకు, రిటైల్, ఈ-కామర్స్, ఆటోమొబైల్, గృహ సేవలు, వ్యవసాయం, హాస్పిటాలిటీ రంగాల్లో కొత్త ఉద్యోగ, వ్యాపార అవకాశాలు, జీఎస్టీ 2.0 ద్వారా వచ్చే సౌకర్యాలు వివరించనున్నట్లు తెలిపారు. రిటైల్ అండ్ ఈ-కామర్స్‌లో 12 శాతం నుండి 5 శాతం జి ఎస్ టీ తగ్గింపు లేదా పూర్తి మినహాయింపు కారణంగా డెలివరీ భాగస్వాములు, ప్యాకర్లు, డిజైనర్లకు కొత్త అవకాశాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై 5 శాతం జి ఎస్ టీ ఇతర వాహనాలపై 18 శాతం జి ఎస్టీ కారణంగా రైడర్లు, డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. గృహ సేవలపై పన్ను తగ్గింపు, కంపోజిషన్ స్కీమ్ ద్వారా క్లీనర్లు, ఎలక్ట్రిషియన్లు, బ్యూటీషియన్లు, వంటవాళ్లకు ఆన్‌లైన్ వ్యాపార అవకాశాలు లభిస్తున్నాయి. వ్యవసాయం %౬% ఆహారం రంగంలో 0%-%5 శాతం జి ఎస్ టీ కారణంగా ఫార్మ్ సహాయకులు, ఆహార ప్రాసెసర్లు, డ్రోన్ సర్వీసులలో కొత్త అవకాశాలు ఏర్పడాయి. హాస్పిటాలిటీ రంగంలో హోటల్స్, రవాణా, ఈవెంట్ మేనేజ్‌మెంట్ పై జి ఎస్ టీ తగ్గింపు వలన వంటవాళ్లు, పర్యాటక మార్గదర్శకులు ప్రోత్సహించబడ్డారు. జీఎస్టీ 2.0 సౌలభ్యాలతో గిగ్ ఎకానమీ శక్తివంతం అవుతోంది. స్వతంత్రంగా తమ నైపుణ్యాలను వినియోగించి ఉపాధి, ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానికులు కొత్త ఆర్థిక అవకాశాలను గరిష్టంగా వినియోగించ గలుగుతారన్నారు.

## గొల్లపాలెంలో మండలస్థాయి క్రీడాకారులు ఎంపిక



ప్రజాభూమి,కాజులూరు.

ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ కాజులూరు మండల స్థాయి బాలికల సెలక్షన్స్ ,టోర్నమెంట్ గొల్లపాలెంలో జిల్లాపరిషత్ పాఠశాల నందు నిర్వహించారు.ఈటోర్నమెంటుని పాఠశాల హెచ్ ఎం సుశీలా మణి ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యా యులు, మహిళా పీడీ లను వేదిక మీదకు ఆహ్వానించారు.మండల పరిధిలో 9 ఉన్నత పాఠశాల ల నుండి సుమారు 150 మంది బాలికలు ఈటోర్నమెంట్లో పాల్గొన్నారు.ఎంపిక అయిన క్రీడాకారిణిలు వచ్చే వారం కాకినాడలో జరిగే డివిజన్ స్థాయి సెలక్షన్లో పాల్గొంటారని మండలస్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జి.సునీల్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమం లో పీడీ లు ఇమ్మాన్యేల్ రాజ్,ఆర్ అప్పారావు, టిఎస్విఆర్ మూర్తి, జయ లక్ష్మి, ఎన్ శ్రీను, జగదీశ్, రాజ్య లక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు ధన లక్ష్మి, ప్రమీల, ప్రసాద్, గంగరాజు, భాను, దుర్గా రత్నం , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో 70 పశువులకు టీకాలు



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రామచంద్రపురం పశుసంవర్ధక ఏ.డి డాక్టర్ ఓ.రామకృష్ణ పర్యవేక్షణలో పశుసంవర్ధక సహాయకురాలు టి.నాగ మల్లీశ్వరి సిబ్బందితో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న 70 పశువులకు గాలికుంటీ నిరోధక టీకాలు వేసినట్లు పశుసంవర్ధక సహాయకురాలు నాగ మల్లీశ్వరి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్తివెంటి పాఠశాలలో జీఎస్టీ తగ్గింపుపై విద్యార్థులకు అవగాహన




ప్రజాభూమి,రామచంద్రపురం.

కృతి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం నందు జీఎస్టీ 2.0 ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ వల్ల వచ్చే ఆర్థిక సంస్కరణలు ప్రయోజనాలు విద్యార్థులకు వివరించారు. శుక్రవారం "పరిశ్రమ ,వ్యాపారం, సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలు నూతన ఆవిష్కరణలు సంస్థలు మరియు ఉద్యోగితులపై నూతన జీఎస్టీ 2.0 ప్రభావం" అనే అంశం మీద సెమినార్ నిర్వహించారు. ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ కాకినాడ బి.ఎస్. సీతాపతి విద్యార్థులును ఉద్దేశించి, జీఎస్టీ ప్రారంభానికి ముందు, ప్రారంభించిన తర్వాత మరియు ప్రస్తుతం వచ్చిన నూతన సంస్కరణలు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎకనామిక్స్ అధ్యాపకులు బి.రవికుమార్, కామర్స్ అధ్యాపకులు ఆర్.వెంకటేశ్వర్లు ,జి.ఎస్. దుర్గారావు, జే. రాజేష్, హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎన్వి. రమణ , పాల్గొన్నారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రంగవల్లి నగర్ లో ఉంటున్న నిరుపేద(ఎస్టీ ఎరుకుల) కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు పంపిణీ

ప్రజా భూమి, జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామం రంగవల్లి నగర్ లో శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు- కూలి సంఘం ఆధ్వర్యంలో ఎస్టి ఎరుకల నిరుపేద కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రైతు- కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు చేతుల మీదుగా 25 కేజీలు చొప్పున బియ్యం బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్ణాకుల మాట్లాడుతూ పార్టీ సాధించిన భూముల్లో ఈ ఎరుకల కుటుంబాలకు చెందిన ప్రజలు చిన్నచిన్న పూరి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రధానంగా ఎస్టి కుటుంబాల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని వేల కోట్లు రూపాయలు ప్రతి సంవత్సరం కేటాయిస్తుందని చెప్పుకుంటున్నారు తప్ప ఆ నిధులు,ఆ ఫలాలు ఇలాంటి నిరుపేదలకు అందడం లేదని ఆయన విమర్శించారు. ఈ రంగవల్లి నగర్ కాలనీలో దశాబ్దాల కాలం నుండి నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బిసి ఓసి మైనార్టీ 300 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని వాళ్లకు రోడ్లు,మంచినీరు, స్కూలు,అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు.రోడ్లు ,కరెంటు, మంచినీరు, కాలువ మొదలగు మౌలిక సౌకర్యాలు వారి సొంత సొమ్ము కొంత ,పార్టీ సొమ్ముతో ఏర్పాటు చేసుకున్నారు తప్ప ప్రభుత్వాలు స్పందించిన పాపన్న పోలేదని ఆయన అన్నారు .తక్షణమే ఐటిడిఏ స్పందించి ఇక్కడున్నా ఎస్టీ కులాల వారిని గుర్తించి వాళ్ళ అభివృద్ధికి ,వాళ్ళ పిల్లల అభివృద్ధికి తోడ్పడతారని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్, పిఓడబ్ల్యు స్త్రీ

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677

## టెండర్లను రద్దు చేసి.... కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి

### -మున్సిపల్ కమిషనర్ ను కోరిన న్యాయవాది గోవిందరాజులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు కాంట్రాక్టర్లు వేసిన టెండర్లను రద్దుచేసి... ఆ ఇద్దరిని బ్లాక్ లిస్టులో పెట్టాలని న్యాయవాది గోవిందరాజులు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కోరారు. శుక్రవారం న్యాయవాది గోవిందరాజులు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ను కలిసి ఈ విషయంపై సమగ్ర ఆధారాలతో కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం గోవిందరాజులు మాట్లాడుతూ, హిందూపురపాలక సంఘంలో అభివృద్ధి పనులు చేపడుతున్న ఇద్దరు కాంట్రాక్టర్ల లపై ఇప్పటికే లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. హిందూపురం పురపాలక సంఘంలో వై.ప్రభాకర్, కే బాలాజీ కాంట్రాక్టర్లు పరిగి రోడ్డు పంప్ హౌస్, డబ్ల్యూటిపి పంప్ హౌస్ లో మోటారు స్పేర్ పార్ట్స్, ఇతర పరికరాలు సరఫరా చేయడానికి, నీటి సరఫరా నిర్వాహణలో భాగమైన హెచ్ డి పి ఈ ఫిట్టింగ్స్ అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేయడంలో, పట్టణంలోని పులమతి రోడ్డు లో సీసీ కాలువలు కల్వర్టు నిర్మాణ పనులు, పట్టణంలోని శ్రీనివాస ఐటిఐ కళాశాల వద్ద నూతనంగా గార్బేజ్ ట్రాన్స్ ఫార్మర్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం, డిఎల్ రోడ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సీసీ కాలువల నిర్మాణం, 21వ వార్డులో బిందెల ఫ్యాక్టరీ సమీపంలో నిర్మాణం చేసిన మురుగు కాలువ, ఎం ఆర్ ఎఫ్ షెడ్ కొరకు ప్రహరీ గోడ నిర్మాణ పనులు తదితర వాటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటికైనా ఆయాకాంట్రాక్టర్లపై అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే ప్రజాధనాన్ని పరిరక్షించడానికి కోసం ఉన్నత న్యాయస్థానాలకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్





ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రానికి సమీపంలోని కంచి సముద్రం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని బీసీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం సాయంత్రం లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటగదిని పరిశీలించారు. కూరగాయలను మరింత నాణ్యతగా ఉండే విధంగా జాగ్రత్త వహించాలని సూచించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి అందులోని స్టాక్ ను ఆరా తీశారు. హాస్టల్ గదులను పరిశీలించారు. హాస్టల్ సిబ్బందితో మెనూ ప్రకారం నాణ్యతగా భోజనాన్ని విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పని సిబ్బందికి తెలిపారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. చదువుపై ఆరా తీశారు. తరగతులకు క్రమం తప్పక వెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులు సాధించాలని పేర్కొన్నారు. చదువే జీవితానికి మూలమని హితబోధ చేశారు. ఏ లక్ష్యంతో ఇక్కడికి వచ్చారో లక్ష్యసాధనపై మనసు లగ్నం చేయాలని పేర్కొన్నారు. హాస్టల్లో ఎలాంటి వివాదాలకు తావివ్వకూడదని ఆదేశించారు. సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వీఆర్వో గంగ రత్నమ్మ , హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగుతులు!

### -ప్రతిభ ఉపాధ్యాయులకు సన్మానం- డియివో చే అధికారులకు ప్రశంస





ప్రజాభూమి, హిందూపురం

గత 8 రోజులుగా బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 మెగా డియస్సి నూతన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. శుక్రవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, డివైఇ ఒ రెడ్డప్ప, ఏయంవో మాలిక్, మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, శేషాచలం, ప్రసన్న లక్ష్మి, బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ పరిటాల చంద్రమోహన్, భారత్ విద్యా సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల్లో ప్రతిభ కనబరచిన నూతన ఉపాధయ్యాయులను, శిక్షణ ఇచ్చిన యస్ ఆర్ లను గోల్డన్ వ్యాలీ సంస్థచే సన్మానించి మెడల్స్, ప్రశంసా పత్రాలను అందించారు. అదేవిధంగా శిక్షణ శిబిరం విజయవంతంగా నిర్వహించిన అధికారులను ఘనంగా సన్మానించారు. బిట్స్ కళాశాల ఎంతో సదుపాయంగా ఉందని కరస్పాండెంట్ చంద్ర మోహన్ కు కితాబు ఇచ్చారు. అదేవిధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, ఆహారం తదితర మౌళిక సదుపాయాలు కల్పించిన గోల్డన్ వ్యాలి, భారత్ విద్యా సోసైటీ యజమాని రమణారెడ్డి, ఈ శిబిరం ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస రెడ్డి లను అభినందించారు. ప్రధానంగా శిక్షణ శిబిరం లో చాక చక్యంగా వ్యవహరించిన పూలమతి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, యస్ ఆర్ బావుదీన్ ను అధికారుల తో పాటు నూతన ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందిచారు. ఈ కార్యక్రమం లో సమన్వయ కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, నాగవేణి, సుధాకర్ తదితతులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రం సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఏఎస్ఓ భార్గవి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పంటకోత ప్రయోగాలపై రైతు సేవ కేంద్రం సిబ్బందికి పలు సూచనలు సలహాలను అందజేశారు. మొదట ప్లాట్ నెంబర్, సర్వే నంబర్ ఎంపిక చేసుకోవాలన్నారు. ప్లాట్ ను ఏ విధంగా ఎంపిక చేసుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. కంది పంటలో కూడా ప్లాట్ ఎంపిక విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీలత మాట్లాడుతూ, ఈనెల 25 లోపు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ముగించాలన్నారు. రైతులు తాము వేసిన పంటలకు ఈ పంట నమోదు చేయించకుండా ఉంటే రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలసి నమోదు చేయించుకోవాలని సూచించారు. హెచ్ ఓ మహేష్, ఆర్ఎస్కె సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడల్లో గురుకుల పాఠశాలకి చెందిన 34 విద్యార్థుల ఎంపిక..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక గురుకుల పాఠశాల కి చెందిన 34 మంది విద్యార్థులు మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడల్లో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చంద్ర శారద శుక్రవారం తెలిపారు . ఈ పోటీలు జడ్.పీ. హై స్కూల్ ఏలేశ్వరం లో నిర్వహించబడ్డాయన్నారు. ఈ క్రీడల్లో గురుకుల పాఠశాల నుండి మొత్తం 34 మంది విద్యార్థులు ఎంపికయ్యారని వివరించారు. ఈ విజయం విద్యార్థుల కృషి, ప్రతిభ, జట్టు భావనకు నిదర్శనం ఆమె వ్యాఖ్యానించారు. క్రీడలలో ప్రతిభను ప్రోత్సహించే దిశగా ఇది ఒక గొప్ప విజయంగా నిలిచింది. ఎంపికైన విద్యార్థులకు మరియు శారీరక విద్య ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు ఆమె తెలిపారు.

## నేటి నుండి ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ శనివారం నుండి మూడు రోజులపాటు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించనున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగేసమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. అదేవిధంగా 5 గంటలకు రోడ్లు భవనాలు అతిథి గృహంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ తో కలిసి ఏపీఐఐసీ అధికారులతో జరిగే సమావేశంలో బాలకృష్ణ పాల్గొంటారని తెలిపారు. 12వ తేదీ ఆదివారం 9 గంటలకు రేషన్ చిలమత్తూరు పంచాయతీ తుమ్మలకుంట లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తారన్నారు. ఉదయం 10.30 గంటలకు తన నివాసంలో ఎమ్మెల్యే మున్సిపాలిటీ అభివృద్ధి గురించి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం నివాసం వద్ద 69 మందికి రూ.45 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తారన్నారు. అలాగే 13వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు హిందూపురం మండలం కిరికెర పంచాయతీ బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.64 లక్షలతో నిర్మించిన తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. దీనికి తోడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కోటి రూపాయలతో బసవనపల్లి నుండి భరత్ నగర్ వరకు వేసిన బీటి రహదారిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటలకు హిందూపురం పట్టణం రహమత్ పురం కేజీబీవీ పాఠశాలలో రూ.1.20 కోట్లతో నిర్మించే అదనపు భవనం నిర్మాణానికి భూమి పూజ చేస్తారని చెప్పారు. దీనికి తోడు పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక వరం కూటమి ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ తగ్గింపుపై చిన్న మార్కెట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగే ర్యాలీలో ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొంటారని వివరించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## దోచింది కొండంత- ఇచ్చింది గోరంత!

ప్రజా భూమి తొండూరు:




దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పుల పేరుతో ప్రవేశపెట్టిన వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ఇప్పటికి ఎనిమిదేళ్లు పూర్తిచేసుకుంది. 2017లో "ఒక దేశం – ఒక పన్ను" అనే గొప్ప నినాదంతో వచ్చినా, ఈ పద్ధతి చిన్న, మధ్య తరహా వ్యాపారులను, సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందనే విమర్శలు ఎప్పటికీ వినిపించాయి. తాజాగా ప్రకటించిన జీఎస్టీ 2.0 సంస్కరణలు మరలా ప్రజల్లో అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయి.

**ఉపశమనం పేరుతో కొత్త మోసమా?**

ప్రధానమంత్రి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, గత ఎనిమిది సంవత్సరాల్లో ?55.44 లక్షల కోట్లు జీఎస్టీ వసూలు చేసిందని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ప్రజలకు ఉపశమనంగా ఇప్పుడు ప్రకటించిన రాయితీ కేవలం ?2.5 లక్షల కోట్లు మాత్రమే.

ప్రతిపక్షం, సామాన్యులు ఈ చర్యను "పల్లెకు పులుసు %-% పట్టణానికి వడలు" అన్నట్టే చిన్న కానుకగా చూస్తున్నారు. ఇది ప్రజల గాయానికి కేవలం బ్యాండ్-ఎయిడ్ మాత్రమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వ్యాపారుల గోస ఇంకా కొనసాగుతూనే**

జీఎస్టీ పరిధిలోకి వచ్చిన తర్వాత చిన్న వ్యాపారులు, దుకాణాలు, మధ్య తరహా పరిశ్రమలు నియమ నిబంధనల పంజాలలో ఇరుక్కుపోయారు.ప్రతీ లావాదేవీకి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు, ఇన్వాయిసింగ్ వ్యవస్థలు సాధారణ వ్యాపారి తట్టుకోలేనంత భారంగా మారాయి.ఇప్పుడు జీఎస్టీ 2.0 సంస్కరణల్లో కొంత పన్ను తగ్గించినా, మూల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు అని వారు చెబుతున్నారు.

**సామాన్యుడి జేబు ఖాళీగానే**

రోజువారీ కూరగాయలు, గృహ అవసరాల వస్తువులు కొనుగోలు చేసే మధ్యతరగతి కుటుంబాలకు జీఎస్టీ పెద్ద భారమైంది.ఆసుపత్రులు, వైద్య సేవలపై పన్నులు విధించడంతో జనజీవనం మరింత కష్టాల్లో పడింది. ఎనిమిదేళ్లుగా ఇదే గోడు వినిపిస్తూనే ఉంది.

ఇప్పుడు చిన్న మొత్తంలో రాయితీ ఇచ్చి ఉపశమనం కలిగించామనడం ప్రజల వంచన అని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రాజకీయ కోణం స్పష్టమా?**

"వంద ఎలుకలు తిని తీర్థయాత్రకు బయలుదేరిన పిల్లి" అన్న సామెతను విమర్శకులు మోడీ ప్రభుత్వ జీఎస్టీ 2.0 పై ఉపయోగిస్తున్నారు.రాబోయే ఎన్నికల ముందు ప్రజల కోపం కొంత చల్లార్చాలని ఈ నిర్ణయం వెనుక ఉద్దేశమా? లేక నిజమైన ఆర్థిక సంస్కరణా? అనే చర్చలు వేడెక్కుతున్నాయి. ప్రజల తీర్పు ఏదో ఒకటేప్రజల మనసులో ప్రతిధ్వనిస్తున్న నినాదం – "దోచింది కొండంత, ఇచ్చింది గోరంత!"జీఎస్టీ 2.0 గురించి ఎంత బాహుబలి నినాదాలు చేసినా, ఇది కొత్త మోసం – పాత మాయాజాలం అని చాలా మంది భావిస్తున్నారు

## శ్రామికుల శ్రమశక్తి దోపిడీ కోసమే పది గంటల పని విధానం

### ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి.రమణ

ప్రజాభూమి, బుట్టాయగూడెం



కార్మికుల శ్రమ శక్తిని దోచుకోవడం కోసమే 10 గంటల పని విధానం తీసుకువచ్చారని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కెవి. రమణ విమర్శించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జంగారెడ్డిగూడెం పట్టణ కమిటీ సమావేశం ఎడ్లపల్లి బుజ్జియ్య అధ్యక్షతన శుక్రవారం ధర్మన్న స్మారక భవనంలో జరిగింది. ఈ సమావేశంలో కెవి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రం మెప్పు కోసం 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 10 గంటల పని విధానం తీసుకువచ్చిందని విమర్శించారు. దీని కోసమే అదనంగా రెండు గంటలు ఓటి చేయాలని చట్టం చేసిందని ఇది శ్రామిక వర్గానికి కోలుకోలేని దెబ్బ అని యా అన్నారు. మానవ సమాజం అభివృద్ధి క్రమంలో 1886లో చికాగో నగరంలో వీధుల్లోకి వచ్చి పని గంటలు తగ్గించాలని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం చేసిందని అదే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఉద్యమించిందని అనేక వందల మంది మరణించారని వారి త్యాగాల ఫలితంగా అంతర్జాతీయ వ్యాపార సంస్థలు, ప్రభుత్వాలు కలిసి చర్చించి ఒక మనిషి కుటుంబం కోసం ఎనిమిది గంటలు విశ్రాంతి, నిద్ర పోవడానికి ఎనిమిది గంటలు, కష్టపడడానికి 8 గంటలు కేటాయించారని ఇది ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతున్న క్రమంలో భారతదేశంలో 12 గంటల పని చేయాలని కేంద్రం ప్రకటిస్తుంటే బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఇంతవరకు అమలు చేయకుండా ఎనిమిది గంటల పనిని అమలు చేస్తున్నాయని కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రం మెప్పుకోసం పదిగంటలు చట్టం చేసి మరో రెండు గంటలు ఓటి చేయాలని చేసిన చట్టం భారత కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు. ఈ దుర్మార్గమైన చట్టం వల్లన ప్రజలు మరింత ఇబ్బందులకు, రోగాలకు గురై అస్తవ్యస్తమవుతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గం ఉద్యమిస్తుందని తెలిపారు. కార్మిక వర్గం కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంచిలి రాజు, మొల్లేటి శ్రీనివాస్, ఎమ్ బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టు సాగులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### -ప్రభుత్వ రాయితీలతో అధిక దిగుబడి సాధించాలి

### -జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టు సాగులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, ఇందుకు అధికారులు, రైతులు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ సెరికల్చర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ పట్టుగూళ్ల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ-వేలం, ఈ-మార్కెటింగ్ ప్రక్రియను పరిశీలించారు. అక్కడున్న పట్టు రైతులతో మల్బరీ తోటల నిర్వహణ, పట్టుగూళ్ల ఉత్పత్తి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టు రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, అధిక దిగుబడి రావడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పట్టు సాగుపై రైతులకు విస్తృతంగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా పట్టు రైతులు, పట్టు రీలర్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టు శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు శోభారాణి, హిందూపురం సహాయ సంచాలకులు ఏ.రత్నం, పట్టు శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కరపత్రాలు విడుదల**

హిందూపురం ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో శుక్రవారం కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాన్ని విడుదల చేశారు. జీఎస్టీ తగ్గించడం వల్ల చేకూరే ప్రయోజనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వ్యాపారులు, అన్ని వర్గాలు కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ పై అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## గోపరాజు పల్లి వద్ద రోడ్డు ప్రమాదం

ప్రజాభూమి, పుట్లూరు





పుట్లూరు మండలము సి వెంగన్నపల్లి గ్రామ పంచాయతీ గోపు రాజుపల్లి గ్రామానికి చెందినటువంటి కూలీలు జయ రంగారెడ్డి వసంత వీరు ఇరువురు మోటార్ సైకిల్ పై ఉపాధి హామీ పనికి వెళ్ళుతుండగా వీరిని గ్రామ సమీపంలో తుఫాన్ వాహనం డి కొనగా ప్రమాదం జరిగింది ఈ ప్రమాదం నందు జయ రంగారెడ్డి కాలు, వసంతకు చేయి విరగడం జరిగింది. గాయం తీవ్రంగా ఉండటంతో 104 వాహనం లో తాడిపత్రి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుండి అనంతపురం ఆసుపత్రికి తరలించడం జరిగినది.

## పక్షవాత రోగ బాదితుడికి కి ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



యలమంచిలి మండలం, బూరుగుపల్లి కొత్త కాలనీ, గ్రామానికి చెందిన ముత్యాలపల్లి పెద్దిరాజు . వృత్తిరీత్యా ఇస్త్రీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు కానీ గత రెండు సంవత్సరాలకు ముందు పక్షవాతం రావడంతో కాలు, చేతులు పనిచేయడం లేదు. భార్య కూడా పెద్ద వయసు రావడంతో ఆమె కూడా కష్టమైన పనులు చేయలేక ఇంటి దగ్గర ఉంటు చిన్నపాటి పనులు చేస్తూ భర్తను పోషిస్తున్నారు. సుమారు నెలకి 2వేలు మందులకు మరియు ఆసుపత్రికి అవుతుందని ఏమైనా సహాయం చేయమని జై భీమ్ యువసేన ఫౌండేషన్ వారిని అడగడంతో ఒక ఐదు నెలల వరకు మెడిసిన్ , హాస్పిటల్ నిమిత్తము జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు ఈరోజు విరాళం 11వేల రూపాయలు మహిళా సభ్యులచే అందించడం జరిగింది .జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ సేవ అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ప్రతి నెల సభ్యులు తమ కష్టార్జితములో నుండి కొంత ఇవ్వడం, ఓ కుటుంబానికి అండగా నిలబడడం జరుగుతుందని చెప్పియున్నారు. అదేవిధంగా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతావాది రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ ఎవరికి ఆర్థిక సహాయం చేస్తున్నామో వారి కుటుంబా వివరాలు సేకరించి అది అర్హత ఉందో లేదో తెలుసుకొని అర్హులకే ఇవ్వడం జరుగుతుందనీ . ఈ సందర్భంగా సభ్యులందరినీ అభినందించారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఫౌండేషన్ మహిళా సభ్యులు వల్లూరు కింబర్లీ విద్యాలయం కస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీ సుధా , ఏ వై ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ టీచర్స్ మల్లిక , సైన్స్ టీచర్ శ్రావణి , రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వాడపల్లి వెంకన్న 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**వాడపల్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి బ్రహ్మాండంగా ప్రారంభమైన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాట్లపై ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఆయన వాడపల్లి విచ్చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై రాము, వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులతో కలిసి ఆయన బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. మాడవీధులను, పార్కింగ్ ప్రదేశాన్ని, క్యూలైన్ల ఏర్పాటును పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బాగున్నాయన్నారు. గత ఏడాదితో పోల్చితే ఆలయం మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. మాడవీధులు విశాలవంతమైయ్యాయని, ఆలయ దక్షిణ, ఉత్తరసింహ ద్వారాల వెడల్పుతో భక్తులకు సులభతరంగా దర్శనం అవుతుందని ఆయన అన్నారు. శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తు ఉండడంతో ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అద్భుతం కొబ్బరి తాళ్ళ యూనిట్

## కడియం నాచురల్ అగరబత్తులు



ప్రజా భూమి ప్రతినిధి కడియం

స్థానిక మహిళల కొత్త బ్రాండ్‌మార్కెటింగ్ దిశలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ఆవిష్కరణలు వాటికి తగిన మార్కెటింగ్ సహకారం కీలకం హార్టికల్చర్ వ్యర్థ పూలతో మహిళలు అగరబత్తులు తయారు చేయడం స్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు.మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఆదాయ వనరులను సృష్టించడం ప్రశంసనీయమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవారం కడియం ప్రాంతంలోని వ్యర్థ పూలతో అగరబత్తుల తయారీ యూనిట్ మరియు కొబ్బరి తాళ్ళ తయారీ యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ పొందిన మహిళలతో సమావేశమై, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ దిశలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఇదే రంగంలో మరిన్ని యూనిట్లు స్థాపించేందుకు మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ డిమాండ్‌కు అనుగుణంగా యూనిట్ స్థాపన ఉండాలి. భవిష్యత్తులో ఏర్పాటు చేసే యూనిట్ల విషయంలో ముడి సరుకు లభ్యత నుంచి మార్కెటింగ్ వరకు ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ఆమేరకు ఖచ్చితత్వం ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి," అని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ఆవిష్కరణలు సదా ఆహ్వానం అన్నారు . వాటి విజయానికి తగిన మార్కెటింగ్ సహకారం కీలకమనీ మహిళల చొరవతో కడియం నాచురల్ అగరబత్తులు అనే ప్రత్యేక బ్రాండ్ రూపుదిద్దు కోవడం గర్వకారణం అని కలెక్టర్ అభినందించారు.కెనరా బ్యాంక్ సహకారంతో తొలి దశలో 12 మంది మహిళలు యూనిట్ స్థాపనకు ముందుకు రావడం ప్రశంసనీయం అని తెలిపారు. మొత్తం 52 మంది మహిళలు శిక్షణ పొందగా, మరిన్ని మహిళలు కూడా ఇలాంటి యూనిట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.తరువాత కలెక్టర్ సత్యదేవ్ నర్సరీలను, పూల మార్కెట్ ను సందర్శించి, పూల వ్యర్థాల వినియోగం మరియు హార్టికల్చర్ ఆధారిత ఉపాధి అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. పర్యాటక రంగంలో ఈ ప్రాంతంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగు బంటి సత్య ప్రసాద్, డీఆర్డిఏ పీడీ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, జిల్లా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అధికారి కే. శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లిఖార్జున రావు, తహసిల్దార్ ఎమ్. సునీల్ కుమార్, ఎంపీడీవో కె. రమేష్, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి

## మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని గ్రామ, వార్డు సచివాలయాలు మరియు వాలంటీర్ల శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు శాంతియుత నిరసనలు చేస్తున్న నేపథ్యంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించారు. అనంతరం నేడు వెలగపూడి సచివాలయంలో ఉద్యోగ సంఘ నేతలు మంత్రి స్వామిని కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...... గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కూటమి కృషి చేస్తోందన్నారు. అన్ని అంశాలు పరిశీలించి ఉద్యోగులందరికీ మంచి చేస్తామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# అమరావతిలో సీఆర్డీఏ భవనం సిద్ధం

## ' 13న సీఎం చేతుల మీదుగా ప్రారంభం

**' 257 కోట్ల ఖర్చుతో జీప్లస్ 7గా నిర్మాణం**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాజధాని ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఏపీ సీఆ ర్డీఏ భవనాన్ని ఈనెల 13న ఉదయం 3.54 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. దీనికోసం గత 8 నెలలుగా పనులు నిర్విరామంగా సాగాయి. ప్రతి రోజూ 500 మందికి పైగా కార్మికులు, ఇంజ నీర్లు, సాంకేతిక నిపుణులు నిరాటంకంగా పనిచేసి ఈ భవ నాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. భవిష్యత్ లో అమరావతి నుంచే కార్యకలాపాలుఈ కార్యాల యంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఉంటుంది. మిగిలిన అంతస్తుల్లో పురపాలకశాఖ మంత్రి చాంబర్, సీఆర్డీఏ కమిషనర్ చాంబర్, పరిపాలనా విభాగం, ఇంజనీరింగ్ విభాగం, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏడీసీఎల్) కార్యాలయం, రాజధాని అమరావతి ప్రణాళికా విభాగం, రాష్ట్ర పురపాలక శాఖ ప్రత్యేక విభాగం ఉంటాయని అధికారులు చెప్పారు. అధికారుల కోసం విడివిడిగా ప్రత్యేక చాంబర్లు, రెండు, మూడు అంతస్తుల్లో కాన్ఫరెన్స్ హాల్ కూడా ఏర్పాటు చేశారు. అయితే వీటిల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు.

# ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ధాన్యం సేకరణ పై రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా యంత్రాంగము, మిల్లర్లు కలిసికట్టుగా పనిచేయాల్సి ఉందన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ కాలంలో దాన్యం సేకరణలో తలెత్తిన సమస్యలను, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులకు అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ధాన్యం సేకరించుటకు సిద్ధం కావాలన్నారు. గత సంవత్సరం 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యం కాగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు.

ఈ సంవత్సరం 7.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఇటీవల కాలంలో యంత్రాలతో వరి కోతలు జరగడం రాను రాను పెరుగుతుందన్నారు. ఆ ప్రకారం ధాన్యం ఒకేసారి ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లకు చేయాల్సి ఉందన్నారు. నాణ్యతలేని ధాన్యం పై రైతులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు

గత సంవత్సరం ఒకేసారి వరి కోతలు ఎక్కువగా జరిగి ధాన్యం ఎక్కువగా రావడంతో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతే కాకుండా కొన్ని మిల్లులకు మాత్రమే ఎక్కువగా ధాన్యం కేటాయింపులు జరిగాయన్నారు. మిల్లులు ఉన్నప్పటికీ ధాన్యం సకాలంలో ధాన్యం పంపించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటన్నిటిని పరిగణలోనికి తీసుకొని ఈసారి అలా జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇందులో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని మిల్లుల సామర్థ్యం పూర్తిగా వినియోగించుకున్నాకే ఇతర జిల్లాలకు ధాన్యాన్ని పంపడం జరుగుతుందన్నారు.

కొన్ని మిల్లులకే ధాన్యం పంపకుండా అన్ని మిల్లులకు పంపే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

గతంలో రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించకుండా నేరుగా మిల్లర్ల దగ్గరికి వెళ్లడంతో గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈసారి అలా కాకుండా ప్రతి రైతు వారి ధాన్యాన్ని రైతు సేవ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయించుకున్న తర్వాతనే కేటాయించిన మిల్లర్ల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని రైతులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు.అంతే కాకుండా పండిన ధాన్యం ప్రదేశాన్ని బట్టి అదే మండలంలో మిల్లర్లకు పంపాలని ఉద్యోగుల అవగాహన లోపంతో గతంలో సమస్య ఏర్పడిందని, అలా కాకుండా ఈసారి బయట మండలాలకు కూడా పంపించే ఏర్పాట్లు చేస్తామన్నారు.ఈసారి గ్రామ వ్యవసాయ సహాయకులకు, సాంకేతిక సహాయకులకు ధాన్యం సేకరణ పై సంపూర్ణ అవగాహన



కలిగిస్తున్నామని వారు క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశమై తేమ శాతం, పక్వానికి రాకముందే వరి కోతలు ముందుగానే కోయరాదనే

విషయంలో రైతులను చైతన్య పరుస్తున్నారన్నారు. గతంలో మధ్య దళారుల వలన కొన్ని సమస్యలు తలెత్తాయని, వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశామన్నారు.

ఈసారి అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

ధాన్యం సేకరణ సజావుగా జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అందుకు తగ్గట్టుగానే ప్రణాళికలు చేస్తున్నామనిమిల్లర్ల పైన గాని ఇతరుల పైన గాని ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవాలని ఆలోచన ప్రభుత్వం దృష్టిలో లేదని అయితే దాన్యం సేకరణలో ఏదైనా సమస్యలు వస్తే మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ధాన్యం రవాణా చేసే వాహనాలను వెంటనే నమోదు చేసుకోవాలన్నారు.

కావలసినన్ని గోతం సంచులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 37 లక్షల గోతం సంచులు బాగున్నాయని, మరో 17 లక్షల గోతం సంచులు సరిగా లేవన్నారు. వాటిని మరమ్మతు చేయించి గాని లేదా కొత్తవి కొనుగోలు చేసి గాని ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో గోతం సంచుల కొరత రాకుండా చూడాలన్నారు.

ధాన్యం వాహనాల్లో ఎక్కించడానికి, దించడానికి హమాలీలను కావలసినంత మందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా రాత్రిపూట కూడా దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ఆ సమయంలో కూడా హమాలీలు పనిచేసేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. చివరి నిమిషం వరకు ఆగకుండా ముందుగానే బ్యాంకు గ్యారంటీ (బిజీ) పత్రాలను ఇవ్వాలన్నారు.

.ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా నెలలు సహకరించాలని మిల్లర్లు సహకరించాలని అదేవిధంగా అధికార యంత్రాంగం కూడా వారికి అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తనను నేరుగా సంప్రదించవచ్చని చెప్పారు.

జిల్లాలో ఎంత ధాన్యం వచ్చిన కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నాణ్యత గల ధాన్యానికి మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను ఇస్తామన్నారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, జిల్లా ఇన్చార్జి రవాణా అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు వీరయ్య, పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి గౌరవం

## రాష్ట్ర పురోగతికి శాశ్వత దిశానిర్దేశం చేసిన విజనరీ నాయకుడు

## సీఎం చంద్రబాబు : మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానం పూర్తయిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ఒక విజనరీ స్టేట్స్‌మన్, ఒక ప్రతిభావంతుడు శిల్పి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును ముందుగానే ఊహించి, ఆధునిక సాంకేతికతతో, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి విధానాలతో రాష్ట్రానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నాయకుడు ఆయన. ఐటి రంగం ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన దార్శనికుడు, రైతుకు సాంకేతికతను చేరువ చేసిన సంస్కర్త, యువతకు అవకాశాల ద్వారాలు తెరిచిన మార్గదర్శి చంద్రబాబు అని అన్నారు. ఏ రంగంలో చూసినా ఆయన దూరదృష్టి, కష్టపడే తీరు, పారదర్శక పాలనకు నిదర్శనం. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఈ-గవర్నెన్స్, వాటర్ మేనేజ్‌మెంట్, ఫార్మ్ టు మార్కెట్ లింకేజెస్ వంటి అంశాలను అమలుచేసి రాష్ట్రాన్ని ఆధునిక దిశగా నడిపించారు. ఆయన కలల అమరావతి రాజధాని ఆలోచన, గ్రామ సచివాలయాల భావన, రైతుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన



పథకాలు, ప్రజా కేంద్రిత ఆలోచనలకు ప్రతీకలు అని మంత్రి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వం వహించే ప్రతి కాలం, ప్రతి నిర్ణయం ప్రజల జీవితాల్లో ఒక సానుకూల మార్పును తీసుకువస్తుంది. ఆయనలో ఉన్న సూక్ష్మ దృష్టి, పట్టుదల, పరిపాలన నైపుణ్యం, ప్రజాసేవా తపన ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. దేశ స్థాయిలోనూ ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. అభివృద్ధి, నూతన ఆలోచనలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళు న్న ఆయనకు ఈ రోజు మరొక మైలురాయి అని అన్నారు. ఆయన వంటి విజనరీ నాయకుడు మన రాష్ట్రానికి వరం. ఆయన పాలనలోనే ఆంధ్రప్రదేశ్ నిజమైన అర్థంలో సుజన పాలన, స్మార్ట్ రాష్ట్రం దిశగా పయనిస్తుంది అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు మరెన్నో విజయాలు, సుదీర్ఘ ఆరోగ్యం లభించాలని, రాష్ట్ర ప్రజల సేవలో ఆయన తపన కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఆహార మహోత్సవం విజయవంతం చేయండి

## ఫుడ్ ఫెస్టివల్ బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆహార మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. శనివారం అరటి ఆకులపై వినూత్న రీతిలో సిద్ధం చేసిన ఆహార మహోత్సవం బ్రోచర్ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని 14,15,16 తేదీల్లో ఆహార మహోత్సవం పేరుతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి సిబ్బంది, విద్యార్థుల కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ దీనిలో భాగస్వామ్యం కావచ్చు అన్నారు. మెగా ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించి 14వ తేదీ క్విజ్, డిబేట్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తారని తెలిపారు. అలాగే 15,16 తేదీల్లో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆసక్తి గలవారు వంటలు సిద్ధం చేసుకొని యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ప్రదర్శించవచ్చునని చెప్పారు. చక్కని విభిన్న రుచులతో ఆరోగ్యకరమైన, సంప్రదాయ వంటలను ప్రదర్శించిన వారి ప్రతిభను గుర్తించి 16వ తేదీ బహుమతులు ప్రదానం చేస్తామని, ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ భాగస్వామ్య సర్టిఫికెట్టును అందిస్తామని తెలియజేశారు. ఆధునిక జీవితంలో ప్రపంచీకరణ ప్రభావంతో ఆత్మీయతలు, అనుబంధాలు మాయమై సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని తరాల మధ్య సంబంధాన్ని చాటి చెప్పేందుకు చక్కని కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. గోదావరి జిల్లా వంటల గొప్పతనాన్ని తెలియజేయాలనే



ప్రయత్నం ఆహార మహోత్సవం లక్ష్యం అన్నారు. 1960 కి ముందు అమ్మమ్మ, నాన్నమ్మలు వండిన వంటలు, 1980 కి ముందు వచ్చిన, తర్వాత వచ్చిన కొత్త కొత్త వంటలు, 2001 నుండి ఈమధ్య కాలంలో వచ్చిన కొత్త కొత్త ఆహారపు అలవాట్లు, వంటలు వీటన్నిటిని సమీక్షించేందుకు నన్నయ వర్సిటీ మెగా ఫుడ్ ఫెస్టివల్ వేదిక అవుతుందన్నారు. నాన్నమ్మ తాతయ్యల ఒడిలోని వెచ్చదనం ఎలా కోల్పోయామో ఆరోగ్యకరమైన వంటల గొప్పతనాన్ని కూడా మనం కోల్పోతున్న దశలో ఉన్నాం. అవన్నీ ఇవాళ జనరేషన్ కి తెలియాల్సిన అవసరం తప్పనిసరిగా ఉందన్నారు. కాబట్టి అందరూ దీనిలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు, పార్టిసిపేట్ చేసేందుకు యూనివర్సిటీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం 8639550186 లేదా యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ప్రిన్సిపాల్ డా.పి. విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డి కళ్యాణి, అధ్యాపకులు ఎం ఎం కృష్ణవేణి, కె సింధుజ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పురోభివృద్ధి దిశగా విద్యావ్యవస్థ

## రూ.17 లక్షలతో బాలికల వసతి గృహంలో మరమ్మతులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమం, ముఖ్యంగా విద్యా రంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆయన రావులపాలెం ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై భోజనం నాణ్యత, గుడ్డు వడ్డింపు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గత ప్రభుత్వ కాలంలో భోజనంలో నాణ్యత లోపాలు ఉన్నాయని, ప్రస్తుతం సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందుతున్నదని, వారానికి ఆరు రోజులు గుడ్డు ఇస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని ఆయన అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలవుతుండటం పాఠశాలల్లో ఆరోగ్యకర వాతావరణానికి దోహద పడుతోందన్నారు. తరువాత ఆయన ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని సందర్శించి, సాంఘిక సంక్షేమ శాఖ నిధులతో రూ.17.3 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వసతి గృహంలోని గదులు, బాత్‌రూమ్‌లు తదితర సౌకర్యాలను పరిశీలించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, కోట సోమేశ్, నందం సత్యనారాయణ, చిన్న కె.వి., పసుపులేటి రాధాకృష్ణ, సరిపెల్ల శ్రీనివాసరాజు, బొంతు రాంబాబు, సాధనాల శ్రీను, సిద్ధంశెట్టి సురేష్, అనే సుబ్బారావు, సాధనాల బాబి, జక్కంపూడి నాగేశ్వరరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677